ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




మంగళవారం 25 ఆగస్టు 2026 | Tuesday 25 August 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00
సంపుటి: 28 సంచిక: 135 | Vol.No 28 Issue No .135
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## తెలంగాణ పెట్టుబడులను అడ్డుకునే కుట్ర

- గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మోడీ
- సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రధాని వ్యవహారం
- అమెరికా టూర్ రద్దును ఊరికే వదలబోం
- పార్లమెంటులో కాంగ్రెస్ ఖచ్చితంగా నిలదీస్తుంది
- నన్ను అడ్డుకున్నా..నా లక్ష్యాన్ని అడ్డుకోలేరు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ మండిపాటు





హైదరాబాద్,ఆగస్ట్24 : పెట్టుబడుల సాధన కోసమే విదేశీ పర్యటనకు సంకల్పించామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. అయితే, దురుద్దేశపూర్వకంగా తన అమెరికా పర్యటనను కేంద్రం తిరస్కరించిం దని ఆరోపించారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరించాలనేదే సమాఖ్య స్ఫూర్తి అని తెలిపారు. అయితే అందుకు విరుద్ధంగా కేంద్ర విధానాలు ఉన్నాయని అన్నారు. వికసిత్ భారత్ 2047లో భాగంగా తెలంగాణ రైజింగ్ 2047ను ప్రకటించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. లండన్ నుంచి తిరిగి వచ్చిన తరవాత సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ట్రిలియన్ డాలర్ల ఎకానమీ తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా తెలంగాణ ఆర్థిక పురోభివృద్ధి దిశగా వెళ్లాలనేదే తమ యోచన అని పేర్కొన్నారు. మోదీ ఇంకా గుజరాత్ ముఖ్యమంత్రిలానే వ్యవహరిస్తున్నారని.. దేశానికి ప్రధాన మంత్రిగా వ్యవహరించడం లేదని సీఎం విమర్శించారు. గుజరాత్ నేతలు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విరుచుకుపడ్డారు. గుజరాత్ ఆధిపత్యానికి ఇదే నిదర్శనమని చెప్పుకొచ్చారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తెలంగాణ సీఎం పర్యటనకు నిరాకరించడం 4కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. ఇది స్పష్టమైన రాజకీయ వివక్ష, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమేనన్నారు. వైబ్రెంట్ గుజరాత్ పేరుతో ఆ రాష్ట్ర సీఎం అమెరికాలో ర్యాలీలు చేశారని, పెట్టుబడుల కోసం ఎనిమిది రోజులు అక్కడ పర్యటించిన విషయాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తమ పర్యటనను ఎందుకు అడ్డుకున్నారో కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రం పదే పదే తెలంగాణ వ్యతిరేక మిగతా2లో..



## సారంపల్లి మృతికి సిఎం రేవంత్ సంతాపం

హైదరాబాద్,ఆగస్ట్24 :రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడిన రైతు నాయకుడు, కమ్యూనిస్టు నేత సారంపల్లి మల్లారెడ్డి గారు మరణించారని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రైతుల హక్కులు, వ్యవసాయ సమస్యల పరిష్కారం కోసం ముందుండి అనేక ఉద్యమాలు నడిపించారని గుర్తుచేశారు. రైతు సంఘం నేతగా, అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. భూమి హక్కులు, సాగునీరు, వ్యవసాయ మిగతా2లో..

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి

- ప్రభుత్వానికి మానవహక్కుల కమిషన్ ఆదేశాలు




హైదరాబాద్,ఆగస్ట్24 : తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, తరగతి గదులు, మరుగుదొడ్లు తదితర ప్రాథమిక సౌకర్యాలపై కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో తగిన మిగతా2లో..

## కళ్యాణ లక్ష్మీ కేసులో ప్రభుత్వానికి స్వల్ప ఊరట

- దివ్యాంగ వధువులకు సాయాం కొనసాగించాలని హైకోర్టు ఆదేశం



హైదరాబాద్,ఆగస్ట్24 : తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి స్వల్ప ఊరట లభించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల కింద దివ్యాంగ వధువులకు అందిస్తున్న మిగతా2లో..

## కాంగ్రెస్ అధిష్టానం పరిశీలనలో
## కొండా సుష్మిత వ్యవహారం

- కాంగ్రెస్ పెద్దలు తీసుకునే నిర్ణయం కోసం వేచిచూస్తున్నాం
- సోషల్ మీడియాతో బతికేస్తున్న కెటిఆర్
- మెదక్‌లో కాంగ్రెస్ సమావేశంలో పిసిసి చీఫ్



మెదక్,ఆగస్ట్24 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ స్పందించిన తీరు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు పట్టుబడుతున్న పరిస్థితి రోజురోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సురేఖ అంశంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. సోమవారం మెదక్ హౌసింగ్ బోర్డులోని వినాయక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కొండా సురేఖ అంశాన్ని క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తోందని చెప్పారు. ఇప్పటికే ప్రిలిమినరీ రిపోర్ట్‌ను మిగతా2లో..

## 22ఏ పై దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

- అబద్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు
- ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- 22ఏ దరఖాస్తులు ఫాస్ట్‌ట్రాక్‌లో పరిష్కరించాం- 98 శాతం రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి..
- 22ఏలో లక్షల ఎకరాలు చేర్చారన్నది అవాస్తవం
- ఎంత భూమి.. ఎందుకు 22ఏలో ఉందో రికార్డులతో మీడియా ముందు ఉంచుతున్నాం
- తప్పు జరిగితే సరిదిద్దుతాం.. అక్రమమైతే చర్యలు
- నకిలీ జీఓలు.. బోగస్ మెమోలు.. ఫేక్ సర్టిఫికెట్లతో భూదందాలు
- అక్రమార్కులపై క్రిమినల్ కేసులు
- ప్రభుత్వ భూమిని ప్రైవేట్‌గా చూపిస్తే సహించం
- యుఎల్‌సీపై త్వరలో విధాన నిర్ణయం
- ప్రధాన ప్రతిపక్షం కోరితే CS-7, CS-14 భూ వ్యవహారంపై సిట్ దర్యాప్తు
- రిజిస్ట్రేషన్ స్లాట్ రద్దుచేసుకున్న వారి సొమ్మును వారం రోజుల్లో చెల్లింపు



- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రాష్ట్రంలో 22ఏలో లక్షలాది ఎకరాలు చేర్చారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, 2023 డిసెంబర్ 7 నాటికి ఉన్న పరిస్థితి, ప్రస్తుత పరిస్థితి, ఏ మిగతా2లో..

## శాసనసభ కమిటీలకు ఎంతో ప్రాధాన్యం

- ఆయా వర్గాల అభివృద్ధికి కమిటీలు కృషి చేయాలి
- బడ్జెట్ కేటాయింపులు సమీక్షించుకోవాలి
- శాసనమండలి కమిటీల సమావేశంలో గుత్తా, గడ్డం ప్రసాద్



హైదరాబాద్,ఆగస్ట్24 :ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని,ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షిస్తూ ప్రజలకు సంక్షేమ మిగతా2లో..

## ఛాంపియన్ షిప్ వేడుకల్లో అపశృతి

- హోంమంత్రి అనితకు డ్రోన్ తాకి స్వల్ప గాయం



తిరుపతి,ఆగస్ట్24 :అమరావతి ఛాంపియన్‌షిప్ ప్రారంభ వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. . బ్యాటరీ ఛార్జింగ్ తగ్గిపోవడంతో డ్రోన్ కిందపడిపోయింది. హోంమంత్రి వంగలపూడి అనితపై డ్రోన్ కూలింది. దీంతో మంత్రి కుడి మిగతా2లో..

## శ్రీశైలం నీళ్లు ఎత్తిపోస్తుంటే ఏం చేస్తున్నారు.

- నీటిని ఎత్తిపోస్తుంటే చోద్యం చూస్తున్న ప్రభుత్వం
- మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్24 : కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిలువునా దోచుకుంటోందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. నీటిమట్టాలు తక్కువగా ఉన్నా వివిధ ఛానళ్ల ద్వారా నీళ్లను ఎపి తరలిస్తున్నా తెలంగాణ చోద్యం చూస్తోందని అన్నారు. తెలంగాన భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జలయజ్ఞంలో భాగంగా ప్రారంభించిన వెలిగొండ ప్రాజెక్టు. ఒకవైపు శ్రీశైలం ప్రాజెక్టులో నీటిమట్టం 854 లెవల్‌లో గేట్లు తెరిస్తే పోతిరెడ్డి పాడు, పక్కన మల్యాల, హంద్రినీవా ఇది ఒక సిస్టమ్.. మరోవైపు అదే శ్రీశైలం ప్రాజెక్టులో 840 అడుగుల వద్దే ఒక టన్నెల్ 19.2 కిలోమీటర్ల టన్నెల్‌ను తవ్వి మిగతా2లో..

## ఆయుధాలు సమకూర్చుకుంటున్న పాకిస్థాన్

- ఇస్లామిక్ కూటమితో బలోపేతం అయ్యేలా ప్రణాళికలు,
- టర్కీ నుంచి ఆయుధాలు సేకరిస్తున్నట్లు అనుమానాలు,
- మక్కా ఒప్పందలోకి ఇరాన్‌కు ఆహ్వానం

న్యూఢిల్లీ,ఆగస్ట్24 : ఆపరేషన్ సిందూర్ తరవాత పాకిస్తాన్ తీరు అనుమానాస్పదంగా ఉంది. అంతర్జాతీయంగా ఇస్లామిక్ కూటమితో బలోపేతం అయ్యేందుకు చేస్తున్న ప్రయత్నాలు కూడా అనుమానాలు కలిగిస్తున్నాయి. మొత్తంగా పాకిస్తాన్ ఏదో భారీగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతర్గతంగా ఉన్న సమస్యల్ని పక్కదారి మిగతా2లో..



## కొత్త మొక్కజొన్న వంగడం ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి

- విదేశీ హైబ్రిడ్ విత్తనాల వాడకాన్ని తగ్గించుకోవాలి
- స్వదేశీ విత్తనాలకే ప్రాధాన్యం ఇవ్వాలి
- రైతులను సూచించిన రాధాకృష్ణన్
- సిఎం చంద్రబాబు, గవర్నర్ నజీర్ హాజరు



ముసునూరు, ఆగష్టు, 24 : ఏలూరు జిల్లా ముసునూరులో గోర్మే పాప్‌కార్నికా సంస్థ ఆధ్వర్యంలో జన్యుపరంగా మార్పు చేయని (నాన్–జీఎంఒ) మొక్కజొన్న వంగడాన్ని భారత ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తో కలిసి ఆవిష్కరించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన కార్యక్రమంను జ్యోతి ప్రజ్వలనతో ఉప రాష్ట్రపతి చేయగా, వందేమాతరం, జనగణమన జాతీయ గీతాలు, మా తెలుగు తల్లికి మిగతా2లో..

## ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ జోడిద్దాం

- అంతర్జాతీయ మార్కెట్లకు మన వ్యవసాయ ఉత్పత్తులు
- ఆంధ్రా పాప్ కార్న్, అరకు కాఫీ, కోస్తా కోకో గ్లోబల్ బ్రాండ్లుగా మారాలి
- దేశీయ రకం హైబ్రీడ్ పాప్ కార్న్ మొక్కజొన్న విత్తనాలు విడుదల
- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు




నూజివీడు, ఆగస్టు 24 : మన రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడించే ప్రక్రియను చేపడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు పిలుపునిచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియ ద్వారా ఉత్పత్తులకు విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలిగి సంపద సృష్టికి ఆస్కారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మన వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని సీఎం స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా ముసునూరు వద్ద గార్మె పాప్ కార్నికా నాన్ జీఎంఒ హైబ్రీడ్ మెయిజ్ విత్తనాలను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. గార్మె పాప్ కార్నికా సంస్థ ఏర్పాటు చేసి దేశంలోనే అతిపెద్ద జన్యుమార్పిడి కాని ఎక్స్ పాండబుల్ పాప్ కార్న్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఉపరాష్ట్రపతితో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ..." రైతులపై ఉన్న ప్రేమ, అభిమానంతో ఏలూరు జిల్లాకు వచ్చి రైతులు పండిస్తున్న జన్యుమార్పిడి జరగని మొక్క జొన్న విత్తనాలను ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. గార్మె పాప్ కార్న్ సంస్థ భారత నేలపైనే దేశీయంగా మిగతా2లో..

# శ్రీశైలం నీళ్లు ఎత్తిపోస్తుంటే ఏం చేస్తున్నారు.

ముందుకు తీసుకొని పోయి రిజర్వాయర్‌ను కట్టారు. దాని పేరు నల్లమల సాగర్ అని అన్నారు. 43 టీఎంసీల యూజబుల్ వాటర్ అని వాళ్లు లెక్క చెబుతున్నరు. కానీ అది 53 టీఎంసీల రిజర్వాయర్. కట్టేశారు.. టన్నెల్స్ అయిపోయాయి. ఇప్పుడు వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి టన్నెల్ దగ్గర ఉండేట్లుంటే అప్రోచ్ కెనాల్ అక్కడుండే గేట్లు తెరిస్తే చాలు.. శ్రీశైలం నీళ్లు 854 లెవల్ పోతిరెడ్డిపాడు అయిపోగానే.. శ్రీశైలం 854 లెవల్‌కు డౌన్ అయింది అంటే 840 లెవల్‌లో ఉండే వెలిగొండ రిజర్వాయర్ ద్వారా నీళ్ల తీసేస్తరు. నాలుగున్నర లక్షల ఎకరాల కోసం ప్రకాశం జిల్లా మార్కాపురం ఏరియా, నెల్లూరు, కడప జిల్లా కలిపి 33 మండలాల్లో నాలుగున్నర లక్షల ఎకరాలకు ఉద్దేశించినట్లుంటి ఈ వెలిగొండ ప్రాజెక్టును ఆగస్టు 31న వాళ్లు ప్రారంభోత్సవం చేసుకోవడానికి ఏర్పాటు చేసుకుంటున్నరు. ఎక్కడ పడుకుంటున్నవ్ రేవంత్ రెడ్డి.. ఎక్కడున్నవ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏం చేస్తున్నరు మీరు.. ? అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. ఉన్న నీళ్లు నల్గొండకు, పాలమూరుకు ఇయ్యలేక చేతులెత్తేశారు. పాలమూరు-రంగారెడ్డి తయారై ఉన్న సిస్టమ్‌ను ఆపరేట్ చేయడానికి చేతనైతలేదు మీకు.. మిగిలిన పనులు పూర్తి చేయనికి చేతనైత లేదు. అది కూడా మనం దిగువన పెట్టిన పనరు. వాళ్లకు 854 లెవెల్, 840 లెవెల్ వచ్చే కంటే ముందే 802లో ఉండే సిస్టమ్‌ను వాడుకునేట్టుంటి తెలివిలేని, చేతగాని అసమర్థ ప్రభుత్వం ఇదన్నారు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. అసమర్థత ముఖ్యమంత్రి, అసమర్థ సాగునీటి మంత్రి, జిల్లా మంత్రులకు సోయే లేదు.. ఈ విషయాల మీద అవగాహనే లేదు. వీళ్లు శ్రీశైలం దగ్గరకు పోయి ధర్నా చేస్తరట. మీళ్లు ఒక ప్రభుత్వంగా చేయాల్సింది ఏది.. ఏపీ ప్రభుత్వం ఆగడాల మీద కేంద్ర జలశక్తి దగ్గరనో, కృష్ణా వాటర్ బోర్డు మేనేజ్‌మెంట్ దగ్గరనో చట్టపరంగా అవసరమైతేనో మీరు ఆందోళన చేయాలి కదా.. మా ఆందోళ రికార్డు చేయాలి కదా అన్నారు. ఇది కాకుండా ప్రభుత్వంలో ఉండే మంత్రి అక్కడికి పోయి ధర్నా చేస్తడట. పిల్లను సంకలో పెట్టుకుని ఊరంతా దేవులాడినంట వెనకటికి ఎవలో.. శ్రీశైలం నీళ్లు నీ దగ్గర ఉన్నయి వాడుకుంటే వాడటం చేతనైత లేదు కానీ.. వాళ్లు కట్టిన ప్రాజెక్టులు, కట్టుదానికి పూనుకున్న ప్రాజెక్టులను ఎలాంటి అనుమతులు లేనివి. నీటి కేటాయింపులు లేనివి. రేపు బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ అవార్డులో వాళ్లకు కేటాయింపులు ఏ మేరకు జరుగుతాయో ఆ మేరకు వాళ్లు వాళ్ల సిస్టమ్స్‌ను వాడుకుంటరు. ఆ సిస్టమ్‌ను మనం పోయి చేయగలిగేదేం లేదు. కానీ మనకు కేటాయించిన మందమైనా వాడుకునేందుకు సిస్టమ్‌ను మీరెందుకు పెండింగ్‌లో పెట్టినట్టు అని ప్రశ్నించారు.

## కాంగ్రెస్ అధిష్టానం పరిశీలనలో కొండా సుష్మిత వ్యవహారం

ఎఐసిసికి అందజేశామని.. డిటైల్డ్ రిపోర్ట్ వచ్చాక పెద్దలు ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. కాంగ్రెస్ పెద్ద పార్టీ కాబట్టి చెప్పుకునే స్వేచ్ఛ ఎక్కువ ఉంటుందని మహేశ్ తెలిపారు. స్వేచ్ఛ హద్దులు దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవని.. తనతో సహా అందరూ హద్దుల్లో ఉంటే మంచిదన్నారు. ప్రతి కుటుంబంలో సమస్యలు ఉన్నట్టుగానే కాంగ్రెస్ కుటుంబంలో కూడా ఉంటాయన్నారు. 'కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తకు న్యాయం జరుగుతుంది.. ఇది సీఎం మాట, నా మాట, మీనాక్షి నటరాజన్ మాట. ఎవ్వరికీ కూడా 100 శాతం న్యాయం చేయలేం.. నేను వాస్తవాలు మాట్లాడతా. 70 శాతం పదవులు పాత కాంగ్రెస్ నాయకులకే దక్కేలా అధిష్ఠానం హామీ ఇచ్చింది. ములుగులో మంత్రి సీతక్క పాత నాయకులకే పదవులు ఇచ్చారని తెలిపారు. సోషల్ మీడియాలో బిఆర్ఎస్, బిజెపిలు కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నాయని మహేశ్ మండిపడ్డారు. సోషల్ మీడియాపై కేటీఆర్ ఆశలు పెట్టుకున్నారని.. కత్తి దూసినోడు కత్తికే చనిపోతాడు అన్నట్టు కేటీఆర్‌ను సోషల్ మీడియానే ఖతం చేస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్ల బిఆర్ఎస్ చేసిన దోపిడీ, భూ దందా, అరాచక పాలనను ప్రజలు మర్చిపోలేదన్నారు. మల్లన్నసాగర్ కట్టేటప్పుడు ఎంతమందిపై కేసులు పెట్టి జైలుకి పంపారో జనాలు మర్చిపోలేదని తెలిపారు. ప్రధాని మోదీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో మెదక్ ఎంపీ రఘునందన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉన్న ఉద్యోగాలు తీసేసిన ఘనత ప్రధాని మోదీది అంటూ విరుచుకుపడ్డారు. మోదీ హవా తగ్గిందని.. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఆయన ఇంటికి పోక తప్పదన్నారు. ప్రజలు 39 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా ఇస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలలో ప్రజాస్వామ్య తక్కువన్నారు. దళితుడు రాజయ్య డిప్యూటీ సీఎంగా ఉంటే రాత్రికి రాత్రే పదవి నుంచి తొలగించారని, ఈటల రాజేందర్‌ను మెడ పట్టి గెంటేశారని మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## సారంపల్లి మృతికి సిఎం రేవంత్ సంతాపం

రుణాలు, విత్తనాలు వంటి వ్యవసాయ రంగానికి సంబంధించిన విస్తృత అంశాలపై నిరంతరం కృషి చేస్తూ జీవితాన్ని రైతుల సంక్షేమం కోసం అంకితం చేసిన నాయకుడు మల్లారెడ్డి గారని పేర్కొన్నారు. సారంపల్లి మల్లారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మల్లారెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులకు ముఖ్యమంత్రి గారు సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఛాంపియన్ షిప్ వేడుకల్లో అపశృతి

చెయ్యిపై స్వల్ప గాయమైంది. వెంటనే అప్రమత్తమైన వైద్య సిబ్బంది.. అనితకు చికిత్స అందజేశారు. ఒక్కసారిగా డ్రోన్ కూలడంతో కొద్దిసేపు అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది.

## కళ్యాణ లక్ష్మీ కేసులో ప్రభుత్వానికి స్వల్ప ఊరట

అదనపు సాయాన్ని కొనసాగించేందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వీరికి ఈ పథకాల వర్తింపుపై విధించిన స్టేను హైకోర్టు సోమవారం ఎత్తివేసింది. దివ్యాంగులకు మినహా మిగిలిన వారికి ఈ రెండు పథకాలపై విధించిన స్టే కొనసాగుతోందని స్పష్టం చేసింది. అయితే దీనిపై వాదనలు వినిపించడానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు వారాల గడువు కోరింది. ఈ పథకాల కింద సాధారణ లబ్దిదారులతో పోలిస్తే దివ్యాంగ వధువులకు 25 శాతం అదనంగా ఆర్థిక సాయం అందించేలా గతంలో ప్రభుత్వం జీవో జారీ చేసింది. సోమవారం ఈ పథకాల అమలుపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. దివ్యాంగుల హక్కుల చట్టం నిబంధనలకు అనుగుణంగానే ఈ ప్రత్యేక ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు హైకోర్టు ధర్మాసనానికి స్పష్టం చేశారు. ప్రభుత్వ వాదనలతో ధర్మాసనం ఏకీభవించింది. దీంతో దివ్యాంగ వధువులకు ఈ పథకాల కొనసాగింపునకు ఆదేశించింది.

## శాసనసభ కమిటీలకు ఎంతో ప్రాధాన్యం

పథకాలు సమర్థవంతంగా చేరేలా చూడడంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కమిటీలు నిత్యం మానీటరింగ్ చేస్తూ, ప్రభుత్వానికి సలహాలు సూచనలు అందించాలన్నారు. మైనారిటీల విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, నిజమైన ప్రయోజనాలను అందించేలా చూడాల్సిన బాధ్యత ఈ కమిటీపై ఉన్నదన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటనలతో పాటుగా, అధికారుల ద్వారా తగు సమాచారాన్ని తెప్పించుకుని షెడ్యూల్ కులాలకు సంబంధించిన పథకాల అమలులో లోటుపాట్లను సమీక్షించి ప్రభుత్వానికి తగు సూచనలు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు అనుగుణంగా ఖర్చుపై సమగ్రంగా వివరణలను తీసుకోవాలన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తాను కూడా 2008 లో షెడ్యూల్ కులాల కమిటీ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించానన్నారు. తెలంగాణ ఎప్పటినుంచో 'గంగా- జమున తెహజీబ్'కు ఒక గొప్ప ప్రతీకగా నిలుస్తోంది. హిందువులు, ముస్లిములు, క్రిస్టియన్లు మరియు ఇతర మైనారిటీ సోదరులు తరతరాలుగా ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి జీవిస్తూ, పండుగలు, భాషలు, ఆహారం, సంస్కృతులను పంచుకుంటూ, అన్నింటికంటే ముఖ్యంగా ప్రేమ, విశ్వాసాలతో ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్ర జనాభాలో 18 శాతం ఉన్న షెడ్యూల్ కులాల జనాభా ఉన్నారు. ఈ కమిటీ షెడ్యూల్ కులాల అభ్యున్నతి, సంక్షేమం కొరకు పనిచేస్తూ వారి ప్రాథమిక అవసరాలను గుర్తించి, అందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. కమిటీ సభ్యులు తమ అనుభవం, అవగాహనతో అధికారులతో కలిసికట్టుగా పనిచేసి ప్రజాప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి, మైనారిటీలు, వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో శాసనమండలి మైనారిటీల సంక్షేమ కమిటీ,షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ సమావేశమయ్యింది. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ లు హాజరయ్యారు. మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ తోట లక్ష్మీకాంతా రావు, సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్, పాయల్ శంకర్ కూడా హాజరయ్యారు. శాసనమండలి ఎస్సీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం , సభ్యులు వెడ్మ బొజ్జు, కేఆర్ నాగరాజు, కవ్వంపల్లి సత్యనారాయణ, విజయుడు, శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్యలు, శాసన పరిషత్ కార్యదర్శి డా. వి నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతిలు కూడా హాజరయ్యారు. ముందుగా నూతన కమిటీ చైర్మన్లకు, సభ్యులకు పుష్ప గుచ్ఛాలతో చైర్మన్, స్పీకర్, మరియు సెక్రటరీలు అభినందనలు తెలిపారు.

## కొత్త మొక్కజొన్న వంగడం ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి

మల్లెపూదండ గీతాలతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ మాట్లాడుతూ విదేశీ హైబ్రిడ్ విత్తనాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వదేశీ పరిజ్ఞానంతో ఆహార భద్రత మరియు స్వయం సమృద్ధిని సాధించడం అత్యంత కీలకమైన అంశం అన్నారు. భారతదేశం భవిష్యత్తులో పాప్‌కార్న్ దిగుమతి చేసుకోకుండా ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతోందని ప్రశంసలు అందుతున్నాయన్నారు. దేశ జీడీపీ, స్థూల విలువ జోడింపు లో వ్యవసాయ రంగం సుమారు 1/5వ వంతు వాటాను కలిగి ఉండటమే కాకుండా, 46.1% మందికి ఉపాధిని, 55% జనాభాకు జీవనాధారాన్ని అందిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోందన్నారు. ఈ క్రమంలో 8 రాష్ట్రాల్లో దాదాపు 17,500 మంది రైతులు 40,000 ఎకరాల్లో ఈ పంటను సాగు చేస్తూ, ఎటువంటి అప్పుల ఊబిలో పడకుండా మంచి లాభాలు అర్జిస్తున్నారన్నారు. రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం-కిసాన్, పీఎం ఫసల్ బీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డులతో పాటు మహిళా సంఘాలకు ఆధునిక సాంకేతికతను జోడించే 'నమో డ్రోన్ దీదీ' వంటి పథకాలు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయన్నారు. అదే సమయంలో, వ్యవసాయాభివృద్ధికి సీఎం చంద్రబాబు రైతు బజార్లు, సహజ వ్యవసాయం వంటి విధానాల ద్వారా అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమన్నారు. దీనికితోడు భవిష్యత్ వ్యవసాయ సమృద్ధి కోసం దక్షిణ భారత నదుల అనుసంధానం మరియు అన్ని జిల్లాలకు సమగ్ర సాగునీటి సౌకర్యాల కల్పన అత్యంత ఆవశ్యకమని స్పష్టమవుతోందన్నారు. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని ముసునూరులో దేశంలోనే మొట్టమొదటి నాణ్యమైన, నాన్-జీఎమ్‌ఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాలను ఆవిష్కరించడం మరియు 8 రాష్ట్రాల ఉత్తమ రైతులకు సన్మానం చేయడం సంతోషకరమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు, ఆహార భద్రతకు రైతాంగమే వెన్నెముక అని, 140 కోట్ల మందికి అన్నం పెడుతూ 45 శాతం మందికి వ్యవసాయ రంగం ఉపాధి కల్పిస్తోందని గుర్తుచేశారు. వరి, గోధుమల తర్వాత మొక్కజొన్న దేశంలో 3వ అతిపెద్ద పంటగా నిలుస్తోందని, ఎల్-నినో వంటి వాతావరణ సవాళ్లను తట్టుకునేలా పరిశోధనలు మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భారతీయ వాతావరణానికి అనువైన హైబ్రిడ్ విత్తనాలను అభివృద్ధి చేసి, ఐసీఏఆర్ ప్రశంసలు పొందిన 'గౌర్మెట్ పాప్‌కార్నికా' సంస్థను అభినందించారు. ఈ సంస్థ 8 రాష్ట్రాల్లోని 17,500 మందికి పైగా రైతులతో 39,500 ఎకరాల్లో సాగు చేస్తూ, గతంలో అర్జెంటీనా, బ్రెజిల్‌లకు వెళ్లే ఆదాయంలో 70 శాతం నేరుగా మన భారతీయ రైతులకు దక్కేలా చేస్తోందని, తద్వారా 100 మిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేస్తోందని కొనియాడారు. అరకు కాఫీ లాగే ఈ పాప్‌కార్న్ కూడా ప్రపంచ స్థాయి బ్రాండ్‌గా ఎదగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియ ద్వారా ఉత్పత్తులకు విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలిగి సంపద సృష్టికి ఆస్కారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## తెలంగాణ పెట్టుబడులను అడ్డుకునే కుట్ర

భావజాలాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను గుజరాత్‌కు మళ్లించుకొనేందుకు కుట్రలు చేశారంటూ మండిపడ్డారు. టీబీజేపీ నేతలు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. విచక్షణ కోల్పోయి ప్రభుత్వం, తన అధికారిక పర్యటనలపై బీజేపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. బీజేపీ నేతలపై ఆరోపణలు చేయదలచుకోలేదని.. ఎందుకంటే వారికి ఆ స్థాయి లేదంటూ వ్యాఖ్యానించారు. పెట్టుబడుల సాధన కోసం గతంలోనూ విదేశీ పర్యటనకు వెళ్లామని వివరించారు. ఢిల్లీలో ఉన్న కొందరు బీజేపీ నేతలు కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తన అధికారిక పర్యటనపై కేంద్రానికి అవాస్తవాలు చెప్పారని మండిపడ్డారు. 'మేము ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నాం. నా పర్యటన పూర్తి వివరాలు కేంద్రానికి ఇచ్చాం. విద్య, క్రీడల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలని సంకల్పించాం. అమెరికా పర్యటనలో ప్రఖ్యాత యూనివర్సిటీలు, పెట్టుబడిదారులను కలుస్తామని కేంద్రానికి చెప్పాం. రాజకీయ కారణాల వల్ల అనుమతి నిరాకరిస్తున్నట్లు కేంద్ర విదేశాంగశాఖ మాకు బదులిచ్చిందని అన్నారు. అందుకే ఇంగ్లండ్ పర్యటనకు అనుమతి ఇచ్చారు.. అమెరికా పర్యటనను ఎందుకు తిరస్కరించారని ప్రశ్నించారు. గుజరాత్ సీఎంకి అమెరికా, కెనడా పర్యటనలకు అనుమతిచ్చారు. నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే. తిరస్కరణకు రాజకీయ కారణాలు చెబుతున్నారంటూ ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీబీజేపీ ఎంపీలు గుజరాత్‌ను సపోర్ట్ చేస్తున్నారా? టీబీజేపీ ఎంపీలకు తెలంగాణ అభివృద్ధి అవసరం లేదా? అని ప్రశ్నించారు. 'నా పర్యటనను అడ్డుకోవడమంటే.. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే. నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణపై వివక్ష చూపించడమే. నా పర్యటనను అడ్డుకున్నారు.. మా లక్ష్యాలను అడ్డుకోలేరు. నాది చాటుమాటు పర్యటన కాదు.. అధికారిక పర్యటన. విదేశాల్లో ఉండగా స్పందిస్తే.. దేశద్రోహి అనేవారు. అందుకే ఇక్కడికి వచ్చి కేంద్రం వైఖరిపై మాట్లాడుతున్నా. ఏ విదేశీ పర్యటన అయినా భారత ఎంబసీ పర్యవేక్షిస్తుంది. మా పర్యటన వివరాలను వారే కేంద్రానికి తెలియజేస్తారు. ఇందులో రహస్యం ఏముంది' అని ప్రశ్నించారు. కేంద్రానికి తెలంగాణ అంటే చులకన, చిన్నచూపు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. తన పర్యటనను అడ్డుకోవడం పూర్తిగా వివక్షే అని అన్నారు. ఈ అంశాన్ని రాహుల్, ఖర్గే పార్లమెంట్‌లో ప్రస్తావిస్తారని తెలిపారు. విదేశాంగశాఖ అధికారి బీజేపీలో చేరడం మంచిదని హితవుపలికారు. కాంగ్రెస్ సీఎంననే తన పర్యటనను అడ్డుకున్నారని ఆరోపించారు. మెట్రో సహా చాలా అంశాల్లో కేంద్రం సహకరించట్లేదన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మోదీకి బీజేపీ పాలిత రాష్ట్రాలు తప్ప.. ఇతర ప్రాంతాల అభివృద్ధి అవసరం లేదన్నారు. కేంద్రం వివక్షను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం నన్ను అడ్డుకున్నా. నా లక్ష్యాన్ని అడ్డుకోలేదన్నారు. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తాం. హైదరాబాద్‌లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తాం. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్ర చేస్తోంది. మన రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే వారి లక్ష్యం. తెలంగాణపై గుజరాత్ ఆధిపత్యాన్ని అందరూ ఖండించాలి. ప్రధాని మోదీ గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్ మాదిరిగా వ్యవహరిస్తున్నారు. భారత్‌కు వచ్చే పెట్టుబడులన్నీ గుజరాత్‌కు రావాలని మోదీ చూస్తున్నారు. తెలంగాణ సీఎం పర్యటనను అడ్డుకోవడం గురించి పార్లమెంటులో లేవనెత్తుతాం. దీన్ని వదిలిపెట్టేది లేదు. మమ్దానీ న్యూయార్క్ ప్రజలు ఎన్నుకున్న మేయర్. ఆయనేమీ అసాంఘిక శక్తికాదు కదా అని అన్నారు. నరేంద్ర మోదీ ప్రధానిగా పాక్ వెళ్లి ఆయన మిత్రుడితో కలిసి బిర్యానీ తిని రాలేదా? మేం మాత్రం పెట్టుబడుల కోసం అమెరికా వెళ్లకూడదా? మోదీ ప్రధాని అయ్యాక ప్రజాస్వామ్యం సన్నగిల్లింది. నిరంకుశత్వం పెరిగింది. మోదీ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం.. ఆయన వైఖరితో కేంద్ర, రాష్ట్ర సంబంధాలు దెబ్బతింటున్నాయి. బీఆర్ఎస్ నేతలు హరీశ్, కేటీఆర్, కవిత పిల్లలు విదేశాల్లో చదువుకుంటున్నారు. వారికి అమెరికా పర్యటనలకు అనుమతులు వస్తున్నాయి. సీఎంగా నా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వడంలేదు. నేనూ హార్వర్డ్ యూనివర్సిటీలో చదివాను. ఒప్పందాల విషయంలో అమెరికా నుంచి నాకు ఆహ్వానం ఉందన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 22ఏపై దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

కేటగిరీ భూములు ఎంత మేర నిషేధిత జాబితాలో ఉన్నాయో పూర్తి వివరాలను ప్రజల ముందు ఉంచుతున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. 22ఏ పేరిట ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతాన్ని సృష్టిస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. 22ఏ పేరిట ఇంతవరకు వచ్చిన దరఖాస్తుల్లో 98 శాతం రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని దీనిపై దుష్ప్రచారాలను నమ్మవద్దని కోరారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటికి నిషేధిత జాబితాలో ఉన్న ఫారెస్ట్, వక్ఫ్, దేవాదాయ, అసైన్డ్, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాల మేరకు నిషేధిత జాబితాలో ఉన్న భూములు, ప్రైవేట్ భూములు తదితర వివరాలను కేటగిరీల వారీగా మొత్తం వివరాలను మీడియాకు విడుదల చేశారు. సోమవారం నాడు సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రిగారు మాట్లాడుతూ.. లక్షలాది ఎకరాలు 22ఏలో పెట్టారని ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం కాదు.. ఎంత ఉంది, ఎందుకు ఉంది, ఎవరి భూమి, ఏ కారణంతో నిషేధిత జాబితాలో పెట్టారనే ప్రతి అంశాన్ని రికార్డులతో చెబుతాం. వాస్తవాలు ప్రజల ముందుకు వస్తే ఎవరు నిజం చెబుతున్నారో ప్రజలే నిర్ణయిస్తారు అన్నారు. ప్రభుత్వ భూములు, ప్రజా ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులు లేదా రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకు మళ్లించకుండా కాపాడటం 22ఏ ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని రెండు రెవెన్యూ గ్రామాల్లో 122 ఎకరాలు, మరోచోట 400కు పైగా ఎకరాలు కలిపి సుమారు 522 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించిన వ్యవహారాలను మంత్రి ఉదాహరణగా ప్రస్తావించారు. ఎన్నికలకు ముందు ఈ భూముల వ్యవహారం అప్పట్లో మీడియాలో కూడా చర్చకు వచ్చిందని, ప్రభుత్వ భూములను భారీ విస్తీర్ణాల్లో ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరించారు. ఇలాంటి భూములను నిషేధిత జాబితాలో పెట్టడం తప్పా ? ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డి పల్లి రెవెన్యూ గ్రామంలో 1958కు ముందు అసైన్‌మెంట్ జరిగినట్లు చూపిస్తూ, సరైన ప్రభుత్వ రికార్డులు లేకుండానే భూములపై హక్కులు సృష్టించి దారదత్తం చేశారు. హైదరాబాద్ జూబ్లీ హిల్స్‌లో సర్వే నంబర్ 403కు సంబంధించి సుమారు 1,280 ఎకరాల విస్తీర్ణం ఉండగా, అందులో కేవలం రెండు ప్లాట్లు మాత్రమే నిషేధిత జాబితాలో ఉన్నాయని మంత్రి తెలిపారు. గతంలో హైకోర్టు ఆదేశాల మేరకు రికార్డులు అప్‌లోడ్ చేసే సమయంలో మొత్తం సర్వే నంబర్‌ను పేర్కొనడం వల్ల ముఖ్యమంత్రి గారి నివాసంతో పాటు తన నివాసం కూడా పీఓబీలో చేర్చారని దానిని గుర్తించి వెంటనే సరిచేశామని తెలిపారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలో సర్వే నంబర్ 172 ప్రభుత్వ భూమి, 173 ప్రైవేట్ భూమి అని, 173 పేరుతో అనుమతులు తీసుకుని 172 ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టిన ఉదాహరణను మంత్రి వివరించారు. "ప్రైవేట్ సర్వే నంబర్ పేరుతో అనుమతులు తీసుకుని ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేస్తే.. ఆ ప్రభుత్వ భూమిని 22ఏలో పెట్టకూడదా? 173లో కాదు, 172 ప్రభుత్వ భూమిలో పెట్టాం. ప్రభుత్వ భూమిని కాపాడటం మా బాధ్యత." అని వివరించారు. మేడ్చల్ జిల్లా పర్వతాపూర్ ప్రాంతంలో ప్రధాన రెవెన్యూ గ్రామం, దానికి అనుబంధ హ్యామ్లెట్‌కు ఒకే తరహా సర్వే నంబర్లు కేటాయించడం వల్ల భూ వివాదాలు తలెత్తాయని మంత్రి చెప్పారు.సర్వే నంబర్లను సక్రమంగా పునర్వ్యవస్థీకరించి, సమగ్ర సర్వే ద్వారా ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. మహేశ్వరం మండలంలోని 22 ఎకరాల సర్వే నంబర్‌లో రెండు ఎకరాలను భూదాన్ భూమి ఉంటే మొత్తం 22 ఎకరాలకు పాస్‌బుక్ జారీ కావడం, భూదానం చేసిన రెండు ఎకరాలను ప్రత్యేకంగా గుర్తించడంలో సమస్య ఏర్పడడంతో మొత్తం 22 ఎకరాలను పీఓబీలో పెట్టడం జరిగిందన్నారు. భూదాన్, అసైన్డ్, ప్రభుత్వ భూముల విషయంలో రికార్డులను కేసుల వారీగా పరిశీలించి, వాస్తవ హక్కుదారులకు న్యాయం చేస్తామని చెప్పారు. ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు నకిలీ జీఓలు, మెమోలు, అధికారుల సంతకాలతో బోగస్ పత్రాలు సృష్టిస్తున్న వ్యవహారాలను గుర్తించామని ఆమేరకు క్రిమినల్ కేసుల నమోదుకు ఆదేశాలిస్తున్నామన్నారు. మేడ్చల్ జిల్లాలో 22-04-2026 తేదీతో జిల్లా కలెక్టర్ సంతకం చేసినట్లు చూపిస్తూ ఒక నకిలీ మెమోను, మరోచోట 02-06-2026 తేదీతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పేరుతో బోగస్ సర్టిఫికెట్‌ను సృష్టించి రిజిస్ట్రేషన్ కోరిన వ్యవహారాలను గుర్తించామని చెప్పారు. సంబంధిత వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో పట్టణ భూ గరిష్ఠ పరిమితి చట్టం ( అర్బన్ ల్యాండ్ సీలింగ్ - యుఎల్‌సి) కి సంబంధించి కొద్దిరోజుల్లో ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుంటుందని మంత్రిగారు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జూ-7, జూ-14కు సంబంధించి 2017లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి

## ఆయుధాలు సమకూర్చుకుంటున్న పాకిస్థాన్

పట్టించేందుకు భారత్‌పై యుద్ధం చేయాలని భావిస్తుందా. ..అనే అనుమానాలు కలుగుతున్నాయి. పాకిస్తాన్ టర్కీ నుంచి భారీగా ఆయుధాలు దిగుమతి చేసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. పాకిస్తాన్‌లో కీలక వైమానిక స్థావరమైన నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌కు టర్కీ సైనిక విమానాల రాకపోకలు పెరిగినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా సీ-130 హెర్క్యులెస్ విమానాలు రావల్పిండిలోని నూర్ ఖాన్, కరాచీలోని మసూర్ వైమానిక స్థావరాలకు వచ్చినట్లు తెలుస్తోంది. ఆగస్టు 19 నుంచి 21 వరకు టర్కీకి చెందిన ఎ-130 విమానాలు పాకిస్తాన్‌కు వచ్చి వెళ్లాయి. దీనిని భారత నిఘా వర్గాలు అసాధారణ పరిణామంగా గుర్తించింది. ఈ విమానాల ద్వారా పాకిస్తాన్ డ్రోన్లు, డ్రోన్ సంబంధిత పరికరాలు, ఇతర సైనిక సామాగ్రి తరలించి ఉండొచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఇదే కాకుండా చైనా నుంచి కూడా భారీగా ఆయుధాల దిగుమతి జరుగుతోందని తెలుస్తోంది. ముఖ్యంగా పాకిస్తాన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ పొందిందనే వాదన కూడా ఉంది. అయితే, ఈ ఆయుధాలు లేదా డ్రోన్ల సరఫరాపై పాకిస్తాన్ లేదా టర్కీ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ధృవీకరణ రాలేదు. అయితే, టర్కీ డ్రోన్లపై పాక్ ఎప్పటి నుంచో ఆసక్తి చూపిస్తోంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ టర్కీ డ్రోన్లను భారత్‌పై వాడింది. వీటన్నింటిని భారత్ సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఇప్పటికే బైరక్టర్ టీబీ2 డ్రోన్లు పాక్ వద్ద ఉన్నాయి. గతంలో భారత్ తో సైనిక ఘర్షణ సమయంలో టర్కీ తన డ్రోన్ ఆపరేటర్లను కూడా పాకిస్తాన్‌లో మోహరించింది. ప్రస్తుతం పాక్ తన మానవరహిత వైమానిక సామర్థ్యాలను పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. ముఖ్యంగా ఎక్కువసేపు గాల్లో ఉండగల డ్రోన్లు, లాయిటరింగ్ మ్యునిషన్ వంటి వ్యవస్థల్ని సమకూర్చుకుంటోంది. మరోవైపు పశ్చిమాసియాలో ఘర్షణల వేళ పాకిస్థాన్, సౌదీ అరేబియా, తుర్కియే 'మక్కా సమష్టి రక్షణ ఒప్పందం' కుదుర్చుకున్నాయి. ఇంకా పలు దేశాలు ఈ మక్కా ఒప్పందం లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి. ఇలాంటి తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకున్నట్లు కనిపిస్తోంది. ఈ ఒప్పందంలో చేరాలని ఇరాన్ కు ఆహ్వానం అందినట్లు తెలుస్తోంది. తమకు అందిన ఆహ్వానం పై సమీక్ష జరుపుతున్నామని, ఇది టెహ్రాన్‌కు దక్కిన విజయమని ఇరాన్ కీలకనేత మెహ్దీ రహీమి పేర్కొన్నట్లు పశ్చిమాసియాలోని మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే ఇరాన్ విదేశాంగశాఖ ఈ ఆహ్వానాన్ని ధ్రువీకరించాల్సి ఉంది. సౌదీ అరేబియాకు ఇరాన్ అనుబంధ గ్రూప్ హూతీలకు మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. అలాంటప్పుడు ఇరాన్‌కు ఈ ఆహ్వానం వెళ్లి ఉంటుందా..? అనే ప్రశ్నలు తలెత్తున్నాయి. అణ్వస్త్ర దేశమైన పాకిస్థాన్, నాటో సభ్య దేశమైన తుర్కియే, చమురు నిల్వలతో సుసంపన్నమైన సౌదీ అరేబియా మధ్య జరిగిన సంయుక్త రక్షణ ఒప్పందం ప్రపంచవ్యాప్తంగా చర్చల్లో నిలిచింది. నాటో కూటమి మాదిరిగానే 'సభ్య దేశాల్లో ఏ ఒక్కదానిపై దాడి జరిగినా అది తమందరిపై జరిగిన దాడిగా మిగిలినవి భావిస్తాయి' అనే నిబంధనను ఈ ఒప్పందంలో చేర్చారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి మొత్తం పశ్చిమాసియాలో అనూహ్య మార్పులు వస్తున్నాయి. ఈ ప్రాంత దేశాలు అమెరికా రక్షణ ఛత్రం నుంచి క్రమంగా బయటకు రావాలని చూస్తున్నట్లు కనిపిస్తోంది.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి

తరగతి గదులు, మరుగుదొడ్లు మరియు ఇతర ప్రాథమిక సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు చెట్ల కింద, వరండాల్లో, కమ్యూనిటీ భవనాల్లో తరగతులకు హాజరవుతున్నారంటూ ప్రచురితమైన వార్త ఆధారంగా కమిషన్ సుమోటోగా కేసును స్వీకరించింది. కమిషన్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్, జనగాం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల జిల్లా విద్యాశాఖాధికారుల నుంచి నివేదికలు అందాయి. ఆయా నివేదికలను పరిశీలించగా పలు ప్రభుత్వ పాఠశాలల్లో శిథిలావస్థలో ఉన్న తరగతి గదులు, మరమ్మతులు అవసరమైన తరగతి గదులు, మరుగుదొడ్ల కొరత వంటి మౌలిక వసతుల లోపాలు ఉన్నట్లు వెల్లడైంది. నల్గొండ జిల్లా, నిడమనూరు మండలం, ఊట్కూర్ గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి స్వయంగా పరిశీలించినట్లు నివేదికలో పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా పాత రేకుల పైకప్పు తరగతి గదుల్లో లీకేజీలు ఏర్పడటంతో, మరమ్మతులు జరుగుతున్న సమయంలో విద్యార్థులను తాత్కాలికంగా చెట్ల కింద కూర్చోబెట్టి తరగతులు నిర్వహించినట్లు నివేదికలో వెల్లడించారు. విద్యార్థులకు సురక్షితమైన తరగతి గదులు, పారిశుధ్య సౌకర్యాలు, ఇతర ప్రాథమిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కమిషన్ స్పష్టం చేసింది. విద్యా హక్కు కేవలం పాఠశాలలో ప్రవేశం కల్పించడంతో పరిమితం కాదని, పిల్లలు సురక్షితమైన, గౌరవప్రదమైన, అనుకూలమైన వాతావరణంలో విద్యను అభ్యసించే పరిస్థితులు కూడా అందులో భాగమేనని కమిషన్ పేర్కొంది. మిషన్ పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా విద్యాశాఖాధికారుల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ప్రాథమిక సౌకర్యాలపై నివేదికలు కోరాలని సిఫారసు చేసింది. అలాగే ఈ అంశాన్ని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చించి, ప్రభుత్వ పాఠశాలల్లో సురక్షితమైన తరగతి గదులు, పనిచేసే మరుగుదొడ్లు, ఇతర ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు, అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు, పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు తక్షణ మరియు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని కమిషన్ సిఫారసు చేసింది.

## ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ జోడిద్దాం

జన్యుమార్పిడి జరగని విత్తనాలను రైతులతో కలిసి ఉత్పత్తి చేస్తోంది. మన నూజివీడు గడ్డ నుంచే పండే పాప్ కార్న్ మొక్క జొన్న దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలతో పాటు ఇతర దేశాలకూ ఎగుమతి అవుతుంది. గార్మె పాప్ కార్న్ దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ఉత్పత్తి సంస్థగా అవతరించింది. ఈ సంస్థ ప్రతినిధుల్ని అభినందిస్తున్నాను. 17,500 మంది రైతులతో 40 వేల ఎకరాల్లో ఈ నాన్ జీఎంఓ హైబ్రీడ్ మొక్కజొన్న ఉత్పత్తి చేస్తున్నారు. నూజివీడు సమీపంలోని ముసునూరు వద్ద దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ప్రాసెసింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేయటం సంతోషదాయకం. దేశవ్యాప్తంగా పాప్ కార్న్ ఉత్పత్తిలో 70 శాతం వాటాను కలిగి ఉన్న గార్మె సంస్థకు అభినందనలు. యాంత్రీకరణ, విత్తనాలు, సాగులో సాంకేతికత, రైతుల నుంచి మొక్క జొన్న కొనుగోలు ఇలా అన్నీ వ్యవస్థీకృతంగా ఉన్నాయి. ఇప్పటి వరకూ మనం కొనుగోలు చేసిన పాప్ కార్న్‌పై పెద్ద ఎత్తున బ్రెజిల్ సహా ఇతర దేశాలకు వెళ్లింది. ఇక నుంచి మన దేశంలోనే ఈ సంపద ఉంటుంది. ఒక్క ఆసియానే కాదు గ్లోబల్ మార్కెట్ కు కూడా మన పాప్ కార్న్ ఎగుమతి కావాలి. ఆంధ్రా పాప్ కార్న్, అరకు కాఫీ తాగేలా రైల్వే స్టేషన్లలోనూ కౌంటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతాం. కొండవీటి కొయ్య బొమ్మలు లాంటి స్వదేశీ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు వెళ్లాలి. కేంద్రం, రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆర్థిక శక్తిగా, రైతుల్ని ఎంట్రప్రెన్యూర్లుగా చూస్తున్నాం. రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు విలువ జోడించి ఎగుమతి చేయాలన్నదే మా లక్ష్యం. పసుపు, మిరప, మొక్క జొన్న, ఆక్వా తదితర ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌కు చేరాలి. వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెస్ చేసి విలువ జోడించి ఓ మంచి బ్రాండ్‌తో అంతర్జాతీయ మార్కెట్లకు తరలిద్దాం. అప్పుడే విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలుగుతుంది." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.'ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న వాటిలో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెసింగ్ చేయగలుగుతున్నాం. ప్రాసెసింగ్ పెంచితే అధిక సంపదను ఆర్జించే అవకాశం ఉంటుంది. ప్రత్యేకించి యువత ఈ రంగంపై దృష్టి పెట్టాలి. ప్రతి కుటుంబంలో ఓ పారిశ్రామిక వేత్త రావాలి. మన వద్ద ఉత్పత్తి అయ్యే వాటిని గ్లోబల్ ప్రాడెక్టుగా అభివృద్ధి చేయాలి. ఆహారపు అలవాట్ల అనుగుణంగా పంటలు కూడా మారాలి. నూజివీడు వద్ద ఇప్పుడు పామాయిల్, కోకో ఆక్వా లాంటి వాణిజ్య పంటలు పెరిగాయి. వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటల్లో మనం అగ్రగామిగా మారాం. వచ్చే 20-30 ఏళ్లలో ఎలాంటి పంటలు ఉండాలి, ఎలాంటి ఆర్థిక వ్యవస్థ ఉండాలో మనం నిర్దేశించు కుందాం. రాయలసీమను కూడా ఉద్యాన పంటల హబ్ గా మార్చేలా కార్యాచరణ చేపట్టాం. రూ.1 లక్ష కోట్ల వ్యయంతో ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమను అభివృద్ధి చేస్తున్నాం. రూ.35 వేల కోట్లతో 36 సాగు ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తాం. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం ఉన్నా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి పంటలను కాపాడాం. చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేస్తే ఈ ప్రాంత భవిష్యత్తు కూడా మారుతుంది. వెలిగొండ ప్రాజెక్టు ను ఈ నెలాఖరులోనే ప్రారంభించి మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాకు నీరు ఇస్తాం. ఎల్ నినో వల్ల నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉంది. పప్పు ధాన్యాల లాంటి ప్రత్యామ్నాయ పంటలు వేసేలా చర్యలు చేపట్టాం. రైతులు కూడా సహకరించి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిస్తున్నాను. నీటి భద్రత సాధించి ప్రతి ఎకరాకూ నీరు ఇచ్చేలా చర్యలు చేపడతాం. దేశం అంతా నదుల అనుసంధానం జరిగి నీటి సద్వినియోగం జరగాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ఆలోచన. గోదావరి- కృష్ణా, తుంగభద్ర, పెన్నా- కావేరీ నదులను అనుసంధానించటం ద్వారా 4 రాష్ట్రాల్లో సమస్య పరిష్కారం అవుతుంది. కష్టకాలంలో అన్ని ప్రాంతాల్లో ఆయకట్టు స్థిరీకరణ, తాగునీరు అందించే అవకాశం ఉంటుంది.

# సంపాదకీయం

## ఎజెండాలో నీట్‌పై చర్చ ఎందుకు లేదు !

తప్పు జరిగినప్పుడు ప్రభుత్వంలో ఎవరు ఉంటే వారినే నిందిస్తారు. వారిమీదే విమర్శలు గుప్పిస్తారు. పాలన బ్రహ్మాండంగా చేస్తుంటే..పకడ్బందీగా చర్యలు తీసుకుని ఉంటే నీట్ పేపర్ ఎందుకు లీక్ అవుతుంది. ఎందుకు దుర్మార్గులు పేపర్ అమ్ముకునేందుకు సాహసిస్తారు. ఇలా చేయడం వల్ల ఎందరో విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయి. కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇదంతా కూడా ప్రభుత్వ వైఫల్యంగానే చూడాలి. అన్ని రాష్ట్రాలు తమంత తాముగా ఎంసెట్ నిర్వహించుకుని, పక్కగా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తే, దానిని కాదని నీట్‌ను ప్రవేశ పెట్టారు. కేంద్రం ఆంధీనంలోని ఎన్‌టిఎ నీట్ నిర్వహణలో ఎందుకు తప్పుచేసింది. ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నిజానికి పేపర్లు లీక్ చేసిన వారిని, అమ్ముకున్న వారిని బహిరంగంగా ఉరితీయాలి. ఇకపోతే ప్రస్తుతానికి వస్తే...పేపర్ లీక్‌లో విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేస్తూ వచ్చారు. దీక్షకు దిగారు, కాక్రోచ్ పార్టీ మొదటి డిమాండ్ ఇదే తమ డిమాండ్ అని ప్రకటించింది. ఢిల్లీలో ఆందోళనకు పిలుపును ఇచ్చింది. అయినా ప్రభుత్వం మొద్దునిద్ర వీడలేదు. దీనిపై ప్రధాని స్పందించలేదు. నిరంతరం విదేశీ పర్యటనలతో గడుపుతున్న ప్రధాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడడం లేదు. పార్లమెంట్ సమావేశాలకు ముందే ప్రధాని స్పందించి, సిజెపి నేతలను పిలిచి మాట్లాడడం, నీట్‌పై తీసుకుంటున్న చర్యలను వివరించడం జరిగివుంటే బాగుండేది. నిజానికి సమస్యలను పరిష్కరించడం అన్నది ప్రజల కోసమే కదా. మరి ఎందుకు పెద్దగా స్పందించలేదన్నదే సమస్య. ఇకపోతే కాక్రోచ్ పార్టీ చేస్తున్న ఆందోళనలను హైజాక్ చేసేందుకు కాంగ్రెస్ , రాహుల్ గాంధీ యత్నించారనే చెప్పాలి. విద్యార్థుల ఆందోళనలో దూరడం ద్వారా సమస్యకు రాజకీయం పులిమారు. రాహుల్‌కు సమస్యల పట్ల చిత్తశుద్ధి కనిపించడం లేదు. పార్లమెంటులో చర్చించి, ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన పెద్దమనిషి రాజకీయ డ్రామాకు తెరతీసారు. ఇకపోతే అధికార పార్టీ నేతలు చేస్తున్న వాదనలో పసలేదు. నీట్ పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. ప్రధాని నివాసం ఎదుట రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన నిరసనపై స్పందించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఇది భారత రాజకీయ చరిత్రలో ఒక చీకటి రోజని పేర్కొంటూ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాంగ్రెస్ ఉల్లంఘించిందని విమర్శించారు. విమర్శించ డానికి ఎన్నయినా చెప్పవచ్చు. నిజానికి నీట్ అంశంపై చర్చను ఎజెండాలో పెట్టివుంటే సమస్య వచ్చి ఉండేది కాదు. ఎందుకు అజెండాలో పెట్టలేదో ముందుగా కేంద్రం వివరణ ఇవ్వాలి. మొత్తంగా ఇప్పుడు తప్పెవరిదంటే..అధికార పార్టీదే అని చెప్పాలి. సమస్యపై చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే దేశ రాజధాని ఢిల్లీ ఆందోళనలతో అట్టుడుకుతోంది. సీజేపీ, కాంగ్రెస్ ధర్నాలతో హైటెన్షన్ నెలకొంది. విద్యార్థులపై లాఠిచార్జ్‌కు నిరసనగా.. ప్రధాని నివాసం దగ్గర 3 గంటలపాటు కాంగ్రెస్ మెరుపుధర్నా నిర్వహించింది. పార్లమెంటు వాయిదా తర్వాత పాదయాత్ర చేసిన కాంగ్రెస్ ఎంపీలు.. నేరుగా ప్రధాని నివాస దగ్గరకు వెళ్లి ధర్నా నిర్వహిచారు. నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని, హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి రాజీనామాకు రాహుల్ డిమాండ్ చేశారు. కాగా.. రాహుల్, ప్రియాంక సహా.. ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఆ తర్వాత రాత్రి విడుదల చేశారు. 'చలో సంసద్' మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకారులపై పోలీసుల చర్యలు, కాంగ్రెస్ ధర్నా.. తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం తొలిసారిగా స్పందించారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ విద్యార్థులను రాజకీయ సాధనంగా వాడుకుంటున్నాయని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ వివాదానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయకుండా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కాంగ్రెస్ గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ప్రధాన్ ఆరోపించారు. పార్లమెంటులో నీట్ అంశంపై సవివరంగా చర్చించడానికి ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం వెలుపల నిరసన చేపట్టారని కేంద్ర మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సమగ్ర చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం తెలియజేసినప్పటికీ, కాంగ్రెస్ ప్రజాస్వామ్య చర్చ కన్నా రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాహుల్ గాంధీకి విద్యార్థులు అవసరం లేదు.. గొడవలు సృష్టించడమే లక్ష్యమంటూ పేర్కొన్నారు.. విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. విద్యార్థులకు సమాధానాలు, సంస్కరణలు, జవాబుదారీతనం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అంటున్న ధర్మేంద్ర ప్రధాన్ ఇంతకాలం ఎందుకు స్పందించ లేదో చెప్పాలి. విపక్షంలో ఉన్నవారు ఎవ్వరైనా రాజకీయం చేస్తారు. బిజెపి కూడా అదే చేసేది. ప్రజాస్వామ్య నియమాలను, పార్లమెంటరీ సంప్రదాయాలను పాటిస్తే మంచిది. సమస్య ఏదైనా చర్చకు అవకావం రావాలి. ఎందుకంటే ఈ మధ్య కాలంలో పార్లమెంటులో సమర్థవంతంగా చర్చలు సాగడం లేదు. సమస్యలపై ప్రస్తావన జరగడం లేదు. ఇందుకు అధికార పక్షానిదే ప్రధాన బాధ్యత. విద్యార్థులు లేవనెత్తుతున్న సమస్యలపై ప్రభుత్వం చర్చించాలనుకుంటే ఎందుకు ఎజెండాలో పెట్టలేదో చెప్పాలి. ప్రజాస్వామ్యంలోప్రతిపక్ష పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంటుంది. పార్లమెంటులో చర్చలకు అవకాశం రానప్పుడు ఎవ్వరైనా వీధుల్లోనే నిరసనలు తెలుపుతారు. తాము అనుకున్నట్లుగానే పార్లమెంట్ నడవాలని పాలకపక్షం కోరుకోవడం సరికాదు. ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి, చర్చించి, పరిష్కరిస్తే మంచిది

# ఆగస్టు 27న గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి

**ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**జిల్లాల కలెక్టర్లు, జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మధు మోహన్**



గద్వాల ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర బ్యూరో)ఆగస్టు 27న జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ మధు మోహన్ అన్నారు.సోమవారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల ఎన్నికల అధికారులతో హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గ్రామ, వార్డు సభల్లో బీఎల్‌ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని, ఏఎస్ డి(ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్) జాబితాలోని ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని సూచించారు.18 సంవత్సరాలు నిండిన పౌరులు ఫారం–6తో పాటు డిక్లరేషన్ ఫారం, అవసరమైన ఆధారాలను సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు, ఇతర వివరాల్లో తప్పులు, వ్యత్యాసాలు ఉన్నట్లయితే ఫారం–8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు వివరించాలన్నారు. అర్హత లేకపోయినా జాబితాలో పేరు నమోదైన వారిని గుర్తించి, అదే నియోజకవర్గానికి చెందిన ఓటరు ఫారం–7 ద్వారా అభ్యంతరం సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మ్యాపింగ్ కాని, అనామలీస్ గా గుర్తించిన ఓటర్లందరికీ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం 7 రోజుల వ్యవధి ఉండేలా చూడాలని సూచించారు. నోటీసులు అందజేసిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని తెలిపారు. విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. గ్రామ సభలు, వార్డు సభల నిర్వహణకు సంబంధించిన వివరాలను సక్రమంగా డాక్యుమెంటేషన్ చేసి, సభల ఫొటోలను బీఎల్ఓ రిజిస్టర్‌లో భద్రపరచాలని సూచించారు.గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మధుమోహన్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 27న గ్రామ, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించామన్నారు.వీసీ అనంతరం అదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో విజయవంతం చేసేందుకు సంబంధించిన అధికారులు అందరూ త్రశుద్ధితో పనిచేయాలన్నారు. వివిధ స్థాయిల్లో పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలన్నారు. సీఎం, జిల్లా, డివిజన్, మండల స్థాయిలోనూ ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం మెరుగైన పనితీరు కనబరిచి వివిధ ర్యాంకింగ్స్ లో జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందుండేలా కృషి చేయాలని కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, ఎన్నికల విభాగం అధికారి మంజుల, వివిధ మండలాల తహసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పై వెళుతున్న సీనియర్ సివిల్ జడ్జిని సన్మానించిన అసిఫాబాద్ అడ్వొకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్,సభ్యులు.

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో గత మూడు సంవత్సరాల నుండి సిర్పూర్ జూనియర్ సివిల్ జడ్జిగా ఉల్లం అజయ్ కుమార్ పనిచేసి పదోన్నతి పై సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ అయి నిజామాబాద్ కు వెళ్తున్న సందర్భంగా సిర్పూర్ బార్ అసోసియేషన్ పిలుపుమేరకు ఈరోజు అసిఫాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు, తాటి పెల్లి సురేష్ , ముక్త సురేష్ ,హరీష్ కుడియార్ జై శ్యామ్ రాపర్తి రవీందర్, లాల్చ, రాజు రెడ్డి , చరణ్ తేజ, అరవింద్, హరీష్, అఖిల్, పూజిత, న్యాయవాదుల గుమ్మస్తా సంఘం అధ్యక్షుడు శివ చందు, జడ్జి వీడ్కోలు సమావేశంలో పాల్గొని జడ్జి శాలువాతో సన్మానించిన బాలరాముడి విగ్రహ ప్రతిమను అందించారు,,

ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ జడ్జి చాలా మృదుస్వభావి అని, ఎప్పుడు నవ్వుతుంటే వాడని, కోపం అనే మాట తెలియని వ్యక్తిని, అదేవిధంగా జడ్జ తన వృత్తి ధర్మాన్ని ఎల్లవేళలా సమయానుకూలంగా పనిచేసేవారని, వారిని పొగడడం జరిగింది. అనంతరం ఆసిఫాబాద్ జూనియర్స్ అనంతలక్ష్మి మరియు సిర్పూర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ మాకు ఇలాంటి ప్రాంతంలో పనిచేయడం ఎంత మంచి న్యాయవాదులతో పనిచేయడం చాలా ఆనందదాయకం ఎలాంటి కోర్టు నుండి మేము వెళ్ళిపోతున్నందుకు ఒక రకంగా బాధ కూడా అనిపిస్తుంది, కానీ మా వృత్తి ధర్మం మేం ట్రాన్స్ఫర్ అయినప్పుడు వెళ్లాలి అంటూ న్యాయవాదులు ఈ రకంగా ప్రేమ అభిమానులతో ఉండాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ మరియు ఆసిఫాబాద్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు...

# బీసీల సమగ్ర కులగణన చేపట్టి, జనాభా ప్రాతిపదికన న్యాయమైన రిజర్వేషన్లు కల్పించాలి

**.బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు రూపునార్ రమేష్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24. (విజన్ ఆంధ్ర) బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయమైన రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ చేస్తూ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రూపునార్ రమేష్ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రూపునార్ రమేష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణనలో బీసీల సమగ్ర కులగణనను శాస్త్రీయంగా, పారదర్శకంగా నిర్వహించి, బీసీల వాస్తవ జనాభాను కులాల వారీగా అధికారికంగా నమోదు చేయాలని కోరారు.బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర రంగాల్లో జనాభా నిష్పత్తికి అనుగుణంగా న్యాయం జరగాలంటే ముందుగా వారి ఖచ్చితమైన జనాభా గణాంకాలు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అందువల్ల కులాల వారీగా సమగ్ర జనాభా లెక్కలు సేకరించి, ఆ గణాంకాల ఆధారంగా బీసీ రిజర్వేషన్లను పెంచి, జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా కల్పించాలని డిమాండ్ చేశారు.

కులగణనలో బీసీ కుటుంబాలన్నీ తప్పనిసరిగా నమోదు అయ్యేలా ప్రత్యేక కేటగిరీ/కాలమ్ ఏర్పాటు చేసి, ఏ కుటుంబం లేదా కులం కూడా లెక్కల్లో మిగిలిపోకుండా శాస్త్రీయ విధానంలో గణన చేపట్టాలని కోరారు.

బీసీ సంక్షేమ సంఘం ప్రధాన డిమాండ్లు:

1. దేశవ్యాప్తంగా సమగ్ర బీసీ కులగణన చేపట్టాలి.
2. బీసీల కులాల వారీగా ఖచ్చితమైన జనాభా గణాంకాలను సేకరించి అధికారికంగా ప్రకటించాలి.
3. జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లను పెంచాలి.
4. విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలి
5. బీసీ కుటుంబాలన్నీ కులగణనలో నమోదు అయ్యేలా పారదర్శకమైన శాస్త్రీయ విధానాన్ని అమలు చేయాలి.
6. బీసీలకు రాజ్యాంగబద్ధంగా లభించాల్సిన హక్కులు, రిజర్వేషన్లను సమర్థవంతంగా అమలు చేయాలి.

బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి మరియు సమాన న్యాయం సాధనకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని రూపునార్ రమేష్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం లో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్,బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్న రమేష్,ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బొట్టుపల్లి జయరాం, రైతు సంఘం అధ్యక్షులు వైరాగడే మారుతీ, బీసీ యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ బొట్టుపల్లి ప్రశాంత్,మున్నూరు కాపు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇందురి తిరుపతి,నాయకులు సిరికొండ సాయి కృష్ణ, దానపల్లి శ్యామ్ రావు, శంరావ్, కుందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ కాని వారికి, అనమలిస్ జాబితాలో గల వారికి నోటీసులు త్వరగా అందించాలి

## రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24,(విజన్ ఆంధ్ర)ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లకు, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ వెంటనే చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లకు, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు నోటీసులను బూత్ స్థాయి అధికారుల ద్వారా అందించాలని తెలిపారు. నోటీసులో తేదీ, ప్రదేశం, సమయం ఉండేలా చర్యలు తీసుకోవాలని, నోటీసు వివరాలను సంబంధిత ఓటర్లకు 48 గంటల ముందే అందించాలని తెలిపారు. ఈ నెల 27వ తేదీన గ్రామ / వార్డు సభలు నిర్వహించి ఓటరు జాబితాలోని వివరాలను చదివి వినిపించాలని, బూత్ స్థాయి అధికారుల ఖాళీల భర్తీ కొరకు నివేదిక అందించాలని, ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సమావేశం నిర్వహించాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మ్యాపింగ్ కాని ఓటర్లు, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు నోటీసులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నోటీసులను బూత్ స్థాయి అధికారుల ద్వారా నిర్దిష్ట సమయంలో అందించేలా చర్యలు తీసుకుంటున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి బుధవారం డివిజన్ స్థాయిలో, గురువారం రోజున కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 27వ తేదీన ప్రతి గ్రామంలో వార్డులలో సభలు నిర్వహించి ఓటర్ల జాబితాను చదివి వినిపించేందుకు, ఫారం 6, 7, 8 దరఖాస్తుల స్వీకరణకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు రియాజ్ అలీ, సూర్యప్రకాష్ రావు, కవిత, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జల వికాస్ , గిరి వికాస్' పథకాల కింద విద్యుత్ లైన్లు వేసిన ఉపయోగం లేని విద్యుత్ లైన్లు

**అటవీశాఖ,రెవెన్యూ శాఖ అనుమతులు కల్పించి రైతులను ఆదుకోవాలని కోరిన గ్రామస్తులు.**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర)కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాగోలేటి గ్రామానికి చెందిన పోడు రైతులకు పోడు పట్టాదారులు కల్పించిన ప్రభుత్వ అధికారులు రైతులు వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్ల కోసం కలెక్టరేట్ గ్రీవెన్స్ చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంది, 20 నుంచి 24 మంది రైతులు పట్టాలు చేతపట్టుకొని కరెంట్ కోసం కలెక్టర్ కార్యాలయం కు వచ్చిన రైతులు.ఈ సందర్భంగా సేవాలాల్ సేన సభ్యులు బుక్య రవినాయక్ మాట్లాడుతూగతంలో జల వికాస్, గిరి వికాస్ పేరిట గ్రామాల రైతులకు అధికారుల అనుమతితో బోర్లు వేసుకున్న 21 నుంచి 23 మంది రైతులు, రెవెన్యూ శాఖ నుండి 'సి–ఫారాలు' తీసుకుని ఒక్కొక్కరు ₹9,000 చొప్పున డీడీలు కట్టి విద్యుత్ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు.అటవీ శాఖ (ఫారెస్ట్) అభ్యంతరాలు, మెమోల కారణంగా విద్యుత్ శాఖ అధికారులు ఆ డీడీలను రిజెక్ట్ చేశారు.2019 ' 20 లోనే 'జల వికాస్ / గిరి వికాస్' పథకాల కింద ఇక్కడ విద్యుత్ లైన్లు వేయడం జరిగిందని, ఇది పూర్తిగా ఓపెన్ ల్యాండ్ అని, కొత్తగా లైన్లు వేయాల్సిన అవసరం లేదని, వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు.ఫారెస్ట్ మరియు విద్యుత్ శాఖ అధికారులు రైతుల పక్షాన ఆలోచించి, తిరస్కరించిన విద్యుత్ కనెక్షన్లను వెంటనే మంజూరు చేయాలని 'సేవాలాల్ సేన' తరపున కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలు, పోక్సో చట్టం, సైబర్ నేరాలపై అవగాహన

**జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ప్రియదర్శిని డిగ్రీ కాలేజ్ విద్యార్థినీలకు అవగాహన --జిల్లా షీ టీమ్**



గద్వాల ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ బృందం సోమవారం గద్వాల పట్టణంలోని ప్రియదర్శిని డిగ్రీ కాలేజ్ లో విద్యార్థినీల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ సందర్భంగా షీ టీమ్ సేవలు, మహిళా రక్షణకు సంబంధించిన చట్టాలు, పోక్సో చట్టం, సైబర్ నేరాల నివారణ, వ్యక్తిగత భద్రత వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.విద్యార్థులు ఎక్కడైనా వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే షీ టీమ్ ను సంప్రదించాలని సూచించారు. మహిళల హక్కులు, లింగ సమానత్వం, పరస్పర గౌరవం, సమ్మతి యొక్క చట్టపరమైన ప్రాముఖ్యతను సులభమైన ఉదాహరణలతో వివరించారు. అనుమతి లేకుండా చేసే ఏ చర్య అయినా చట్టరీత్యా నేరమేనని స్పష్టం చేశారు.సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, ఫేక్ అకౌంట్లు, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.లైంగిక వేధింపులు, స్ట్రీట్ హరాస్మెంట్, స్టాకింగ్ వంటి ఘటనలు ఎదురైతే ఆలస్యం చేయకుండా షీ టీమ్ హెల్ప్‌లైన్ 871267012 కు సమాచారం అందించాలని కోరారు. టీనేజ్ వయస్సులో ఎదురయ్యే భావోద్వేగ సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని, అవసరమైతే షీ టీమ్ సహాయం తీసుకోవచ్చని వివరించారు.అదేవిధంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వినియోగం, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, అత్యవసర పరిస్థితుల్లో డయల్–112 సేవల ప్రాముఖ్యత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చట్టాలపై అవగాహనతో పాటు భద్రతపై విశ్వాసాన్ని పెంపొందిస్తుందని. కళాశాల ప్రిన్సిపాల్ మీనాక్షి తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్సై రాణి, షీ టీమ్ సభ్యులు కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# స్విగ్గీలో గోద్రేజ్ యమ్మీస్ ఫ్రోజన్ స్నాక్స్

హైదరాబాద్, ఆగస్ట్ 24 (విజన్ ఆంధ్ర) : వర్షాకాలంలో రోజువారీ స్నాకింగ్‌ను సులభతరం చేసేందుకు గోద్రేజ్ యమ్మీస్ తన పాపులర్ ఫ్రోజన్ స్నాక్స్‌ను స్విగ్గీలో రూ.100 లోపు ధరలకు అందిస్తున్నట్లు గోద్రేజ్ యమ్మీస్ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ వర్క్ ఫ్రమ్ హోమ్ బ్రేక్స్, ఆఫీస్ స్నాకింగ్, సాయంత్రం చాయ్ టైమ్, మూవీ టైమ్ వంటి సందర్భాల్లో వీటిని నిమిషాల్లోనే తయారు చేసుకోవచ్చని తెలిపారు. గోద్రేజ్ యమ్మీస్ 'ఎస్.టీ.టీ.ఎం రిపోర్ట్ 2.0' ప్రకారం, 72 శాతం మంది భారతీయులు తమ ఫ్రోజన్ స్నాక్స్ ఎంపికలు మూడ్‌పై ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. స్విగ్గీలో నూడుల్స్, సూప్స్, పాస్తా వంటి ఇతర స్నాక్స్ కూడా రూ.100 లోపు లభిస్తున్నాయని తెలిపారు.

# హైదరాబాద్‌లో 'స్వాద్ కా సఫర్' గ్రాండ్ ఫినాలే




హైదరాబాద్, ఆగస్ట్ 24 (విజన్ ఆంధ్ర): ప్రముఖ కన్స్యూమర్‌వేర్ బ్రాండ్ బోరోసిల్, మెట్రో హోల్‌సేల్ భాగస్వామ్యంతో నిర్వహించిన 'స్వాద్ కా సఫర్' గ్రాండ్ ఫినాలే సోమవారం మెట్రో హోల్ సేల్ లో జరిగింది. లైవ్ కుకింగ్ పోటీలో హోం చెఫ్‌లు, ఆహార ప్రియులు పాల్గొనగా, ప్రముఖ చెఫ్ హర్పాల్ సింగ్ సోఖీ జడ్జిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చెఫ్ హర్పాల్ సింగ్ సోఖీ, బోరోసిల్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ బర్నాలి శంకర్ ప్రసంగించారు. ఎంపికైన ముగ్గురు ఫైనలిస్టులు చెఫ్ హర్పాల్ సమక్షంలో వంటకాలను సిద్ధం చేయగా, ఆయన వంటకాలను రుచి చూసి సూచనలు అందించారు. అనంతరం సి.వనమాల వర్ధన్‌ను 'స్వాద్ కా సఫర్' విజేతగా ప్రకటించి సత్కరించారు.

# స్నాతకోత్సవంలో ఉద్యోగులకు డిగ్రీలు




హైదరాబాద్, ఆగస్ట్ 24 (విజన్ ఆంధ్ర) : బిట్స్ పిలానీ వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్స్(డబ్ల్యూ.ఐ.ఎల్.పీ) ఆధ్వర్యంలో జరిగిన 2026 స్నాతకోత్సవంలో రికార్డు స్థాయిలో 15,153 మంది ఉద్యోగులకు 30 ప్రత్యేక విభాగాల్లో డిగ్రీలు అందుకున్నట్లు బిట్స్ పిలానీ ఛాన్సలర్ డాక్టర్ కుమార్ మంగళం బిర్లా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ క్యాంపస్ లో జరిగిన ఈ కార్యక్రమాన్ని డిక్సన్ టెక్నాలజీస్ వైస్ చైర్మన్, ఎండీ అతుల్ బి.లాల్, బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ ప్రొ.వి.రామ్‌గోపాల్ రావు, ఆఫ్-క్యాంపస్ ప్రోగ్రామ్స్ అండ్ ఇండస్ట్రీ ఎంగేజ్‌మెంట్ డైరెక్టర్ ఇన్ చార్జ్ ప్రొ.ఎస్.గురు నారాయణన్ తదితరులు పాల్గొని నిర్వహించినట్లు చెప్పారు. విద్య, ఉపాధి మధ్య ఉన్న విభజన తొలగి, ఉద్యోగంతో పాటు నిరంతర విద్య కొనసాగాలని అన్నారు

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## -అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు ఆదేశం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు-24(విజన్ ఆంధ్ర)ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వాటిని పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన ఏ.అయిఫాతిమా తాము 30 ఏళ్లుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిపై పీడీ హౌసింగ్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాలకుర్తి మండలం ఎలుకలపల్లి గేట్ గ్రామానికి చెందిన ధర్మపురి శిరీష తాను ఏఎన్ఎం కోర్సు పూర్తి చేశానని, కాంట్రాక్టు లేదా ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉపాధి కల్పించాలని కోరారు. ఈ విషయంపై సంబంధిత అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన బర్ల బాపు సర్వే నంబర్ 119లోని 2 ఎకరాల 25 గుంటల వ్యవసాయ భూమికి పట్టా మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై ముత్తారం తహసీల్దార్‌కు రాస్తూ విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సూచించారు. పెద్దపల్లి మండలం బందారికుంట గ్రామానికి చెందిన నేరెళ్ల లత వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరగా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి రాస్తూ నూతన అర్హతల ప్రకారం పెన్షన్ మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ బి.ప్రకాష్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఆగస్టు 24సిద్దిపేట జిల్లా హుస్నాబాదు నియోజకవర్గం కోహెడ మండలం గుండారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన "పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ వద్ద ప్రజల సమక్షంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.18 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. నక్క తనూజా - విజయ్ కుమార్‌ల నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. లిగుండారెడ్డిపల్లి ప్రగతి నివేదికలిప్రజా పాలనప్రభుత్వంలో గ్రామంలో 16 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, రెండో దశలో మరిన్ని ఇళ్లు మంజూరు కానున్నాయి. 170 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామనిఅధికారులు తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 456 మందిలబ్ధిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సబ్సిడీని 455 మంది లబ్ధిదారులకు అందిస్తున్నారు. గ్రామంలో రూ.22.50 లక్షలతో సీసీ రోడ్లు పూర్తి చేయగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.10 లక్షలతో ప్రహరీ గోడ నిర్మించారు. రైతులకు రూ.2.80 కోట్ల రైతు రుణమాఫీ జరిగింది. రైతు బీమా కింద 9 మంది రైతు కుటుంబాలకు రూ.45 లక్షలువిడుదలయ్యాయి. 9 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందించడంతో పాటు రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి. అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలుగ్రామ సర్పంచ్ పిల్లి బాబు ప్రజల తరఫున తాగునీరు, ఓపెన్ జిమ్, ఆర్టీసీ బస్సు, ఐకేపీ భవనం, కోతుల సమస్య, ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్లు, వంతెన నిర్మాణం, విద్యుత్ పోల్స్



మార్పు, సాగునీరు, కమ్యూనిటీ హాళ్లు, బీటీ రోడ్డు, భూ సమస్యల తదితర అంశాలను మంత్రిదృష్టికితీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామానికి ఇప్పటికే అడగగానే రూ.15 లక్షలతో సీసీ రోడ్లు మంజూరు చేశామని, మరో రూ.40 లక్షలతో గ్రామంలో సంపూర్ణంగా సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు, సర్పంచ్ ప్రస్తావించిన సమస్యలకు ప్రాధాన్యత క్రమంలో వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. గౌరవెల్లి ప్రాజెక్టుతో త్వరలో సాగునీరుగౌరవెల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని, భూసేకరణకు సంబంధించిన నిధులు విడుదలయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. త్వరలోనే ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బస్వాపూర్ బద్దిపడగ మీదుగా గుండారెడ్డిపల్లికి సాగునీరు,రంగనాయకసాగర్ నీటి సమస్యల పరిష్కారానికి సంబంధిత మంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాగునీటి కోసం డెడికేటెడ్ లైన్ ఏర్పాటు కానుందని చెప్పారు. రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగు చేయాలిఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని మంత్రి సూచించారు. ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. జలసిరి పథకం కింద ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలునిర్మించుకోవాలని, గ్రామాల్లో నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో స్టీల్ బ్యాంకులనువినియోగించాలనిసూచించారు. అర్హులు పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలిఈ నెల 31వ తేదీ వరకు పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, బోదకాలు, తలసేమియా, హెచ్‌ఐవీ బాధితులు తదితర అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులకుపెద్దపీటతంగలపల్లి నుంచి బద్దిపడగ వరకు రూ.6.50 కోట్లతో రోడ్డు మంజూరు అయిందని, మరో రూ.1.50 కోట్లతో తంగలపల్లి మీదుగా రోడ్డు పనులు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. పక్కనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని చెప్పారు. ఎస్ ఐ ఆర్లో ఎన్యూమరేషన్‌కు సంబంధించిన ఓట్ల విషయంలో అర్హులైన వారికి నోటీసులు ఇచ్చి, వారు కోరిన ఫారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. గుండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజా పాలన లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారుఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, సర్పంచ్ పిల్లి బాబు, జిల్లా, మండల అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన అంటే నిర్వచనం ప్రశ్నించ గొంతుకలని బావించుకొని గృహ నిర్బందాలు చేసుడు సరైందేన పొన్నం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర)వేంకటేశ్వరపల్లి గ్రామంలో పల్లెపల్లెకు పొన్నం అన్న కార్యక్రమం ఈరోజున ఉంటే బిజెపి నాయకులు తాజమాజి ఉపసర్పంచ్ హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి గారిని గృహ నిర్బంధం చేయించడం ఏమిటి?బిప్రజా సమస్యలను తెలుసుకొనేందుకు పల్లెపల్లెకు పొన్నం అన్న వస్తున్నట్లు ఒకవైపు ప్రచారాలు సాగిస్తూ ప్రతిపక్షాలు నిలదిస్తారని గృహ నిర్బంధాలు చేయించడం సబబేనా మంత్రికోహెడ మండల ప్రజలకు జవాబు చెప్పాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశంప్రశ్నించారుబిపల్లెపల్లెకు వచ్చినప్పుడు ప్రజా సమస్యలపై ఏ పార్టీ లో పనిచేసేవారైన ప్రజలుగా అడుగుతే సమాధానం చెప్పవలసిన గౌరవ స్థానిక ఎమ్మెల్యే మంత్రిగారైన పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నగారు ఇలా పోలీస్ వ్యవస్థతో ఆగ్రామమాజీఉపసర్పంచ్ హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి గారిని గృహ నిర్బంధాలు చేపించడం ఎలా సమర్దిస్తారో ప్రజలకు



జవాబు చెప్పాలని భారతీయ జనతా పార్టీ పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నామని అన్నారుబిబిఇలాంటి చర్యలు మంచిది కాదని పల్లెపల్లెకు పొన్నం అన్న పోగ్రాం ప్రజా శ్రేయస్సుకు ఉపయోగంగా ఉండాలి కానీ ఇలాంటి గృహ నిర్బంధాలు కాదని అన్నారు

# వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలి

## రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24,(విజన్ ఆంధ్ర)వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర మంత్రి ఛాంబర్ నుండి పి.సి.సి.ఎఫ్. తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు జిల్లా అటవీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 2026-27 సీజన్ లో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలకు కేటాయించిన లక్ష్యాల ప్రకారం మొక్కలు నాటే కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేసి సంరక్షించాలని, బృహత్ పల్లె వనాలలో మొక్కలు పెంచాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్,




జిల్లా అటవీ అధికారి బాలమణితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన 47 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని అధికారుల సమన్వయంతో త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, రహదారికి ఇరువైపులా, చెరువుగట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల ఆభరణలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24,(విజన్ ఆంధ్ర)ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. జిల్లాలోని సిర్పూర్ - టి మండల కేంద్రానికి చెందిన షకీల్ హుస్సేన్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో క్యాటరింగ్ సప్లై చేసిన దానికి సంబంధించిన బిల్లుల చెల్లింపు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం దూరాతండా గ్రామ ప్రజలు తమ గ్రామ ఆశా కార్యకర్తను తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం గోనేటి గ్రామానికి చెందిన రైతులు తమ ఆర్.ఓ.ఎఫ్.ఆర్. భూములలో బోర్లు వేశారని, విద్యుత్ సరఫరా అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్మం డలం బాబాపూర్ గ్రామానికి చెందిన మసాడె అరుణ్ తన కుమారుడికి గురుకుల విద్యాలయంలో సీటు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దహేగాం మండలం కమ్మరపల్లి గ్రామానికి చెందిన జరుపుల సురేష్ తన తండ్రి పేరిట గల భూమిని తన పేరిట విరాసత్ మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పెంచికలపేట మండలం గుండెపల్లి గ్రామానికి చెందిన తలండి ముత్తుబాయి తాము సాగు చేస్తున్న ప్రభుత్వం భూమికి తమ పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## లబ్ధిదారునికి ట్రైసైకిల్‌ను అందజేసిన జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్



గద్వాల ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర బ్యూరో)ప్రజావాణిలో అందిన ఆర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావుతో కలిసి ప్రజల నుంచి మొత్తం 66 ఆర్జీలను స్వీకరించారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజావాణి ఆర్జీలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు మండల స్థాయిలో ప్రజావాణి ఆర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, మండల అధికారుల నుంచి ప్రతి వారం ఆర్జీల పరిష్కారంపై నివేదికలు తీసుకుని సమీక్షించాలని ఆదేశించారు. ఆర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాకు సంబంధించిన సెన్సస్ నివేదికలను సంబంధిత శాఖలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పక్కాగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఒక లబ్ధిదారునికి అదనపు కలెక్టర్ ట్రైసైకిల్‌ను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటి కలెక్టర్లు రాజ్ కుమార్,మనోజ్ కుమార్ రెడ్డి, ఏ.ఓ మంజుల, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలి

## 200 మందికి పైగా ఆయిల్‌పామ్ రైతులతో జిల్లా స్థాయి సమావేశం. పొల్నేని రాజేశ్వర్‌రావు

భూపాలపల్లి జిల్లా 24 ఆగస్ట్ (విజన్ ఆంధ్ర) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ రైతుల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని జిల్లా ఆయిల్‌పామ్ రైతుల సంక్షేమ సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పొల్నేని రాజేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. మహదేవపూర్ మండలం అంబటిపల్లిలో సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రైతుల సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి 200 మందికి పైగా రైతులు హాజరయ్యారు. ఆతిథ్య రైతు లింగంపల్లి శ్రీనివాసరావుకు చెందిన 40 ఎకరాల ఆయిల్‌పామ్ తోటలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయిల్‌పామ్ సాగులో రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలు, ఎరువుల కొరత, పంట సంరక్షణ, గెలల కోత, రవాణా, యంత్ర పరికరాల లభ్యత, ఆధునిక సాగు పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాలపై చర్చించారు. రైతులకు అవసరమైన యంత్రాలు, ఎరువులు, పంట సంరక్షణ ఉత్పత్తులు, నీటిపారుదల సాంకేతికతను అందించే సంస్థలను రైతులకు చేరువ చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పొల్నేని రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ రైతుల సమస్యలను సమిష్టిగా పరిష్కరించేందుకు సంఘాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మండలం, గ్రామంలోని ఆయిల్‌పామ్ రైతులను సంఘంతో అనుసంధానం చేసి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రైతుల ఐక్యతే బలమని, అందరూ ఒకే వేదికపైకి వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల స్థాయి కమిటీలు లేని ప్రాంతాల్లో రైతులతో సమన్వయం చేసుకుని కమిటీలను ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రైతుల నుంచి వచ్చిన సూచనల ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు జిల్లా కమిటీ వెల్లడించింది. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నల్ల సుదర్శన్‌రెడ్డి, పినపాక రాజారెడ్డి, పాల్వంచి రవీందర్, ఎర్రబెల్లి రవీందర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎంబాడి అనిల్‌కుమార్, కార్యదర్శులు చిలకాని గోవర్ధన్, ఒడ్డాల తిరుపతి, నందికొండ పాపిరెడ్డి, బూనా మురళి, కంకణాల జనార్ధన్, కోశాధికారి గోలి కృష్ణారెడ్డి, మహిళా కార్యదర్శి బీరవోలు నిర్మలాదేవి, మీడియా, ప్రజా సంబంధాల ప్రతినిధి పొల్నేని వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. సమావేశాన్ని విజయవంతం చేసిన రైతులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల ప్రతినిధులు, ఆతిథ్య రైతు లింగంపల్లి శ్రీనివాసరావుకు సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణికి 65 ఫిర్యాదులు



కామారెడ్డి బ్యూరో ఆగస్ట్ 24(విజన్ఆంధ్ర) ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 65 ఫిర్యాదులు అందాయి.ప్రజలు తమ సమస్యలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులకు వాటిని పంపించి నిబంధనల ప్రకారం పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, అర్హత ఉన్న సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, భూ సంబంధిత సమస్యలు తదితర అంశాలపై అవసరమైన సహకారం అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి, సీఈఓ చందర్, డిఆర్ఓ పాండు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బూమ్‌బాక్స్ సీజన్ 4 ఫినాలే

హైదరాబాద్, ఆగస్ట్ 24 (విజన్ ఆంధ్ర) : సీగ్రామ్స్ రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ సీజన్ 4 ఫినాలే ఘనంగా జరిగిందని పెర్నోడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ దేబశ్రీ దాస్‌గుప్తా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ హిప్‌హాప్ స్టార్ ఫ్రెంచ్ మొంటానా, గాయకులు ఎల్.వి.రేవంత్, నిఖితా గాంధీ, డీజే సాహిల్ గులాటి, గేమింగ్ కంటెంట్ క్రియేటర్ పాయల్ ధరే ప్రత్యేక ప్రదర్శనలతో అలరించారని తెలిపారు. పాయల్ ధరే లైవ్ గేమింగ్ ఫేస్‌ఆఫ్‌తో కార్యక్రమాన్ని ప్రారంభించగా, డీజే సాహిల్ గులాటి, నిఖితా గాంధీ, ఎల్.వి.రేవంత్ సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయని తెలిపారు. దేశంలో తొలిసారిగా ఫ్రెంచ్ మొంటానా ప్రదర్శన ఇచ్చారని తెలిపారు. సంగీతం, హిప్‌హాప్, గేమింగ్, కళ, సంస్కృతిని మేళవించిన నాలుగు నగరాల పర్యటనకు హైదరాబాద్ ఫినాలేతో ముగింపు పలికిందన్నారు. రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ 'జనరేషన్ లార్జ్' స్ఫూర్తిని ప్రతిబింబించే సాంస్కృతిక వేదికగా ఎదిగిందన్నారు.

# 22`A, భూ భారతి భూముల విషయంలో బ్రోకర్లను నమ్మి మోసపోవద్దు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 24, (విజన్ ఆంధ్ర) : రంగారెడ్డి జిల్లాలో 22–ఏ జాబితాలో ఉన్న భూములు, భూ భారతి రికార్డులకు సంబంధించిన భూముల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి సూచించారు.కొంతమంది మధ్యవర్తులు, బ్రోకర్లు భూముల రికార్డులను సరిచేస్తామని, 22–ఏ జాబితా నుంచి భూములను తొలగిస్తామని, భూ భారతి ద్వారా భూమిపై హక్కులు కల్పిస్తామని చెబుతూ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందుతోందన్నారు. ఇలాంటి వ్యక్తుల మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆయన స్పష్టం చేశారు.భూమిని కొనుగోలు చేసే ముందు లేదా భూమికి సంబంధించిన ఏదైనా లావాదేవీ నిర్వహించే ముందు సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి సర్వే నంబర్, భూమి స్థితి, 22–ఏ జాబితాలోని వివరాలు, భూ భారతి రికార్డులు, ఇతర చట్టపరమైన అంశాలను అధికారికంగా నిర్ధారించుకోవాలని సూచించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేయిస్తామని చెప్పే మధ్యవర్తులు, బ్రోకర్లను నమ్మి ఎలాంటి డబ్బులు చెల్లించవద్దని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. భూములకు సంబంధించిన సమస్యలు లేదా అనుమానాలు ఉన్నట్లయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయం లేదా అధికారిక రెవెన్యూ కార్యాలయాలను సంప్రదించి వివరాలు, స్పష్టత పొందాలని




సూచించారు.ప్రజలు భూములకు సంబంధించిన వ్యవహారాల్లో అధికారిక విధానాలను మాత్రమే అనుసరించాలని, మధ్యవర్తులు లేదా బ్రోకర్ల ద్వారా జరిగే అనధికారిక లావాదేవీలకు దూరంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి కోరారు.

## ప్రజాదివాస్‌లో బాధితుల వినతులను స్వీకరించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి



భూపాలపల్లి జిల్లా: 24 ఆగస్టు ( విజన్ ఆంధ్ర) భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 15 ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు.భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, ఇతర పోలీస్ సంబంధిత అంశాలపై వచ్చిన ప్రతి వినతిని ఎస్పీ ఓర్పుగా విని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్పీ గారు పేర్కొన్నారు.

# నిబంధనల మేరకే లే అవుట్లకు అనుమతులు జారీ

### జిల్లా కలెక్టర్ ప్రియాంక

నారాయణపేట, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ నిబంధనలను అనుసరించి లే అవుట్లకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రియాంక స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా లే అవుట్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లే అవుట్ల అనుమతుల జారీ విష యంలో అధికారులు అన్ని నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించి, పూర్తి స్థాయి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కమిటీ పరిశీ లనకు వచ్చిన జిల్లాలోని వివిధ ప్రాంతాలకు సంబం ధించిన 6 లే అవుట్ దర ఖాస్తులపై సంబంధిత శాఖల అధికారుల క్లియ రెన్స్ వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు.కమిటీ పరిశీలన అనంత రం 3 లే అవుట్లకు అను మతులు మంజూరు చేయ గా, మరో 3 లే అవుట్ల దర ఖాస్తులనుతిరస్కరించిందిలే అవుట్ అనుమతుల జారీ ప్రక్రియలో ఆన్‌లైన్ విధానం తీసుకురావడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం ప్రక్రియను సులభతరం చేయడం, సమయాన్ని తగ్గించడం, అనవసరమైన భౌతిక సమావేశాలను



నివారించడమేనని కలెక్టర్ తెలిపారు.ఆన్‌లైన్‌లో పరి శీలన పూర్తయిన తర్వాత కూడా ప్రతి దరఖాస్తుకు మళ్లీ భౌతిక సమావేశం నిర్వహిస్తే ప్రక్రియ రెట్టింపు అవుతుందని పేర్కొన్నారు. ఆన్‌లైన్ వెరిఫికేషన్ సమ యంలో ఏదైనా అధికారి లేదా కమిటీ సభ్యుడు అభ్యంతరం వ్యక్తం చేస్తే, ఆ అభ్యంతరాన్ని సిస్టమ్‌లోనే నమోదు చేసే విధానం ఉండాలని సూచించారు.అభ్యంతరం నమోదైన సందర్భంలో సంబంధిత ఫైల్‌ను తదుపరి స్థాయికి ఆటోమేటిక్‌గా పంపించేలా ప్రక్రియనురూపొందించవచ్చని తెలిపారు. అన్ని శాఖ ల అధికారులు ఆమోదించి న దరఖాస్తులకు మళ్లీ ప్రత్యేకంగా భౌతిక సమావేశం నిర్వహించా ల్సిన అవసరం లేకుండా, ఆన్‌లైన్‌లోనే తదుపరి ప్రక్రియకు ఫైల్‌ను పంపించే విధానం అమలు చేస్తే సమయం, శ్రమ రెండూ ఆదా అవుతాయని స్పష్టం చేశారు.ఏదైనా అంశంపై అభ్యంతరం ఉన్న దర ఖాస్తులను మాత్రమే భౌతిక సమావేశానికి తీసుకువచ్చి చర్చించి నిర్ణయం తీసుకునే విధానం మరింత సమర్థవం తంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇకపై ప్రతి లే అవుట్‌లోనూ రహదారుల ఇరువైపులా మొక్కలు నాటే నిబంధనను ఖచ్చితం గా అమలు చేయాలని కలె క్టర్ సంబంధిత అధికారుల ను ఆదేశించారు. పర్యావర ణ పరిరక్షణకు, లే అవుట్ల లో పచ్చదనం పెంపొందిం చేందుకు ఈ నిబంధనను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావే శంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను, పంచాయతీరాజ్ ఈఈ అశోక్, నీటిపారుదల శాఖ ఈఈ సాల్మన్, ఆర్అండ్‌బీ ఈఈ వెంకట రమణయ్య, డీటీసీపీఓ కిరణ్, కోస్గి, మక్తల్, మద్దూరు టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబి సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు

## పోలీస్ సంఘం ఎన్ని కలు పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట ,ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరె న్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీస్ అధికారుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించి మిలాద్ ఉన్ నబి బందోబస్తు ఏర్పాట్లు, పోలీస్ సంఘం ఎన్నికలు, లాంగ్ పెండింగ్ కేసులపై సమీక్షించారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూబుధవారం జరిగే మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా జిల్లా పరిధిలో ముందస్తు శాంతి మత పెద్దలు, ఇతర శాఖ అధికా రులతో సమావేశాలు ఏర్పాటు చేసి శాంతియు తంగా పండుగ జరుపుకునే విధంగా చూడాలని అలాగే జెండాలు కట్టే సమయంలో మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని జెండాలను ఏర్పాటు చేసు కునేలా చూడాలని ఎలాం టి ఘర్షణలకు తావు లేకుం డా చూడాలని, మిలాద్ ఉన్ నబీ ర్యాలీలకు ముం దస్తు పర్మిషన్ తీసుకునేలా చూడాలని, ప్రార్థన మంది రాల వద్ద ప్రటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, ర్యాలీ నిర్వహించి ప్రధాన మార్గాన సీసీ కెమెరాల నిఘా ఉ ంచా లని, డ్రోన్ కెమెరాలు, వీడి యోగ్రఫీతో రికార్డు చేయాల ని, ప్రధాన చౌరస్తాల వద్ద పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయాలని, ర్యాలీ నలువై పులా బందోబస్తు ఉండాలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించా రు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ పోలీసు ల ప్రధాన బాధ్యత అని ప్రతి అధికారి సిబ్బంది సమన్వయంతో పనిచేసి పండుగ ప్రశాంతంగా




నిర్వహించేలా కృషి చేయా లని ఎస్పీ సూచించారు.జిల్లా పరిధిలో మంగళవా రం జరిగే పోలీస్ సంఘం ఎన్నికలు పార దర్శకంగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారి డి డి ఆర్ బి డీఎస్పీ మహేష్, అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, సీఐ లకు ఆదేశించారు. పోలీసు సంఘం ఎన్నికలు సర్కిల్ పోలీస్ స్టేషన్లో సర్కిల్ వారిగా నిర్వహించా లని మిగతా విభాగాలకు హెడ్ క్వాటర్స్, జిల్లా కాన్ఫ రెన్స్ హాల్లో ఎన్నికలు నిర్వ హించాలని, ఎన్నికలు సీసీ కెమెరా నిఘాలో నిర్వహిం చాలని ఎస్పీ ఆదేశించారు. ఎన్నికల రోజు అందరూ యూనిఫాంలోనే గుర్తింపు కార్డ్ తో రావాలని, బయట డ్యూటీలో ఉన్న పోలీసు లకు వాట్సాప్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కోవాలని సూచించారు. ఉదయం 8:00 గంటల నుండి 2:00 గంటల వరకు ఎన్నికలను నిర్వహించి అనంతరం బ్యాలెట్ బాక్స్ లు ఎస్పీ కార్యాలయంలోనీ కౌంటింగ్ కేంద్రం వద్ద కౌంటిం గ్ నిర్వహించి ఫలితాలు వెల్లడించాలని సూచించా రు.డిజిపి ఆఫ్ ఇయర్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్ కు అధికారులు అందరూ తగిన రిపోర్ట్స్ తో సన్నద్ధం కావాలని తెలిపారు. అలా గే జిల్లాలో లాంగ్ పెండింగ్ కేసులను, ప్రాపర్టీ దొంగత నం కేసులు, డీజీపీ ఆఫ్ ఇయర్లీ క్రైమ్ రివ్యూ సమా వేశానికి అధికారులు అందరూ తమ పరిధిలోని నేరాలు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు తదితర అంశాలపై సమగ్ర నివేదికలతో సన్నద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.జిల్లాలోని లాంగ్ పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించా లని సూచించారు. అలాగే ప్రాపర్టీ దొంగతనం కేసుల్లో నేరస్తులను గుర్తించి, దొంగి లించిన ఆస్తులను రికవరీ చేయడానికి ప్రత్యేక చర్య లు చేపట్టాలని ఆదేశించా రు.సి డి టి విలు, సాంకేతిక ఆధారాలను సమర్థవంతం గా వినియోగిస్తూ నేరాల నియంత్రణకు పటిష్ట చర్య లు చేపట్టాలని, పోలీస్ అధికారులు తమ పరిధి లోని కేసులపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎస్పీ సూచించారు.ఈ సమావే శంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ మహేష్, సీఐ లు శివ శంకర్, రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు సతీష్ రెడ్డి, నరేష్, విజయ్ కుమార్, రాజు, రమేష్, నవీద్, అశోక్ బాబు, గాయత్రి, రేవతి తది తరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



సూర్యాపేట ఆగస్టు 24:(విజన్ ఆంధ్ర)చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని ప్రముఖ వ్యాపారవేత్త, లయన్స్ ఐ హాస్పిటల్ అధ్యక్షుడు మీలా మహదేవ్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ మారుతి విద్యానికేతన్ పాఠశాలలో వాసవి క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.వాసవి క్లబ్ హైదరాబాద్ అధ్యక్షుడు అల్లాడి హరీష్ కుమార్, జనరల్ సెక్రటరీ కూన వెంకటేష్ రాజ్, కోశాధికారి కొండూరు సృజన కుమార్, కన్వీనర్ కుర్ర రఘువీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మీలా మహదేవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో పుస్తకాలు, క్రీడా సామగ్రిని పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో రాచర్ల కమలాకర్, అనంతుల కృపాకర్, అనంతుల దయాకర్, తోట శ్యాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు, తాగునీటి పనులకు శంకుస్థాపన

సూర్యాపేట ఆగస్టు 24:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 34వ, 2వ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. 34వ వార్డులో ఎంపీ గ్రాంట్ నిధులతో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు, 2వ వార్డులోని ఎస్సీ కాలనీలో తాగునీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రహదారులు, తాగునీరు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా పూర్తి చేస్తామని అన్నారు. ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ కౌన్సిలర్ తన్వీర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, కొండపల్లి దిలీప్ రెడ్డి, ఎలిమినేటి అభినయ్ తదితరులు పాల్గొన్నారు.



## వార్డుల అభివృద్ధిపై కాంగ్రెస్ దృష్టి



సూర్యాపేట ఆగస్టు 24:(విజన్ ఆంధ్ర)వార్డుల అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 29వ వార్డులో స్థానిక కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రహదారులు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 24,(విజన్ ఆంధ్ర)ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి. రాములు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం కుందారం గ్రామానికి చెందిన ఝాన్సీ స్వయం సహాయక సంఘం సభ్యులు తమ సంఘంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మహమ్మద్ మక్బూల్ పెద్ద మనుషుల సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారం తనకు రావలసిన వాటాను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతినగర్ వాసులు తమ కాలనీలో రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన కొండగొర్ల చంద్రశేఖర్ తమకు కన్నేపల్లి మండలం పోలంపల్లి శివారులో గల భూమి ఆన్ లైన్ లో ఇతరుల పేరిట నమోదు అయిందని, ఈ పొరపాటున సవరించి తమ పేరిట మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్సెట్టిపేట మండలం ఊత్కూర్ కు చెందిన తనుగుల సందీప్ కుమార్ తాను, తన భార్య దివ్యాంగులమని, నిరుపేదలమని, తమకు జీవనోపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని భగత్ సింగ్ నగర్ టు చెందిన ఎం.ప్రభావతి తనకు కొంత స్థలం ఉందని ఇందిరమ్మ ఇల్లు



ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వేమనపల్లి మండలం ముల్కలపేట గ్రామానికి చెందిన తగరం పరంజ్యోతి తమ భూమి నిషేధిత జాబితాలో చూపుతోందని, సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం నంబాల గ్రామానికి చెందిన శనిగారపు బాపు తమ ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయిందని, భూమి కాగితాలు, ఖరీదైన వస్తువులు, మంచాలు, బట్టలు పూర్తిగా కాలిపోయాయని, తమ కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల గురుకుల పాఠశాల లో 5 నుంచి 9 తరగతి వరకు సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సెలింగ్




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర)2026-27 విద్యా సంవత్సరంనకు గాను హనుమకొండ జిల్లా పరిధిలోగల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల (టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఎన్ జెసి) బాలకలు-గురుకుల పాఠశాలలో 5 నుండి 9 తరగతుల ఖాళీలు భర్తీకి స్పాట్ అడ్మిషన్లు. ఖాళీలను కమ్యూనిటీ ,క్యాస్ట్, నిబంధనల ప్రకారం భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని హన్మకొండ డి సి ఓ సుధాకృష్ణ తెలిపారు. అర్హత కలిగిన బాలికలు ఈనెల 27 తేదీన ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మడికొండలోని బాలికల గురుకుల పాఠశాలకు హాజరై దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తరుపరి 2.00 నుండి 4.30 గంటల వరకు అర్హత కలిగిన బాలికలకు స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా సీట్లు కేటాయింపబడును.

# పోలీస్ సిబ్బంది స్వీయ నియంత్రణ, ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలి

### క్రమశిక్షణతో కూడిన శిక్షణ తీసుకున్నాం, సమాజంలో సాధారణ పౌరులకు ఆదర్శంగా ఉండాలి

### బెట్టింగ్ సంస్కృతికి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సిబ్బందికి పిలుపు

### సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ

సూర్యాపేట ఆగస్టు 24:(విజన్ ఆంధ్ర)సమాజ భద్రత, పౌరుల భద్రతలో పోలీసు సిబ్బంది నిరంతరం కృషి చేస్తూ పోలీసు సేవలు అందించాలి. అప్పులు చేయడం, భద్రత లేని వ్యాపారాలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయి, పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనం, స్వీయ నియంత్రణ అలవర్చుకోవాలి, ముఖ్యంగా చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు సిబ్బందితో ఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సిబ్బందికి పలు




కీలకమైన ఆర్థిక పరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు హాజరై సిబ్బందికి క్రమశిక్షణతో కూడిన ఆర్థిక నిర్వహణ అంశాల గురించి సుదీర్ఘంగా వివరించారు. సమావేశంలో ఎస్పీ నరసింహ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. సమాజంలో పోలీస్ యూనిఫాంకు ఎంతో గౌరవం ఉంది. కఠినమైన శిక్షణ పొందిన పోలీసులు ఇతరులతో పోలిస్తే భిన్నంగా, సమాజానికి ఆదర్శంగా నిలవాలి. అధిక లాభాల ఆశతో ఎలాంటి భద్రత లేని పథకాలు, అనాధికారిక సంస్థల్లో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు. బెట్టింగ్‌లు, సోషల్ మీడియా వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. అనవసర విలాసాల కోసం అప్పులు చేసి ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దు. సిబ్బంది ఎల్లప్పుడూ దీర్ఘకాలిక ప్రయోజనాల వైపు, తమ కుటుంబ ఆర్థిక భద్రత వైపు ఆలోచన చేయాలి, పిల్లలను ఉన్నత చదువులు చదివించాలి. నిరంతరం ఒత్తిడితో కూడిన విధుల్లో ఉండే పోలీసులు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. చట్టాన్ని రక్షించాల్సిన పోలీసు సిబ్బంది ఎలాంటి తప్పులు, నేరాలకు పాల్పడకూడదు, సిబ్బందికి వ్యక్తిగత లేదా వృత్తిపరమైన సమస్యలు ఏవైనా ఉంటే నిర్భయంగా ఉన్నతాధికారులకు చెప్పుకుని పరిష్కరించుకోవాలి. ఈ సంక్షేమ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డీఎస్పీ రవి, అడ్మిన్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నారాయణరాజు, ప్రవీణ్ కుమార్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్యాపేట రీజినల్ చీఫ్ మేనేజర్ అరుంధతి, ఫైనాన్సియల్ అసిస్టెంట్ మేనేజర్ రామిరెడ్డి, జిల్లాలోని పలువురు ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# 22ఏ నిషేధిత జాబితాతో ప్రజల రెక్కల కష్టం దోపిడీ

## జాబితా నుంచి భూములను తొలగించకపోతే అసెంబ్లీని స్తంభింపజేస్తాం

### అవసరమైతే వేలాది మంది బాధితులతో సచివాలయాన్ని ముట్టడిస్తాం

### మాజీ మంత్రి హరీశ్‌రావు

### బోడుప్పల్‌లో 22ఏ బాధితులకు బీఆర్ఎస్ బాసట

మేడ్చల్ /బోడుప్పల్,ఆగస్టు 23(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): అధికారమిచ్చిన ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వం.. లేని సమస్యలను సృష్టించి సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆరోపించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు రెక్కల కష్టం, రూపాయి రూపాయి కూడబెట్టి, బ్యాంకుల్లో అప్పులు తెచ్చి నిర్మించుకున్న ఇళ్లు, కొనుగోలు చేసిన స్థలాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన 'రాబందుల కన్ను' పడిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పక్కా రిజిస్ట్రేషన్లు ఉన్న ఆస్తులను అకారణంగా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని బోడుప్పల్ సర్కిల్ పరిధిలో తిరుమల మిడోస్, లక్ష్మీగణపతి, హేమానగర్ తదితర కాలనీలకు చెందిన ఇళ్లు, స్థలాలను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంపై బాధితులకు బాసటగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బహిరంగ సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో త్యాగాలు చేసి నిర్మించుకున్న ఇళ్లను 22ఏ జాబితాలో



చేర్చడం వల్ల వారి జీవితాలు అస్తవ్యస్తమవుతున్నాయని హరీశ్‌రావు అన్నారు. బిడ్డల ఉన్నత చదువుల కోసం విదేశాలకు పంపించేందుకు ఇంటిని తనఖా పెట్టి రుణం తీసుకోవాలని ప్రయత్నించిన స్వప్న అనే మహిళకు 22ఏ జాబితా కారణంగా బ్యాంకు రుణం నిరాకరించిందని తెలిపారు. బిడ్డల పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో సొంత ఆస్తిని వినియోగించుకోలేని పరిస్థితి కల్పించారని విమర్శించారు. ఎప్పుడో రద్దయిన అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని మళ్లీ తెరపైకి తెచ్చి పక్కా పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం వెనుక వసూళ్ల దందా ఉందని హరీశ్‌రావు ఆరోపించారు. రాత్రికి రాత్రే ఇళ్లను యూఎల్‌సీ పరిధిలో ఉన్నాయంటూ నిషేధిత జాబితాలో చేర్చడం వెనుక కమీషన్ల వ్యవహారం ఉందని ఆరోపించారు. కొందరు దళారులు ఇంటి యజమానుల వద్దకు వెళ్లి కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం చేసిన తప్పుకు సామాన్య ప్రజలు అధికారుల కార్యాలయాల చుట్టూ ఎందుకు తిరగాలని ఆయన ప్రశ్నించారు. నిషేధిత జాబితాలో చేర్చిన ఆస్తులను బాధితుల నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకోకుండానే ప్రభుత్వం స్వయంగా పరిశీలించి తొలగించాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఉద్దేశించి.. తప్పు జరిగితే కేవలం క్షమాపణలు చెప్పి తప్పించుకోవడం కాకుండా, బాధితుల సమస్యను పూర్తిగా పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. తెలంగాణవ్యాప్తంగా సుమారు 40 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చారని హరీశ్‌రావు ఆరోపించారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సరూర్‌నగర్ వంటి ప్రాంతాల్లోని భూములు, ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితిపైనా ప్రశ్నలు లేవనెత్తారు. అమీన్పూర్ పోలీస్‌స్టేషన్ సైతం నిషేధిత జాబితాలో ఉన్నట్లు పేర్కొంటూ ప్రభుత్వ చర్యల తీరుపై విమర్శలు చేశారు. 22ఏ నిషేధిత జాబితా నుంచి అర్హత ఉన్న భూములను తక్షణమే తొలగించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే అసెంబ్లీ సమావేశాలను స్తంభింపజేస్తామని హెచ్చరించారు. అవసరమైతే వేలాది మంది 22ఏ బాధితులతో సచివాలయాన్ని ముట్టడించి ప్రభుత్వ చర్యలను ఎండగడతామని స్పష్టం చేశారు. అనంతరం మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుభిక్షంగా ఉన్న తెలంగాణ సర్వనాశనమైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కన్నీళ్లు తప్ప నీళ్లు లేవని అన్నారు. బోడుప్పల్ పెద్దకంచెలోని సుమారు 360 ఎకరాల దళితుల భూముల అభివృద్ధికి ఆటంకాలు కల్పిస్తున్నారని ఆరోపించారు. బంజారాహిల్స్‌తో పోటీ పడే స్థాయికి ఎదుగుతున్న బోడుప్పల్ అభివృద్ధిని కుట్రపూరితంగా అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ఎర్రోళ్ల శ్రీనివాస్, మన్నె క్రిశాంక్,బోడుప్పల్ నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి,ప్రధాన కర్యదర్శి మీసాల కృష్ణ,నాయకులు చక్రపాణిగౌడ్, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబి కమిటీ సభ్యులతో కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం సమావేశం

### శాంతియుతంగా పండుగ జరుపుకోవాలి



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో)24 బిఆగస్ట్.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా నగరంలోని మర్కజీ మిలాద్ కమిటీ, సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ, మదరసా అన్వార్ ఉల్ ఉలూమ్ కమిటీల పెద్దలతో పోలీసు కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీసు కమిషనర్ మాట్లాడుతూ, మిలాద్ ఉన్ నబి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కమిటీ సభ్యులను కోరారు. పండుగలకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా చివరి రోజు జరిగే జులూస్ శాంతియుతంగా జరగాలని ఆయన సూచించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా సాధారణ షరతులతో కూడిన అనుమతి ఇస్తున్నామని పేర్కొన్నారు. శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కమిటీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి , తిరుమల్ గౌడ్ మరియు మిలాద్ ఉన్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు

### మండల స్థాయి ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి

### ప్రజావాణి దరఖాస్తులు 68

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ఆగస్టు 24:(విజన్ ఆంధ్ర)ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను



తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రతి అధికారి తమ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్షించారు. మండల స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 25 నుండి జరుగు వనమహోత్సవం సందర్భంగా సంబంధిత జిల్లా అధికారులందరూ సామూహిక వనమహోత్సవంలో పాల్గొని వారికి నిర్దేశించిన టార్గెట్ పూర్తి చేయాలని, జిల్లా, మండల ప్రభుత్వ కార్యాలయాలలో ఆగస్టు 31 కల్లా టీ ఫైబర్ ఇంటర్నెట్ కనెక్షన్ తీసుకోవాలని అధికారులను ఆదేశించారుసోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 43 దరఖాస్తులు, ఇరిగేషన్ 4, మున్సిపాలిటీ 4, డి డబ్ల్యు ఓ 3, మిగిలిన 14 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 68 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, సిపిఓ కిషన్, డీఎస్ఓ మోహన్ బాబు, డిపిఓ యాదగిరి, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

## ఆగస్టు 27న పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ,వార్డు సభలు నిర్వహించాలి


- -ఓటరు జాబితాపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- -మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేయాలి
- -నోటీసు, విచారణ వివరాలు యాప్‌లో నమోదు చేయాలి
- -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి



పెద్దపల్లిజిల్లా ప్రతినిది ఆగస్టు-24(విజన్ ఆంధ్ర)ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై సోమవారం కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పలు సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ భవనాల్లో, పట్టణాల్లో పోలింగ్ కేంద్రాల్లో సభలు నిర్వహించాలని, బీఎల్ఓలు, చునావ్ పాఠశాల సభ్యులు పాల్గొనేలా చూడాలని తెలిపారు. సభల్లో ఫారం-6, 7, 8 అందుబాటులో ఉంచి, డ్రాఫ్ట్ ఓటరు జాబితాను చదివి వినిపించాలన్నారు. 01.10.2026 నాటికి 18 ఏళ్లు నిండే అర్హులకు ఓటరుగా నమోదు, తప్పుల సవరణ, అనర్హులపై అభ్యంతరాల ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లకు నోటీసులు జారీ చేసి, విచారణకు కనీసం 7 రోజుల వ్యవధి ఉండేలా చూడాలని, నోటీసులు, విచారణ వివరాలు, ఆధారాలను బీఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో సుమారు 10 వేల నోటీసుల జనరేషన్ పెండింగ్‌లో ఉందని, ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 27న సభలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించినట్లు చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఓటరుకు హక్కు కల్పించేలా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో గంగయ్య,ఈ సెక్షన్ సూపర్డెంట్ విజయ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఎవనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు కీమ్య నాయక్ (స్థానిక సంస్థలు), వినోద్ కుమార్ (రెవెన్యూ)లతో కలిసి ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఎఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి, ఆ సమాచారాన్ని దరఖాస్తుదారునికి తెలియజేయడంతో పాటు ఆన్‌లైన్‌లో పొందుపరచాలి. అర్జీ తమ శాఖ పరిధిలోకి రాకపోతే, సమయం వృథా చేయకుండా సంబంధిత శాఖకు లేఖ ద్వారా పంపించాలి. నియమావళి ప్రకారం పరిష్కరించలేని అంశాలు ఉంటే ఉన్నతాధికారులకు పంపాలి లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కరించలేకపోతున్నామో దరఖాస్తుదారునికి తెలియజేయాలి తప్ప, దరఖాస్తులను వద్దే పెండింగ్‌లో ఉంచుకోకూడదు. ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి ప్రజావాణి ద్వారా వచ్చి పెండింగ్‌లో ఉన్న అర్జీల పరిష్కారానికి సైతం అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. సోమవారం నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజావాణి కార్యక్రమానికి 28 దరఖాస్తులు రాగా, ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 3 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఎఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ చేయూత పింఛన్లు

### చెక్‌డ్యామ్ నిర్మాణానికి కృషి చేస్తా.

### గతంలో సేకరించిన భూములపై చర్చించి నిర్ణయం

### ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్


కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) 22 ఆగస్ట్ ఓగులాపూర్ గ్రామంలో సోమవారం 'పల్లె పల్లెకు పొన్నం "పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమం నిర్వహించారు చిగురుమామిడి మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేయూత అందిస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చెక్‌డ్యామ్ నిర్మాణానికి కృషి చేస్తామని, గతంలో తోటపల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం సేకరించిన భూముల అంశంపై రైతులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో సోమవారం 'పల్లె పల్లెకు పొన్నం అన్న "పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం తోటపల్లి రిజర్వాయర్ నిర్మాణం పేరుతో సేకరించిన భూములకు సంబంధించిన అంశాన్ని రైతులతో కలిసి చర్చించి పరిష్కార దిశగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన



అవసరం లేదని, ముంపునకు గురైన భూముల్లో పండించిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, బోదకాలు బాధితులు సహా పింఛన్లకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్‌ఫామ్ సాగుపై దృష్టి.రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్‌ఫామ్ సాగుపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. దీర్ఘకాలికంగా రైతులకు ఆదాయం అందించే పంటల వైపు మళ్లాలని, ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ అవసరాల మేరకు చెక్‌డ్యామ్ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమం అనంతరం గ్రామైక్య సంఘం భవనంలో మంత్రి మొక్కలు నాటారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లను పంపిణీ చేశారు.

## బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీసుల లక్ష్యం

### జిల్లా ఎస్పీ సునిత రెడ్డి



ఎవనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర)బాధితులకు చట్టపరిధిలో త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆమె స్వయంగా ఫిర్యాదులు స్వీకరించారు.ఎఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజావాణికి వచ్చిన ప్రతి ఫిర్యాదునూ క్షుణ్ణంగా పరిశీలించి, దర్యాప్తులో జాప్యం లేకుండా బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా అధికారులు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఎప్రజావాణిలో బాధితుల నుంచి 12 అర్జీలు వచ్చినట్లు ఎస్పీ వెల్లడించారు.

# ప్రజా సమస్యల కోసమే ప్రజావాణి

మాగనూర్, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) ప్రజా సమస్యల కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. సోమవారం మాగనూర్ మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమానికి మూడు ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో 1 రెవెన్యూ శాఖ,2 ఎక్స్చేంజ్ శాఖ,3 ఇరిగేషన్ శాఖ కు సంబంధించిన దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించినట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖ అధికారులు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.అంతేకాకుండా ప్రజల సమస్యల కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని చేపడుతుందని ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో అబ్దుల్ రహిమాన్ పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో)24 ఆగస్ట్ .ప్రజావాణి దరఖాన్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీఆర్ఓ స్వామి, ఇతర ఉన్నత అధికారులతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 193 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా నగరపాలికకు 58, గృహ నిర్మాణ శాఖకు 42 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సీఎం క్యాంపు కార్యాలయం, సీఎస్ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఎప్పటికప్పుడు లాగిన్ లో పరిష్కరించిన దరఖాస్తులను అప్డేట్ చేయాలన్నారు. మేజర్ ఇబ్బందులు ఎదురైతే ఉన్నతాధికారులను సంప్రదించి దరఖాస్తులను పరిష్కరించాలని పేర్కొన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తి, ప్రతి ఇంటికి ఒక మొక్క అందించేలా విస్తృతంగా వన మహోత్సవ కార్యక్రమాలు చేపట్టాలి

### అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 24, ( విజన్ ఆంధ్ర ) : ప్రతి వ్యక్తి ప్రతి ఇంటికి ఒక మొక్క అందించేలా అటవీశాఖ అధికారులు కార్యాచరణను చేపట్టాలని అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పర్యావరణ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 56.46 శాతం మొక్కల పెంపకం పూర్తయిందని ఈ నెల 25న నిర్వహించనున్న ప్రత్యేక వన మహోత్సవ కార్యక్రమం ద్వారా నిర్దేశిత లక్ష్యానికి అదనంగా కనీసం 10 శాతం మేర మొక్కలు నాటేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం అమలు పై సోమవారం అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి జిల్లా వారీగా మొక్కలు నాటే లక్ష్యాలఇప్పటి వరకు సాధించిన పురోగతిని సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 23వ తేదీ నాటికి రంగారెడ్డి జిల్లాలో 78.540 లక్షల మొక్కలు నాటే లక్ష్యానికి గాను 45.287 లక్షల మొక్కలు నాటి 57.66 శాతం సాధన నమోదైనట్లు సమీక్షలో వెల్లడైంది. రాష్ట్రవ్యాప్తంగా 1606.286 లక్షల మొక్కల లక్ష్యానికి గాను 906.853 లక్షల మొక్కలు నాటి 56.46శాతం సాధన నమోదైంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 25న నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించి, ఒక్క వ్యక్తికి ఒక మొక్క ఒక్క ఇంటికి ఒక మొక్క అనే విధంగా ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఎన్‌సీసీ విద్యార్థులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, పరిశ్రమల ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వీఐపీలు, రైతులు, యువత, సామాజిక సంస్థలు, మీడియా ప్రతినిధుల ను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. దేవాలయాల్లో ప్రత్యేకంగా మొక్కలు నాటాలిదేవాలయాలకు ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన వృక్ష జాతులను గుర్తించి, ఆయా చెట్ల మొక్కలను సేకరించి దేవాలయ ప్రాంగణాల్లో నాటాలని మంత్రి సూచించారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు సంప్రదాయంగా ప్రాధాన్యత కలిగిన వృక్ష జాతులను సంరక్షించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆరోగ్యకరమైన, నాణ్యమైన మొక్కల పంపిణీఅన్ని నర్సరీల్లో తగినంత మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలకు ఆరోగ్యకరమైన, నాణ్యమైన మొక్కలను మాత్రమే పంపిణీ చేసి నాటించాలని అధికారులను ఆదేశించారు. మొక్కల సేకరణ, రవాణా, గుంతల ఏర్పాటు, నాటడం, అనంతరం నీటి వసతి కల్పించడం వంటి అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో అర్బన్ ఫారెస్టులకు ప్రాధాన్యతపట్టణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు అర్బన్ ఫారెస్టుల ఏర్పాటును ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. మున్సిపాలిటీల పరిధిలో ప్రజల భాగస్వామ్యంతో పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టి పట్టణాల్లో పచ్చదనాన్ని మరింత పెంచాలని ఆదేశించారు. చెరువుల పరిసరాల్లో తాటి మొక్కల పెంపకంతాటి మొక్కలను చెరువుల పరిసర ప్రాంతాల్లో, అలాగే గౌడ సమాజానికి చెందిన భూముల్లో నాటేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక దృష్టిఈ సీజన్‌లో తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో మొక్కల పెంపకంతో పాటు భూగర్భ జలాల పెంపుపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. నీటి సంరక్షణకు అనువైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ నీటి నిల్వ మరియు భూగర్భ జలాల పెంపునకు అవసరమైన గుంతలు, ఇతర చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ నెల 25న నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, మొక్కల సేకరణ, రవాణా, గుంతల ఏర్పాటు, మొక్కలు నాటడం, నీటి సదుపాయం తదితర ఏర్పాట్లను పూర్తిచేసి కార్యక్రమాన్ని పెద్దఎత్తున విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కే. కిరణ్మయి, జిల్లా అటవీ అధికారి శివ ఆశిష్ సింగ్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, డి. ఈ.ఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి సుజాత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సూర్యాపేట ప్రజల చిరకాల వాంఛ రైల్వే లైన్ సాధించి తీరుతాం

### రైల్వే సాధన సమితి చేసే పోరాటానికి జర్నలిస్టుల పూర్తి మద్దతు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న జర్నలిస్టులు




సూర్యాపేట ఆగస్టు 24:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట ప్రజలకు చిరకాల వాంఛ అయిన రైల్వే లైన్ ను సాధించుకునేందుకు బుల్లెట్ సాధన సమితి అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడం దారుణమని మాజీ ఎమ్మెల్యేలు గుమ్మడి నరసయ్య, సంకినేని వెంకటేశ్వర్ రావు, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం రైతు బజార్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ రహదారి 65కు సమాంతర బుల్లెట్ ట్రైన్ సాధన కోసం బుల్లెట్ సాధన సమితి అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11వ రోజు రిలే నిరాహార దీక్షలు నాయకులు దీక్షలో కూర్చోవడంతో వారికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న జర్నలిస్ట్ జేఏసీ నాయకులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జే వీరయ్య, మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రానికి రైల్వే లైన్ వస్తే ఈ ప్రాంతమంతా సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. మొదటగా సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ జరిగినప్పటికీ దాన్ని పక్కదారి పట్టించి రాజకీయాలు చేశారని ఆరోపించారు. రైల్వే లైన్ ఉన్న వైపే మరో రైల్వే లైను వేయడంలో అర్థం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి మొదట కేటాయించినట్లుగా సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ అలాట్మెంట్ జరగాలన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన కోసం రైల్వే సాధన సమితి అఖిలపక్షాల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతి పోరాటానికి తమ వంతు మద్దతు ఉంటుందన్నారు. ఈ దీక్షలో జర్నలిస్ట్ జేఏసీ నాయకులు గుండా శ్రీనివాస్ గుప్తా, చల్లా చంద్రశేఖర్, అయితగాని రాంబాబు, గుణగంటి సురేష్, నాయని శ్రీనివాస్ రావు, బుక్క రాంబాబు, మల్లికార్జున్, సుంకర బోయిన వెంకటయ్య, ఫణీంద్ర నారాయణ, ఊట్కూరి రవీందర్, కొడిదల రాజబాబు, కందుకూరి యాదగిరీ, ధనియాకుల వెంకటేశ్వర్లు, రవి, శ్రీనివాస్ , మామిడి శంకర్ తదితరులు దీక్షలో కూర్చున్నారు. వీరికి మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, మండాది డేవిడ్ కుమార్, పోలబోయిన కిరణ్, రాపర్తి శ్రీనివాస్, నేరెళ్ల మధు,నాగయ్య తదితరులు సంఘీభావం తెలిపారు.

## చిరుతపులి చర్మం, గోర్ల అక్రమ విక్రయానికి యత్నం.. నలుగురు అరెస్ట్




కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 25(విజన్ ఆంధ్ర)చిరుతపులి చర్మం, గోర్లను అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను బూర్గంపహాడ్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఒక చిరుతపులి చర్మం, 17 గోర్లు, ఒక చిన్న బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు బూర్గంపహాడ్ ఎస్సై ఈ. నాగబిక్షం, టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం తాళ్లగొమ్మూరు గ్రామంలోని అనిల్ కుమార్ ఇంటి వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద ఉన్న చిన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా చిరుతపులి చర్మం, గోర్లు బయటపడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణలో నిందితులు గత ఏడాది వేసవిలో చింతూరు మండలం గమ్మలకోట గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో గుంతలో పడిపోయి బయటకు రాలేని పరిస్థితిలో ఉన్న చిరుతపులిని రాళ్లు, కర్రలతో కొట్టి, భాణాలు విసిరి చంపినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం దాని చర్మం, గోర్లను తొలగించి, చర్మాన్ని ఎండబెట్టి, గోర్లను భద్రపరిచినట్లు పేర్కొన్నారు. చిరుతపులి చర్మం, గోర్లను విక్రయించి డబ్బు సంపాదించేందుకు ప్రయత్నించిన నిందితులు.. సారపాకకు చెందిన చల్లా అనిల్ కుమార్‌ను సంప్రదించినట్లు పోలీసులు తెలిపారు. కొనుగోలుదారులను పరిచయం చేసి విక్రయానికి సహకరిస్తానని అనిల్ కుమార్ చెప్పడంతో కుంజ భద్రయ్య, కుంజా గంగరాజు, మడవి కన్నయ్య కలిసి చర్మం, గోర్లను బ్యాగ్‌లో పెట్టుకుని తాళ్లగొమ్మూరులోని అనిల్ కుమార్ ఇంటికి తీసుకువచ్చినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. విక్రయానికి ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు వారిని పట్టుకున్నట్లు ఎస్పీ వివరించారు. అరెస్టయిన నిందితులు: చల్లా అనిల్ కుమార్ (తాళ్లగొమ్మూరు, సారపాక), కుంజ భద్రయ్య, కుంజా గంగరాజు, మడవి కన్నయ్య (గమ్మలకోట, చింతూరు మండలం)లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఒక ఎండిన చిరుతపులి చర్మం, 17 చిరుతపులి గోర్లు, చర్మం గోర్లను తరలించేందుకు ఉపయోగించిన ఒక చిన్న బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, టాస్క్‌ఫోర్స్ సీఐ రమాకాంత్, ఎస్సైలు నాగబిక్షం, ప్రవీణ్, సుమన్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### – అదనపు కలెక్టర్లు సంగీత, పాండు



సంగారెడ్డి బ్యూరో , ఆగస్టు :24( విజన్ ఆంధ్ర )ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదు, వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు సంగీత, పాండు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్లు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా మొత్తం 57 ఫిర్యాదులు, వినతులు అందాయి. వీటిలో కలెక్టరేట్‌లో 37, సంగారెడ్డి డివిజన్‌లో 13, జహీరాబాద్ డివిజన్‌లో 3, నారాయణఖేడ్ డివిజన్‌లో 4 ఫిర్యాదులు, వినతులు అందాయి. అందోల్ డివిజన్‌లో ఎలాంటి ఫిర్యాదులు, వినతులు అందలేదు. ప్రజావాణిలో అందిన వినతుల్లో ప్రధానంగా రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి, పోలీస్, ఈఈపీఆర్, మున్సిపల్, ఇంటర్మీడియట్, ఎంప్లాయ్‌మెంట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి దరఖాస్తు పరిష్కారానికి తీసుకున్న చర్యలను సంబంధిత రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 53 ఫిర్యాదులు అందాయి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 24, ( విజన్ ఆంధ్ర ):సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 53 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 26, ఇతర శాఖలు 27, మొత్తం 53 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# పచ్చదనం పెంచాలి




సూర్యాపేట ఆగస్టు 24:(విజన్ ఆంధ్ర)ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవంలో భాగంగా ఈ నెల 25 నుండి సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈనెల 25 నుండి సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి నాటిన ప్రతి మొక్క బతికేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వనమహోత్సవం పై జిల్లా కలెక్టర్లు,అటవీ ,దేవాదాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని , మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలోని నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కలను వార్డులు , గ్రామాల వారీగా నాటేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. ఒక్కొక్క మండలంలో 10 వేల మొక్కలకు తక్కువ కాకుండా నాటించాలని, అన్ని మండలాలలో 150 మందికి తక్కువ కాకుండా లేబర్ మొబిలైజేషన్ చేయాలని ఆశ్రమ పాఠశాలలు, ఇన్స్టిట్యూషన్స్, అటవీ ప్రాంతంలో మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించడం అత్యంత ముఖ్యమని, నాటిన ప్రతి మొక్క బతికేలా అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అన్నారు. అంతకుముందు రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున మొక్కలు నాటేందుకు ఉన్న అనుకూల పరిస్థితులను సద్వినియోగం చేసుకోవాలని,ఇందులో భాగంగా వనమహోత్సవం కింద ఈనెల 25 నుండి ప్రారంభం కానున్న మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టి సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని, వన మహోత్సవం ద్వారా అటవీ కవరేజీని మరింత పెంచేలా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని, మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను , మహిళా సంఘాలు, మున్సిపల్ చైర్మన్లు తదితరులను కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని చెప్పారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేసి టీజీ ఫారెస్ట్ పోర్టల్‌లో వివరాలను అప్‌లోడ్ చేయాలని , పట్టణ ప్రాంతాల్లో అటవీ విస్తీర్ణం తక్కువగా ఉన్నందున అక్కడ ఎక్కువగా మొక్కలు నాటాలని, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో విస్తృతంగా పచ్చదనం పెంచాలని ,ప్రతి ఇంటికి రెండు మొక్కలు అందించేలా చర్యలు చేపట్టడంతో పాటు, దేవాలయాల్లో ప్రత్యేకమైన మొక్కలు నాటాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక జిల్లా అటవీ శాఖ అధికారి దామోదరరెడ్డి, జిల్లా పరిషత్ సి ఇ ఓ శిరీష, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య , సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

## ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

### ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ వేణుగోపాల్



కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 25(విజన్ ఆంధ్ర) ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, డీఆర్ఓ పద్మావతితో కలిసి ఆయన ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, గృహాలు, ఉపాధి, విద్యుత్, మౌలిక వసతులు తదితర అంశాలపై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కీలక వేదికగా నిలుస్తోందన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. వినతుల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇతర సమస్యలను సంబంధిత శాఖలకు పంపించి వాటి పరిష్కార స్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి ప్రజలకు సత్వర సేవలు అందించాలని సూచించారు. జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలోని ఎంపీడీఓ కార్యాలయాల్లోనూ ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఆధార పత్రాలతో వినతులు సమర్పిస్తే పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన 99 దరఖాస్తులను వెంటనేపరిష్కరించాలి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 24 ఆగస్టు (విజన్ ఆంధ్ర)ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులనుసత్వరంగాపరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సోమవారం సమీకృతజిల్లాకార్యాల యసముదాయంలోనిసమావేశమందిరంలోనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధప్రాంతాల నుండి తమ సమస్యల వినతులను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి జిల్లాకలెక్టర్స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకుసూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 90 దరఖాస్తులుతీసుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, ఎస్ డి సి సుదర్శన్ రెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పోయిన ఫోన్ ను రికవరీ చేసిన ఎస్సై గురు స్వామి

అయిజ అగస్ట్ 24( విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఉప్పల గ్రామానికి చెందిన ఒక వ్యక్తి గత ఏడాది సెప్టెంబర్ నెలలో తన మొబైల్ పోయినదిగా అయిజ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెశారు. అట్టి ఫిర్యాదుపై నిఘా పెట్టిన పోలీసు వారు మొబైల్ రికవరీ చేసి సోమవారం మొబైల్ పోగొట్టుకున్న బాధితునికి అయిజ ఎస్సై గురు స్వామి చేతుల మీదుగా అందజేశారు. బాధితుడు సంతోషిస్తూ అయిజ పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు..

## పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్య, పర్యావరణ సమస్యలను పరిష్కరించాలి

### ప్రజావాణి అధికారులకు వినతి పత్రం అందజేసిన --భీమ్ ఆర్మీ




అయిజ ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపల్ కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్య, పర్యావరణ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అయిజ మండల ప్రజావాణి కార్యక్రమంలో భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్ నగర్ ఇంచార్జి మాచర్ల ప్రకాష్ ఆధ్వర్యంలో భీమ్ ఆర్మీ శ్రేణులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని నిషేధించాలని, రోడ్ల వెంట ఉన్న కంపచెట్లను తొలగించాలని, రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విషవాయువులు విడుదల చేసే చెట్లను తొలగించాలని అధికారులను కోరారు. అదేవిధంగా రోడ్డు పక్కన పేరుకుపోయిన మాంసం వ్యర్థాల కంటైనర్‌ను తొలగించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ప్రదేశంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని భీమ్ ఆర్మీ నాయకులు కోరారు.

# 10 వేల ఎకరాలకు సాగునీరు అందించాలి

### తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ కు వినత పత్రాన్ని అందజేసిన --ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఉట్కూర్-1, ఉట్కూర్-2, క్యాతూర్-1, క్యాతూర్-2 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు చెందిన 8 ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురయ్యాయని అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు తెలిపారు. అలాగే దుండగులు ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి తీగలు, ఆయిల్ ఎత్తుకెళ్లడంతో పంప్ హౌస్‌లు పనిచేయకుండా పోయాయని సోమవారం హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ కు ఎమ్మెల్యే విజయుడు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకృష్ణానదిలో నీరు ఉన్నప్పటికీ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సుమారు 10 వేల ఎకరాలకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో నష్టపోయిన చోట వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడానికి అత్యవసరంగా నిధులు మంజూరు చేయాలని కోరుతూ నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్‌కు ఎమ్మెల్యే వినతిపత్రం అందజేసి, తక్షణమే స్పందించి సాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే పెండింగ్ పనులను పూర్తి చేయాలని దీంతో పాటు 99-- 100వ ప్యాకేజీల కింద పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. చిన్నంపల్లె రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టుకు, ఫీడర్ కెనాల్స్‌కు సాగునీరు సజావుగా అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

## విత్తన సేల్స్ యాప్‌లో రైతుల వివరాల నమోదు తప్పనిసరి
## రూ.500 బోనస్ పొందేందుకు రైతులు నమోదు పూర్తి చేయాలి

### సెప్టెంబర్ 10లోగా నమోదు పూర్తి చేయాలి
### జిల్లా వ్యవసాయ అధికారి ఎమ్.వీరప్ప

గద్వాల ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లాలో ఏడు సన్న రకాల వరి విత్తనాలను కొనుగోలు చేసిన రైతుల వివరాలను సంబంధిత విత్తన డీలర్లు తప్పనిసరిగా విత్తన సేల్స్ యాప్‌లో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎమ్.వీరప్ప సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు కూడా తమ బాధ్యతగా తాము విత్తనాలు కొనుగోలు చేసిన సంబంధిత డీలర్‌ను సంప్రదించి, తమ వివరాలను విత్తన సేల్స్ యాప్‌లో ఖచ్చితంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. యాప్‌లో వివరాలు నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం అందించే రూ.500 బోనస్ అందుతుందని తెలిపారు. కావున ఏడు సన్న రకాల వరి విత్తనాలను కొనుగోలు చేసిన రైతులందరూ ఎలాంటి ఆలస్యం చేయకుండా సంబంధిత విత్తన డీలర్‌ను సంప్రదించి తమ వివరాలను యాప్‌లో నమోదు చేయించుకోవాలని కోరారు. అదేవిధంగా, డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయకుండా సొంత విత్తనాన్ని వినియోగించిన రైతులు తమ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి సొంత విత్తన వినియోగానికి సంబంధించిన డిక్లరేషన్ సమర్పించాలని సూచించారు. విత్తన సేల్స్ యాప్‌లో రైతుల వివరాల నమోదు కోసం చివరి తెది సెప్టెంబర్ 10, 2026 తెలిపారు. రైతులందరూ గడువులోగా తమ వివరాలను నమోదు చేసుకొని ప్రభుత్వం అందించే రూ.500 బోనస్‌ను పొందాలని సూచించారు.

## జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను సందర్శించిన

### టి జి సాక్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జయలక్ష్మి



గద్వాల ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర బ్యూరో)నాకో ఎన్ ఎ సి పి ఫెసిలిటీస్ లో భాగంగా నిర్దేశించిన మొబిలైజేషన్ ఎయిడ్స్ సురక్షలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంలో ఉన్నటువంటి పురోగతిని సమీక్షించడానికి సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ నందు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జయలక్ష్మి వివిధ విభాగాలను సందర్శించారు మూడు పారామీటర్లలో 1వ 95 ,2వ 95 రెండింటిని ఇదివరకే జోగులాంబ గద్వాల జిల్లా(సాక్ష్యం కేటగిరి) సాధించిందని మిగిలినటువంటి థర్డ్ 99 పురోగతిని మెరుగుపరిచే విధంగా కీలక సూచనలు వివిధ శాఖల సిబ్బందికి సూచించారు. అదేవిధంగా జిల్లాను నిర్దేశించిన సురక్షిత విభాగానికి వచ్చే నెల రోజులలోపు తీసుకెళ్లాలని, అందుకు సంబంధించిన పారామీటర్లను వివరిస్తూ సిబ్బందికి తగు కీలక దిశ నిర్దేశం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రమేష్, ఐ సి టి సి పి పి టి సి టి ఎస్ ఆర్ సి కౌన్సిలర్లు, ఎల్‌ఈఎస్సి స్టాఫ్ నర్స్, హోప్ ఎన్జీవో సిబ్బంది, సిఎస్సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్పీ రాజేష్ చంద్ర ను మర్యాదపూర్వకంగా కలిసిన కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారుల నూతన సంఘం



కామారెడ్డి బ్యూరో ఆగస్ట్ 24(విజన్ఆంధ్ర) కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్రనుమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కే. రంజిత్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు బి. సంతోష్ కుమార్, పి.ఎన్. సాయి ప్రసన్న, సెక్రటరీ తులా శ్రీధర్, జాయింట్ సెక్రటరీ కే. మధుకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్. శ్రీనివాస్, ట్రెజరర్ ఎస్. సాయిలు తదితర కార్యవర్గ సభ్యులు ఎస్పీని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ అధికారుల సంక్షేమం, సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం సమష్టిగా పనిచేస్తూ, పోలీస్ శాఖలో ఐక్యతను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

# పీఎండీడీకేవై అమలుతో వ్యవసాయ ఉత్పాదకత పెంపు

## పంటల వైవిధ్యీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



గద్వాల ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర బ్యూరో)పీఎండీడీకేవై అమలుతో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఉత్పాదకత పెంపు లక్ష్యంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. హైదరాబాద్ నుంచి పీఎండీడీకేవై (ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన) అమలులో భాగంగా ఎంపికైన జిల్లాల పనితీరు, సూచికల వారీగా పురోగతి, జాతీయ ర్యాంకులు, డేటా నమోదు, లక్ష్యాల ధ్రువీకరణ, చేపట్టాల్సిన కార్యాచరణపై సోమవారం హైదరాబాద్ నుంచి వ్యవసాయ, సహకార శాఖల కార్యదర్శి సురేంద్ర మోహన్ సంబంధిత జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జోగులాంబ గద్వాల, జనగామ, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో పీఎండీడీకేవై అమలును సమీక్షిస్తూ, త్వరలో నిర్వహించనున్న గౌరవ ముఖ్య కార్యదర్శి సమీక్షకు అన్ని జిల్లాలు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం పీఎండీడీకేవై జాతీయ ర్యాంకింగ్స్‌లో జోగులాంబ గద్వాల జిల్లా 27వ స్థానంలో, నాగర్‌కర్నూల్ 58వ, జనగామ 65వ, నారాయణపేట 68వ స్థానాల్లో ఉన్నట్లు సమావేశంలో వెల్లడించారు. ర్యాంకులు నెలనెలా మారే అవకాశం ఉన్నందున కేవలం ర్యాంకుపైనే ఆధారపడకుండా సూచికల వారీగా పని తీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి జిల్లా ప్రధానంగా సాగు చేస్తున్న మూడు పంటలను గుర్తించి, వాటి ప్రస్తుత ఉత్పాదకత, లక్ష్య ఉత్పాదకత, దిగుబడి అంతరం, నాణ్యమైన విత్తనాల లభ్యత, మెరుగైన వంగడాల వినియోగం, నీటి నిర్వహణ, యాంత్రీకరణ, రైతులకు శిక్షణ వంటి అంశాలతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకుని సాంకేతికంగా పటిష్టమైన పంటలవారీ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సాగునీటి వసతుల విషయంలో ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులు, సృష్టించిన సాగునీటి సామర్థ్యం, వినియోగం, పెండింగ్ పనులు, మైక్రో ఇరిగేషన్, డ్రిప్, స్ప్రింక్లర్ అవసరాలు, అదనపు నిధుల అవసరాలను గుర్తించి ప్రతిపాదనలు సమర్పించాలని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న గౌరవ ముఖ్య కార్యదర్శి సమీక్షకు నాలుగు జిల్లాల అధికారులు జిల్లా ప్రొఫైల్, ప్రస్తుత, గత ర్యాంకులు, సూచికల వారీగా లక్ష్యాల సాధన, ఆర్థిక వివరాలు, లోపాలు, తక్షణ, మధ్యకాలిక, దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. నిర్దేశిత 73 సూచికలను వ్యక్తిగతంగా సమీక్షించి, బలహీనంగా ఉన్న సూచికలను గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పీఎండీడీకేవై అమలులో సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, రాష్ట్రస్థాయిలోని 11 శాఖల అధికారులను భవిష్యత్ సమీక్షల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రస్తుతం నాలుగు జిల్లాల్లో ముందంజలో ఉన్నందున తన ఉత్తమ విధానాలను ఇతర జిల్లాలతో పంచుకోవాలని, జనగామ, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాలు సూచికల వారీగా తమ లోపాలను గుర్తించి లక్ష్యిత దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సమావేశంలో సూచించారు. గద్వాల ఐడిఓసి నుంచి అదనపు కలెక్టర్ నర్సింగరావు సంబంధిత అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అనంతరం జిల్లా అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ కలుపు మొక్కల నిర్మూలనకు సమష్టి కృషి

### స్థానిక జీవవైవిధ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

విదేశీ ఆక్రమణ కలుపు మొక్కల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర బ్యూరో): విదేశీ ఆక్రమణ కలుపు మొక్కల వ్యాప్తిని అరికట్టి, వాటిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. స్థానిక జీవవైవిధ్యాన్ని పరిరక్షించేందుకు విదేశీ మొక్కల జాతుల నియంత్రణ ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. విదేశీ కలుపు మొక్కల గుర్తింపు, నిర్మూలనపై ఈకో ఫాన్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విదేశీ ఆక్రమణ మొక్కల నిర్మూలన ఉద్యమానికి ప్రతీకగా రూపొందించిన ప్రత్యేక "థంబ్స్ డౌన్" సంకేతాన్ని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యంఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ విదేశీ మొక్కల జాతుల విస్తరణను అడ్డుకోవడంతో పాటు వాటిని నిర్మూలించి స్థానిక జీవవైవిధ్యాన్ని కాపాడాలని సూచించారు. స్థానిక పర్యావరణ వ్యవస్థలను పరిరక్షించేందుకు అధికారులు, సిబ్బంది చురుకుగా పనిచేయాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విదేశీ కలుపు మొక్కలను గుర్తించి తొలగించే కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు. విదేశీ కలుపు మొక్కల నిర్మూలన, స్థానిక జీవవైవిధ్య పరిరక్షణ, ప్రజల్లో పర్యావరణ అవగాహన పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా పాల్గొన్నవారు సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఈకో ఫాన్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మెట్టుసాయి సంపత్, రాష్ట్ర సమన్వయకర్త తలారి విక్రమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవ లక్ష్యాల సాధనకు పకడ్బందీ కార్యాచరణ

### రేపు జిల్లావ్యాప్తంగా భారీ సామూహిక మొక్కల నాటకం
### సెప్టెంబర్ నాటికి నిర్దేశిత లక్ష్యాలు పూర్తి చేయాలి: మంత్రి కొండా సురేఖ



రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర బ్యూరో):వన మహోత్సవంలో భాగంగా జిల్లాలకు నిర్దేశించిన మొక్కల నాటే లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేసేలా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వన మహోత్సవ కార్యక్రమాలపై ఆమె సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పాల్గొన్నారు. ప్రస్తుత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 9.06 కోట్ల మొక్కలు నాటినట్లు మంత్రి తెలిపారు. రేపు అన్ని జిల్లాల్లో భారీ స్థాయిలో సామూహిక మొక్కల నాటే కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను విస్తృతంగా భాగస్వామ్యం చేయాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అనుకూల వాతావరణాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో మొక్కలు నాటాలని ఆదేశించారు. ప్రతి మండలం, గ్రామం, పట్టణ ప్రాంతానికి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను కార్యక్రమాలకు ఆహ్వానించాలని ఆదేశించారు. మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టిమొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయడంతో పాటు వాటి మనుగడను ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో వెంటనే కొత్త మొక్కలు నాటాలని, నాణ్యమైన మొక్కలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీ భూములను గుర్తించి మొక్కలు నాటాలని, పట్టణాల్లో అర్బన్ ఫారెస్ట్రీని ప్రోత్సహించాలని తెలిపారు. దేవాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని సూచించారు. బ్లాక్ ప్లాంటేషన్ ప్రాంతాల్లో నీటి వసతి కల్పించడంతో పాటు వన మహోత్సవంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని, మీడియాను భాగస్వామ్యం చేయాలని మంత్రి కోరారు. జిల్లాలో 79.66 శాతం లక్ష్యం పూర్తిజిల్లాలో వన మహోత్సవం కింద 8,65,200 మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 6,89,212 మొక్కలు నాటి 79.66 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని కూడా వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అటవీ శాఖ, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల అధికారులను ఆదేశించారు. రేపటి సామూహిక మొక్కల నాటే కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాకు నిర్దేశించిన మొత్తం లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్మీర్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

దహేగం: ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర). కొమరం భీం జిల్లా దహేగం మండలంలోని కొత్మీర్ గ్రామ పంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత సులభంగా అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించినట్లు తెలిపారు. ప్రతి అర్హ కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. కార్డు ద్వారా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్డుల పంపిణీ ప్రక్రియను అధికారులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయికిని సత్యనారాయణ పాల్గొన్నారు. గ్రామ సెక్రటరీ పుష్పలత, జూనియర్ అసిస్టెంట్ సుగుణాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డు అందేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

# వన మహోత్సవ లక్ష్యాల సాధనకు పకడ్బందీ కార్యాచరణ

### రేపు జిల్లావ్యాప్తంగా భారీ సామూహిక మొక్కల నాటకం
### సెప్టెంబర్ నాటికి నిర్దేశిత లక్ష్యాలు పూర్తి చేయాలి: మంత్రి కొండా సురేఖ

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర బ్యూరో):వన మహోత్సవంలో భాగంగా జిల్లాలకు నిర్దేశించిన మొక్కల నాటే లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేసేలా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వన మహోత్సవ కార్యక్రమాలపై ఆమె సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పాల్గొన్నారు. ప్రస్తుత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 9.06 కోట్ల మొక్కలు నాటినట్లు మంత్రి తెలిపారు. రేపు అన్ని జిల్లాల్లో భారీ స్థాయిలో సామూహిక మొక్కల నాటే కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను విస్తృతంగా భాగస్వామ్యం చేయాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అనుకూల వాతావరణాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో మొక్కలు నాటాలని ఆదేశించారు. ప్రతి మండలం, గ్రామం, పట్టణ ప్రాంతానికి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను కార్యక్రమాలకు ఆహ్వానించాలని ఆదేశించారు. మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టిమొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయడంతో పాటు వాటి మనుగడను ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో వెంటనే కొత్త మొక్కలు నాటాలని, నాణ్యమైన మొక్కలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీ భూములను గుర్తించి మొక్కలు నాటాలని, పట్టణాల్లో అర్బన్ ఫారెస్ట్రీని ప్రోత్సహించాలని తెలిపారు. దేవాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల



ప్రాంగణాల్లో ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని సూచించారు. బ్లాక్ ప్లాంటేషన్ ప్రాంతాల్లో నీటి వసతి కల్పించడంతో పాటు వన మహోత్సవంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని, మీడియాను భాగస్వామ్యం చేయాలని మంత్రి కోరారు. జిల్లాలో 79.66 శాతం లక్ష్యం పూర్తిజిల్లాలో వన మహోత్సవం కింద 8,65,200 మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 6,89,212 మొక్కలు నాటి 79.66 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినటు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని కూడా వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అటవీ శాఖ, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల అధికారులను ఆదేశించారు. రేపటి సామూహిక మొక్కల నాటే కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాకు నిర్దేశించిన మొత్తం లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 40 వేల మంది విద్యార్థులకు అల్పాహారం!!

- మంథనిలో కమ్యూనిటీ కిచెన్ ప్రారంభం
- ప్రభుత్వ బడుల్లో రుచికరమైన బ్రేక్ ఫాస్ట్
- పిల్లల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రాధాన్యం
- విద్యార్థుల సంక్షేమానికి మరో అడుగు
- మంత్రి శ్రీధర్ బాబు






పెద్దపల్లి బ్యూరో చీఫ్, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర): పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 40 వేల మంది విద్యార్థులకు ఉదయం రుచికరమైన, పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంథనిలో హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంత్రి తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి రెండూ సమాజ ప్రగతికి కీలకమని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఉదయం అల్పాహారం అందించడం ద్వారా విద్యార్థులు పాఠశాలకు ఉత్సాహంగా హాజరై చదువుపై మరింత దృష్టి సారించే అవకాశం ఉంటుందని అన్నారు. ఆకలితో తరగతులకు హాజరయ్యే పరిస్థితి లేకుండా పౌష్టికాహారం అందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. రెండు జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వేలాది మంది విద్యార్థులకు ఈ కార్యక్రమం నేరుగా ప్రయోజనం చేకూర్చనుంది. కేంద్రీకృత వంటశాల ద్వారా పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ అల్పాహారం సిద్ధం చేయనున్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా రుచికరమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో మరింత నమ్మకం పెంచేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని మంత్రి వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్యను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా విద్యార్థుల సంపూర్ణ వికాసానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పౌష్టికాహారం అందించడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు అభ్యసన సామర్థ్యం కూడా పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన అల్పాహారం అందుబాటులోకి రానుంది. హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయడం అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని శ్రీధర్ బాబు వెల్లడించారు.

# ఎకో సెన్సిటివ్ జోన్ ను కిలోమీటర్ కు తగ్గించడానికి ప్రతిపాదనను పంపించాం

- సెన్సిటివ్ జోన్ తగ్గితే ఇసుక కొరత వుండదు.
- అటవీ డివిజనల్ అధికారి రామ్మోహన్



జన్నారం, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) : కవ్వాల్ టైగ ర్ రిజర్వ్ లో ఉన్న 10 కిలో మీటర్ల ఎకో సెన్సిటివ్ జోన్ ను ఒక కిలో మిటర్ కు తగ్గించడానికి ప్రతిపాదనలు ధనలు ప్రభుత్వా నికి పంపించడం జరిగిందని జన్నారం అటవీ డివిజనల్ అధికారి రామ్మోహన్ తెలిపారు. సోమవారం రోజున మండలకేంద్రంలోని అటవీ డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో ఇసుక కొరకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. టైగర్ జోన్ లో ఉన్న అంక్షలను, నియమాలను పాటించడం తప్ప నియమాలను మార్చడం తమ చేతుల్లో ఏమి లేదని ప్రజలు గ్రహించాలని సూచించారు. టైగర్ జోన్ అనేది ఇప్పుడు కొ త్తగా ఏర్పడింది కాదని అటవీ చట్టం ప్రకారం 194 1 సంవత్సరంలో కవ్వాల్ రిజర్వ్ బ్లాక్ గా ఏర్పడి తదుపరి 1965లో గేమ్ రిజర్వ్ గా 1999లో అభ యారణ్యంగా ప్రకటించబడి కవ్వాల్ ర్యాలీ రిజర్వ్ ఫారెస్ట్ బ్లాకులను కవ్వాల్ రిజర్వ్ గా వన్య ప్రాణి చట్టం1972 నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ నియమాలను అనుసరించి కేంద్ర ప్రభుత్వం, అడవులు, పర్యావరణ మంత్రిత్వశాఖ ఆమోదం శ్రీతో 2012లో 42వ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ గా ప్రక టించరాని తెలిపారు. టైగర్ జోన్ ఏర్పడినప్పటికీ గతంలో అడవులకు, వన్యప్రాణులకు జరిగిన నష్టాలను దృష్టిలో పెట్టుకుని ఇప్పుడున్న అడవులను, వన్యప్రాణులు కాపాడుకోవటానికి నియమ నిబంధనలు కఠినంగా మారాయని తెలిపారు. వాటిని అనుసరించడమే మా విధి నిర్వహణ అని ఎకో సెన్సిటివ్ జోన్ ను తగ్గించడానికి ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనను కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఆమోదం తెలిపేల ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జన్నారం ఎఫ్ ఆర్ ఓ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

- అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసుల జారీపై ప్రత్యేక దృష్టి
- నోటీసులు ఇచ్చే సమయంలోనే అవసరమైన పత్రాలపై ఓటర్లకు అవగాహన కల్పించాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి



కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 25(విజన్ ఆంధ్ర) : జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఎస్ఐఆర్ ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష నిర్వహించారు. ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. నోటీసులు జారీ చేసిన అనంతరం అవసరమైన ఓటర్లను విచారణకు పిలిపించి, వారు సమర్పించే సంబంధిత పత్రాలు, ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత, కచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నోటీసులు జారీ చేసే సమయంలోనే విచారణకు హాజరయ్యే ఓటర్లు సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు ప్రక్రియపై ఎలాంటి సందేహాలు లేకుండా వివరించాలని తెలిపారు.

### నోటీసుల నమోదులో జాగ్రత్తలు

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నోటీసులో విచారణ తేదీ, సమయం, విచారణ జరిగే ప్రదేశాన్ని స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నోటీసులు అందజేసిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని, విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన పత్రాలు, ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి అధికారులకు అవసరమైన అవగాహన కల్పిస్తూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దశను కచ్చితంగా అమలు చేయాలని, ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల హక్కులను కాపాడుతూ.. అటవీని సంరక్షించాలి

- అటవీరెవెన్యూ భూ సమస్యలకు సమగ్ర సర్వేతో పరిష్కారం చూపాలి
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్
- అంబాసత్రం భూమిని గుర్తించి 15 రోజుల్లో ప్రాథమిక స్పష్టతకు చర్యలు



కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 25(విజన్ ఆంధ్ర)
గిరిజనుల హక్కులను పరిరక్షిస్తూనే అటవీ సంరక్షణకు చర్యలు చేపట్టాలని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ అధికారులకు సూచించారు. లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కూనారం గ్రామంలో అటవీరెవెన్యూ భూములకు సంబంధించిన సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సోమవారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. అనంతరం గిరిజనులు, స్థానిక ప్రజలు, రెవెన్యూ, అటవీ, సర్వే శాఖల అధికారులతో పబ్లిక్ హియరింగ్ నిర్వహించి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలించకుండా భూ సమస్యలపై తుది నిర్ణయానికి రావడం సరికాదని జాటోత్ హుస్సేన్ అన్నారు. రెవెన్యూ, అటవీ శాఖల రికార్డులు, గతంలో నిర్వహించిన సర్వేలు, జాయింట్ సర్వే నివేదికలను సమగ్రంగా పరిశీలించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని ఆదేశించారు. పాత సర్వే, తాజా జాయింట్ సర్వే మధ్య తేడాలకు కారణాలను స్పష్టంగా తేల్చాలని సూచించారు. అంబాసత్రం భూమికి సంబంధించిన అంశంపైనా సమగ్రంగా పరిశీలన జరపాలని చెప్పారు. గతంలో 250 ఎకరాలకు పైగా అంబాసత్రం భూమి ఉన్నట్లు అధికారులు పేర్కొన్న నేపథ్యంలో ప్రస్తుతం ఆ భూమి రికార్డుల్లో స్పష్టంగా కనిపించకపోవడానికి కారణాలను గుర్తించాలని తెలిపారు. అంబాసత్రం భూమిని గుర్తించడంతో పాటు ఓవర్‌ల్యాప్ ప్రాంతాలను మరోసారి సర్వే చేసి 15 రోజుల్లో ప్రాథమిక స్పష్టత వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జాయింట్ సర్వే ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జాటోత్ హుస్సేన్ స్పష్టం చేశారు. పిటిషనర్లు, భూ హక్కుదారులు, గ్రామస్తులు, రెవెన్యూ, అటవీ, సర్వే శాఖల ప్రతినిధుల సమక్షంలో సర్వే నిర్వహించి వారి సంతకాలు, వాంగ్మూలాలను నమోదు చేయాలని సూచించారు. భవిష్యత్‌లో న్యాయస్థానాలకు నివేదికలు సమర్పించే సమయంలో సర్వేకు సంబంధించిన పూర్తి ఆధారాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గిరిజనుల జీవనోపాధి ప్రధానంగా భూమి, అడవులపై ఆధారపడి ఉన్నందున వారి హక్కులను పరిరక్షిస్తూ అటవీ సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అటవీ అధికారులు గిరిజనులతో స్నేహపూర్వకంగా, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన గిరిజనులకు అటవీ హక్కుల చట్టం, ఇతర నిబంధనల ప్రకారం హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గిరిజనులకు భూ హక్కులు, ప్రభుత్వ పథకాలు, దరఖాస్తు విధానాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. నీరు, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలతో పాటు వ్యవసాయం, ఉద్యాన పంటలు, కాఫీ, టీ తదితర ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలను ప్రోత్సహించాలని సూచించారు. గిరిజనులపై అనవసరంగా కేసులు నమోదు చేయకుండా నిబంధనలను పాటించాలని, అదే సమయంలో అటవీ సంరక్షణ చట్టాలపై వారికి అవగాహన కల్పించాలని అన్నారు.

### సమగ్రంగా పరిశీలించి తుది నివేదిక

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ కూనారం భూ సమస్యపై గతంలో నిర్వహించిన సర్వేలు, జాయింట్ సర్వే నివేదికలను పరిశీలించినట్లు తెలిపారు. రెవెన్యూ, అటవీ శాఖల రికార్డులు, మ్యాపులు, పాత సర్వేలు, తాజా జాయింట్ సర్వే వివరాలతో పాటు క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి తుది నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. దమ్మపేట, కరకగూడెం, అశ్వారావుపేట తదితర ప్రాంతాల్లో కూడా అటవీరెవెన్యూ భూ సమస్యలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో జాయింట్ సర్వే ప్రక్రియ ప్రారంభమైందని, వచ్చే ఆరు నుంచి ఏడు నెలల్లో సమస్యలపై స్పష్టత వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కూనారం సమస్య చాలా కాలంగా కొనసాగుతున్నందున శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### అటవీ సంరక్షణతో పాటు గిరిజన సంక్షేమం

జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ కమిషన్ సభ్యుల సూచనల మేరకు సంబంధిత ఫైళ్లు, రికార్డులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 60 శాతం వరకు అటవీ ప్రాంతం ఉందని, అటవీ సంరక్షణతో పాటు గిరిజన సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 2.10 లక్షల ఎకరాలకు పైగా భూమికి పోడు హక్కులు కల్పించినట్లు, సుమారు 13 వేల మంది గిరిజనులకు బోర్‌వెల్స్ సౌకర్యం కల్పించినట్లు వివరించారు. కూనారం భూ సమస్యపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, సర్వే, అటవీ శాఖలు, గ్రామ పాలనా సిబ్బందితో సంయుక్త కమిటీ ఏర్పాటు చేసి సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఈ కమిటీ 2026 మార్చి 7న నివేదిక సమర్పించిందని, అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం సంబంధిత భూమి అటవీ భూమిగా ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారని వివరించారు. ప్రస్తుతం అంబాసత్రం భూమి అంశం కూడా తెరపైకి వచ్చినందున దీనిపై మరోసారి సమగ్ర పరిశీలన చేపడతామని తెలిపారు.

### అర్హులైన గిరిజనులకు న్యాయం

ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ కూనారం భూ సమస్య గత ఐదారు సంవత్సరాలుగా కొనసాగుతోందన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో కొన్ని పోడు భూములకు పట్టాలు మంజూరైనప్పటికీ, నిర్దిష్ట సర్వే నంబరుకు సంబంధించిన భూమి రెవెన్యూ పరిధిలోకి వస్తుందా, అటవీ శాఖ పరిధిలోకి వస్తుందా అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉందన్నారు.
ఈ ఏడాది కూడా సంబంధిత భూమిపై జాయింట్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. సర్వే అనంతరం కొన్ని అభ్యంతరాలు, సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కలెక్టర్, డీఎఫ్ఓతో చర్చించి సమగ్రంగా పరిశీలిస్తామని చెప్పారు. భూమి రెవెన్యూ భూమిగా తేలితే ఆ మేరకు, అటవీ భూమిగా నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. సాగు చేసుకుంటున్న అర్హులైన గిరిజనులకు ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని రాహుల్ స్పష్టం చేశారు. రెవెన్యూ, అటవీ, సర్వే, ఐటీడీఏ శాఖలు సమన్వయంతో పనిచేసి కూనారం భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తాయని తెలిపారు. పబ్లిక్ హియరింగ్‌లో కొత్తగూడెం ఆర్డీవో మధు, తహసీల్దార్ శిరీష, రెవెన్యూ, అటవీ, సర్వే శాఖల అధికారులు, సర్వేయర్లు, గ్రామస్థులు, గిరిజనులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రూ.87.53 కోట్లతో కర్నె తండా ఎత్తిపోతల ప్రారంభం

- వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో 4,235 ఎకరాలకు సాగునీరు
- ప్రాజెక్టుకు 'సంత్ సేవాలాల్' పేరు
- మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లి











వనపర్తి జిల్లా ప్రతినిధి,ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) : రూ.87.53 కోట్ల వ్యయంతో నిర్మించిన కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం మోటార్లు ఆన్ చేసి ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా వనపర్తి జిల్లాలో 3,384 ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 851 ఎకరాలు కలిపి 18 తండాల పరిధిలోని మొత్తం 4,235 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల హామీలతో పాటు చెప్పని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గిరిజనుల ఆకాంక్ష మేరకు ఈ ప్రాజెక్ట్‌కు'శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్'గా పేరు మార్చేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల సాయం అందిస్తున్నామని, రూ.36 వేల కోట్లతో రోడ్ల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడకుండా తల్లిదండ్రులు, సమాజం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

**పెండింగ్ పనుల పూర్తి – ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

గత ప్రభుత్వం రూ.47 కోట్లు ఖర్చు చేసి నిలిపివేసిన పనులను, ప్రస్తుత ప్రభుత్వం రూ.40 కోట్లు వెచ్చించి పూర్తి చేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు.

**మొబైల్ టవర్ హామీ – ఎంపీ మల్లు రవి**

ఈ ప్రాంతంలో మొబైల్ టవర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి వెల్లడించారు. అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్‌తో కలిసి సర్జ్ పూల్ వద్ద జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పూలు సమర్పించారు.

# టేక్మాల్ చెరువు కట్ట భద్రతపై క్షణ క్షణం భయం భయం!

- అధికారుల నిర్లక్ష్యం సరికాదు



టేక్మాల్ ఆగస్టు 24: (విజన్ ఆంధ్ర) టేక్మాల్ గ్రామంలోని పెద్ద చెరువు కట్టకు వరద నీటి ఉధృతి కారణంగా కోతలు ఏర్పడి ప్రమాదకరంగా మారుతోంది. భారీ వర్షాలతో చెరువులోకి నీటి ప్రవాహం పెరగడంతో కట్ట పలు ప్రాంతాల్లో దెబ్బతింటూ, మట్టి కొట్టుకుపోతోంది. దీంతో కట్టకు మరింత నష్టం జరిగితే చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద చెరువు కట్ట పరిస్థితిపై గతంలో పలుమార్లు వార్త కథనాలు ప్రచురితమైనప్పటికీ గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం ముంచుకొచ్చే వరకు అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని స్థానికులు అంటున్నారు. కట్ట బలహీనంగా మారిన ప్రాంతాల్లో వెంటనే రక్షణ చర్యలు చేపట్టి, అవసరమైన చోట మట్టితో పాటు రాళ్లను ఏర్పాటు చేసి కట్టను పటిష్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే చెరువు కట్టను అధికారులు స్వయంగా పరిశీలించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించకుండా, ముందుగానే చర్యలు తీసుకోవాలని టేక్మాల్ గ్రామ ప్రజలు సర్పంచ్, అధికారులను కోరుతున్నారు.

## ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలి

**- కలెక్టర్ భోర్కడే హేమంత్ వాసుదేవరావు.**

ములుగుజిఆగస్టు 24, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, ఎం. సంపత్ రావు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 44 ఫిర్యాదులు అందాయి. వాటిలో భూ సమస్యలు 15, ఇందిరమ్మ ఇళ్లు 4, పెన్షన్లు 7, ఇతర శాఖలకు సంబంధించినవి 18 ఉన్నాయి. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలకు పంపిస్తున్నామని, అధికారులు జవాబుదారీతనంతో పని చేసి సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రవి కుమార్, ఆర్డీఓ కృష్ణవేణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పనకు కృషి

**- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి. ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) : కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కాలనీ వాసులు కాలనీ లో నెలకొన్నా పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్బంగా మార్తాండ్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ మా కాలనీ అభివృద్ధికి విశేష కృషి చేశారు అని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగినది అని, మీకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని , కాలనీ లో మంచి నీటి సరఫరా ను మెరుగుపర్చాలని , అసంపూర్తిగా మిగిలిపోయిన క+ణ పనులు పూర్తి చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ కి వినతిపత్రం ద్వారా తెలియచేయడం జరిగినది. ఈ సందర్బంగా మాట్లాడుతూ మార్తాండ్ నగర్ కాలనీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాని, మార్తాండ్ నగర్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, మార్తాండ్ నగర్ కాలనీ అభివృద్ధికి నా వంతు సహా య సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని, కాలనీ లో వరద నీటి కాల్వ నిర్మాణం పనులు జరుగుతుండటం వలన మంచి నీటి పైప్ లైన్ పనులు పునరుద్ధరిస్తామని, మెరుగైన మంచి నీటి సరఫరా వ్యవస్థను అందిస్తామని, మంచి నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను ఆదేశించారు అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని, మార్తాండ్ నగర్ కాలనీ, మరియు కొండాపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ ముదిరాజు, శ్రీనివాస్ చౌదరి, తిరుపతి, భగత్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 103 ఫిర్యాదులు



నిజామాబాద్, ఆగస్టు 24 : (విజన్ ఆంధ్ర )ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్ రావులకు విన్నవిస్తూ అర్జీలను సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు నిజామాబాద్ లో గవర్నర్ పర్యటన

**- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ**



నిజామాబాద్, ఆగస్టు 24 :( విజన్ ఆంధ్ర ) రాష్ట్ర గవర్నర్ ని.శివ్ ప్రతాప్ శుక్లా మంగళవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. హైదరాబాద్ నుండి బయలుదేరి ఉదయం 10.20 గంటల సమయంలో నిజామాబాద్ కు చేరుకోనున్నారు. రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వద్ద జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు గవర్నర్ కు స్వాగతం పలుకుతారు. అక్కడి నుండి కట్టుదిట్టమైన బందోబస్తు మధ్యన కాన్వాయ్ ద్వారా ఉదయం 11.00 గంటలకు భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ కు చేరుకుని, నషా ముక్త్ భారత్ అభియాన్ (యాంటీ డ్రగ్స్ అవగాహన) కార్యక్రమంలో గవర్నర్ పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.15 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలో సునహరీ మిట్టీ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని పసుపు రైతులతో భేటీ అవుతారు. కార్యక్రమం ముగిసిన అనంతరం డిచ్పల్లి మండలం బర్ధిపూర్-ధర్మారం శివారులోని పీహెచ్ఆర్ కన్వెన్షన్ లో అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో గవర్నర్ పాల్గొనున్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. గవర్నర్ పర్యటించనున్న ప్రతీ చోట పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్, సి.పీలు సమావేశమై గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ప్రొటోకాల్ ను పాటిస్తూ గవర్నర్ పర్యటనకు ఎక్కడ కూడా ఏ చిన్నపాటి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, మెడికల్ టీం, 108, 104, ప్రత్యేక డాక్టర్ల బృందాలను అందుబాటులో ఉంచాలని, వేదిక, సీటింగ్ ను సరి చూసుకోవాలని, తాగునీరు, శానిటేషన్ పక్కాగా ఉండాలని సంబంధిత అధికారులకు బాధ్యతలు పురమాయించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, గవర్నర్ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని, ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే గవర్నర్ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు అనుమతిస్తామని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సి.ఈ.ఓ సాయగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి

**- రేపు(మంగళవారం)మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టాలి**

**- రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

నిర్మల్ జిల్లా,ఆగస్టు 24,(విజన్ ఆంధ్ర ); వన మహోత్సవం కింద నిర్దేశించిన మొక్కల నాటే లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సోమవారం అటవీ శాఖ ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వన మహోత్సవం కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటివరకు నాటిన మొక్కలు, ఇంకా నాటాల్సిన మొక్కలు, నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కలు, జియో ట్యాగింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రస్తుతం అనుకూలమైన వర్షాలు కురుస్తున్నందున, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రేపు(మంగళవారం) అన్ని జిల్లాల్లో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించి, వన మహోత్సవం లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, అర్బన్ ఫారెస్ట్ పార్కులు, ఇతర అనువైన ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. నాటిన ప్రతి మొక్కకు రక్షణ కంచె ఏర్పాటు చేయడంతో పాటు, తప్పనిసరిగా జియో ట్యాగింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ



మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, మంగళవారం చేపట్టనున్న వన మహోత్సవం మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాకు నిర్దేశించిన వన మహోత్సవం లక్ష్యంలో మిగిలిన మొక్కల నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేసి పూర్తి చేయాలని తెలిపారు. అటవీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నాటిన మొక్కల సంరక్షణకు అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, జియో ట్యాగింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్డీఓ విజయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 19, 20 తేదీలలో... ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సమావేశాలు



హైదరాబాద్, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) : ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ సమావేశాలు సెప్టెంబర్ 19,20 తేదీలలో బీహార్ రాష్ట్రంలోని బోధ్ గయాలో జరుగుతాయని ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు.అదే విధంగా అక్టోబర్ 28న ఐఎఫ్ డబ్ల్యూజే 76వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ రోజు దేశవ్యాపిత జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్ తో ఢిల్లీలోని జంతర్ మంతర్ లో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించాలని జాతీయ కార్యవర్గం నిర్ణయించిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో పాత్రికేయుల రక్షణకు ప్రత్యేక చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జర్నలిస్టుల రైల్వే రాయితీ పునరుద్ధరణ తదితర డిమాండ్ల సాధనకై తలపెట్టిన ఢిల్లీ జంతర్ మంతర్ నిరసనకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి జర్నలిస్టుల సమీకరించడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 19,20 తేదీలలో బోధ్ గయాలో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశాలకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఆయా రాష్ట్రాల అధ్యక్ష,కార్యదర్శులు హాజరవుతారని పేర్కొన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు గోపాల్ మిశ్రా అధ్యక్షతన బోధ్ గయాలో జరిగే ఈ రెండు రోజుల జాతీయ కౌన్సిల్ సమావేశాలలో ఆయా రాష్ట్రాల సమస్యలు, జాతీయ స్థాయి జర్నలిస్టుల సమస్యల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని మామిడి సోమయ్య తెలిపారు. పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ, జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులు, రక్షణ చట్టాలు తదితర అంశాలపై జాతీయ సమావేశాలలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ జిల్లాలకు చెందిన ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని, అదేవిధంగా అక్టోబర్ 28న ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగే నిరసన ప్రదర్శన కు రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులను తరలిస్తామని అన్నారు.

# తెలంగాణను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వం ముఖ్య లక్ష్యం

***146.71 కోట్ల వ్యయంతో చేపట్టే రోడ్డు వెడల్పు పనుల కు శంకుస్థాపన చేసి ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జూపల్లి కృష్ణారావు. ఎంపీ6.. ఎమ్మెల్యే***





అచ్చంపేట ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. 146.71 కోట్లతో చేపట్టే రోడ్డు వెడల్పు నిర్మాణం పనులకు సోమవారం అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూర్ మండల కేంద్రంలో భూమి పూజ చేసి నిర్మాణం పనులకు మంత్రులు ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ పాటిల్ తో కలిసి రోడ్డుల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు ఇందులో భాగంగా బల్మూర్ నుంచి గోదల్ తుమ్మనపేట నాగర్ కర్నూల్ మెయిన్ రోడ్ వరకు అదేవిధంగా అమ్రాబాద్. రాకుండా నుంచి ఉప్పునుంతల గ్రామాల మీదుగా రోడ్డు వెడల్పు పనులకు 146.71 కోట్లతో చేపట్టనున్నారు నియోజకవర్గంలో మూడు రహదారి పనుల్లో 32.99 కోట్లతో అమ్రాబాద్ తులపాలపల్లి రహదారి పదరా వంకేశ్వరం చిట్ల గుంట ఉడిమిళ్ల ఇప్పలపల్లి గ్రామల మీదుగా కిలోమీటర్ నుంచి 34 / 200 వరకు రహదారులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మంత్రులు పేర్కొన్నారు అదేవిధంగా 35. 71 కోట్లతో బల్మూరు నుంచి నాగర్ కర్నూల్ డి డబ్బు డి రహదారి బల్మూరు నుంచి గొదల్ తుమ్మెన్పేట గ్రామల మీదుగా రహదారిని రెండు లైన్లుగా విస్తరించడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డు లను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జూపల్లి కృష్ణారావు ఎంపీ ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ రోడ్లు ప్రధాన రహదారులు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించే విధంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డు ప్రభుత్వం మంజూరు చేసే ప్రతి ఒక్కటి నిజమైన పేదవాడికి అందే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారు ఉమ్మడి పాలమూరు జిల్లాలో రోడ్లు ప్రాజెక్టులు రిజర్వాయర్ల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది అన్నారు 146.71 కోట్లతో చేపట్టనున్న మూడు హెచ్ఏఎం హైబ్రిడ్ యానిటీ మోడల్ రహదారి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభం కానున్నట్లు మంత్రులు పేర్కొన్నారు ప్రతి మారుమూల గ్రామానికి రహదారి కల్పించడం ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ప్రధాన రహదారులకు రోడ్డు వెడల్పు నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందన్నారు వనపర్తి జిల్లా కేంద్రం ప్యాకేజీ .1 అచ్చంపేట ప్యాకేజీ 1 నిధుల ద్వారా ఈ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఇంకా మిగిలినటువంటి రహదారులను త్వరలోనే మంజూరు చేయించి రోడ్డు వెడల్పులు వరమతుల పనులను చేపట్టడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గుండాల బస్టాండ్ భవనం నిరుపయోగం.. ప్రయాణికులకు తప్పని తిప్పలు!

**- బస్టాండ్ ఉన్నా.. రోడ్డుపైనే బస్సుల కోసం ఎదురుచూపులు!**

**- లక్షలు ఖర్చు.. ఉపయోగం శూన్యం! గుండాల బస్టాండ్ దుస్థితి**

**- రోడ్డుపైనే మహిళలు, వృద్ధులు, విద్యార్థుల నిరీక్షణ..**

**అధికారుల తీరుపై ప్రజాగ్రహం**







గుండాల, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర): యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో నూతన బస్టాండ్ భవనం నిర్మించి ఏళ్లు గడుస్తున్నా.. ప్రయాణికులకు మాత్రం కష్టాలు తప్పడం లేదు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో అట్టహాసంగా నిర్మించిన బస్టాండ్ భవనం అందుబాటులో ఉన్నప్పటికీ, ఆర్టీసీ బస్సులు మాత్రం లోపలికి రాకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సౌకర్యం కల్పించాల్సిన బస్టాండ్.. ఇప్పుడు అలంకారప్రాయంగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు. బస్సుల కోసం ప్రయాణికులు ప్రధాన రహదారిపైనే నిలబడాల్సి వస్తోంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఎండ, వానలను లెక్కచేయకుండా రోడ్డుపైనే బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది. రద్దీ సమయంలో రహదారిపై ప్రయాణికులు నిలబడటం వల్ల ప్రమాదాల భయం కూడా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

***"ప్రజాధనం ఖర్చు చేసి.. ఉపయోగం లేకపోతే ఎందుకు?"***

గత ప్రభుత్వం ప్రజాధనంతో నిర్మించిన నూతన బస్టాండ్ భవనాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులు, అధికారులపై ఉందని స్థానికులు అంటున్నారు. భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి గాలికివదిలేసి గాలికివదిలేస్తున్నారు.. దానిని వినియోగంలోకి తీసుకురావడంలో ఇంత జాప్యం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లు గడుస్తున్నా గుండాల బస్టాండ్ సమస్యపై పూర్తిస్థాయిలో దృష్టి సారించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి నిత్యం వివిధ గ్రామాల నుంచి ప్రజలు రాకపోకలు సాగిస్తుండటంతో బస్టాండ్ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. ప్రజల కోసం నిర్మించిన భవనం ప్రజలకే ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని, ఇకనైనా నిర్లక్ష్యం వీడి బస్టాండ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గుండాల ప్రజలు కోరుతున్నారు.

## రెండు రోజుల్లో 'డీసీహెచ్ బీ' వివరాలివ్వాలి

**- కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర) : జిల్లా జనగణన హ్యాండ్ బుక్ (డీసీహెచ్బీ) తయారీకి సంబంధించి ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా రెండు రోజుల్లోగా సమర్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డీసీహెచ్బీ తయారీ, వన మహోత్సవం కార్యక్రమాలపై ఆయన మాట్లాడారు. డీసీహెచ్బీ తయారీలో సమగ్ర సమాచారం, సమన్వయం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. రికార్డుల ఆధారంగా ప్రొఫార్మాలో వివరాలు నమోదు చేసి నిర్దేశిత గడువులోగా సమర్పించాలని, సమాచార సేకరణలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆగస్టు 25న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే భారీ మొక్కల నాటే కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని తెలిపారు. ప్రతి శాఖకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను సెప్టెంబర్ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, నాటిన మొక్కల సంరక్షణకు కూడా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్, అటవీ శాఖ అధికారి రేవంత్, జెడ్పీ సీఈవో యాదయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్, పాల్వంచ విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ





హైదరాబాద్ ఆగస్టు 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ విశ్వనాథ్ ): ప్రముఖ సేవా సంస్థ "అరుణ్ అన్న సేవా సమితి" ఆధ్వర్యంలో విద్యార్థులకు అండగా నిలవాలనే మంచి ఆలోచనతో వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే అద్భుత లక్ష్యంతో కామారెడ్డి జిల్లా పాల్వంచ లోని "పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల"లో అరుణ్ అన్న సేవా సమితి ఉచితంగా 730 నోటు పుస్తకాలను పంపిణీ చేసి తమ సేవా నిరతిని చాటుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అరుణ్ అన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అరుణ్ అన్న ప్రసంగిస్తూ, భారతదేశంలో "ఐన్‌స్టీనైజేషన్" తీసుకురావాలన్నదే తమ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం అని, ప్రతి భారతీయ విద్యార్థి గొప్ప శాస్త్రవేత్త ఐన్‌స్టీన్‌లా ఆలోచించేలా ఎదగాలన్నదే సమితి ఆశయం అని తెలిపారు. ఈ మహా సంకల్పానికి విద్య ఒక్కటే బలమైన పునాది అని సమితి విశ్వసిస్తోందన్నారు. అందరినీ ఆకట్టుకునేలా ప్రతిభను వ్యక్తపరుస్తూ ప్రతి భారతీయ విద్యార్థి ఒక ఐన్‌స్టీన్ కావాలని తెలుపుతూ, శాస్త్రవేత్తలను సృష్టించే దేశమే భవిష్యత్తు వైపు అత్యంత వేగంగా అడుగులేస్తుంది" అని అరుణ్ అన్న పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి "అరుణ్ అన్న సేవా సమితి నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచిందని ప్రశంసించారు. ప్రతి విద్యార్థి ఐన్‌స్టీన్‌లా ఎదగాలన్న వారి గొప్ప ఆశయంతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని గోవర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు అత్యుత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



నిర్మల్ జిల్లా,ఆగస్టు 24,(విజన్ ఆంధ్ర):ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులను సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భూసమస్యలు, ప్రజల విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డీఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు (ఆగస్టు 25 న) మహబూబ్‌నగర్ జిల్లాలో బీసీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు పర్యటన

మహబూబ్‌నగర్, ఆగస్టు 24: తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ , అభివృద్ధి శాఖ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు నేడు (ఆగస్టు 25) మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఉదయం 8:00 గంటలకు హైదరాబాద్‌లోని తన అంబర్‌పేట్ నివాసం నుండి బయలుదేరి, ఉదయం 11:00 గంటలకు మహబూబ్‌నగర్‌లోని టీచర్స్ కాలనీలో ఉన్న రామ్ మందిర్‌కు చేరుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు లిబి.సి. గురుకుల పాఠశాలనులి సందర్శించి, అక్కడ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తారు. మధ్యాహ్నం 1:30 గంటలకు మహబూబ్‌నగర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో పాల్గొంటారు. పర్యటన ముగించుకుని సాయంత్రం 4:00 గంటలకు మహబూబ్‌నగర్ నుండి బయలుదేరి సాయంత్రం 6:00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో గ్రామ/వార్డు సభలు నిర్వహించాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**




మహబూబ్‌నగర్, ఆగస్టు 24: ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27 వ తేదీన గ్రామ/వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు,ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ/వార్డు సభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో భాగంగా ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో గ్రామ/వార్డు సభలు నిర్వహించి ముసాయిదా ఓటర్ల జాబితా, ఎ.ఎస్.డి.(ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్ల సమక్షంలో చదివి వినిపించాలని తెలిపారు. గ్రామ/వార్డు సభల నిర్వహణ సమయంలో బూత్ స్థాయి అధికారులు వద్ద ఫారం-6, 7, 8 అందుబాటులో ఉండాలి మరియు స్వీకరించాలి , ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే నోట్ చేసుకోవాలని తెలిపారు. అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన వివరాలు బూత్ స్థాయి అధికారుల ద్వారా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీస్ జనరేషన్ పూర్తి అయినది అని తెలిపారు మరియు ఈ వారం లోపు నోటీస్ లో ఉన్న ఓటర్ లకు పంచుతారని తెలిపారు.27వ తేదీన జిల్లాలలో గ్రామ/వార్డు సభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు మధుసూదన్ నాయక్,హరిప్రియ ,=ఖా నవీన్ లు పాల్గొన్నారు

## వర్షాలకు కూలిన ఇల్లు.. నిరాశ్రయులైన కుటుంబం.



ములుగు ఆగస్ట్ 24, విజన్ ఆంధ్ర ప్రతినిధి : కన్నాయిగూడెం: మండలంలోని సింగారం గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఓ నిరుపేద కుటుంబానికి చెందిన ఇల్లు కూలిపోయింది. గ్రామానికి చెందిన దేపక వెంకటి, ఆయన భార్య పార్వతమ్మ, ముగ్గురు పిల్లలు నివసిస్తున్న ఇల్లు వర్షాల ధాటికి పూర్తిగా కూలిపోయింది. ఇల్లు కూలిపోవడంతో ఇంట్లో ఉన్న బట్టలు, వంట సామగ్రి, ఇతర వస్తువులు శిథిలాల కింద పడిపోయాయి. దీంతో కుటుంబానికి తీవ్ర ఆస్తి నష్టం వాటిల్లింది. ఇల్లు కూలే సమయంలో కుటుంబ సభ్యులు అప్రమత్తంగా బయటకు రావడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. దేపక వెంకటి కుటుంబం దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందినదని గ్రామస్తులు తెలిపారు. వర్షాలకు ఇల్లు కూలిపోవడంతో కుటుంబం ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. అధికారులు వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఇల్లు నిర్మాణం లేదా తగిన ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో కోడిగుడ్లు ధ్వంసం.



ములుగు ఆగస్ట్ 24, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ముప్పనపల్లి: ముప్పనపల్లి అంగన్వాడీ కేంద్రంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన ఘటన చోటుచేసుకుంది. అంగన్వాడీ కేంద్రంలో నిల్వ ఉంచిన సుమారు 70 నుంచి 80 వరకు కోడిగుడ్లను గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి ధ్వంసం చేసినట్లు సమాచారం. కేంద్రంలోని గదిలో కోడిగుడ్లు పగిలిపోయి ఉండటంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో అంగన్వాడీ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పౌష్టికాహార కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అందించాల్సిన కోడిగుడ్లను ధ్వంసం చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రం తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి కోడిగుడ్లను ధ్వంసం చేసిన వారిని గుర్తించి, ఘటనపై అధికారులు విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ములుగు జిల్లా సర్పంచ్ ఫోరం కన్వీనర్ గా కుమార్ గౌడ్ ఎంపిక




ములుగు ఆగస్టు 24, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ములుగు జిల్లా సర్పంచ్ ఫోరం కన్వీనర్ గా ముషినేపల్లి కుమార్ గౌడ్ ఎంపికయ్యారు. ఈ మేరకు తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి, సర్పంచుల సమస్యల పరిష్కారం, స్థానిక సంస్థల బలోపేతం కోసం సర్పంచులందరినీ సమన్వయం చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కుమార్ గౌడ్ కీలక పాత్ర పోషించనున్నారు. తన నియామకంపై హర్షం వ్యక్తం చేసిన కుమార్ గౌడ్.. సర్పంచుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, గ్రామాల అభివృద్ధికి అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు. ఆయన నియామకంపై పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.. అభ్యర్థుల తనిఖీల్లో నిబంధనలు కచ్చితంగా పాటించాలి

**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



మహబూబ్‌నగర్, ఆగస్టు 24: ఆగస్టు 30న నిర్వహించనున్న NEET-PG 2026 పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో NEET-PG పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో భద్రత, విద్యుత్, ఇంటర్నెట్, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలోని రెండు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 360 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు అధికారులు తెలిపారు. ధర్మాపూర్‌లోని జయప్రకాశ్ నారాయణ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో 180 మంది, మహబూబ్‌నగర్ క్రిస్టియన్‌పల్లిలోని ఎం.ఎస్. ఏస్ ఇన్ఫోటెక్ సర్వీసెస్, ఫాతిమా విద్యాలయంలో 180 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. NEET-PG పరీక్ష కంప్యూటర్ ఆధారిత విధానంలో ఒకే షిఫ్ట్‌లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతుందని, అభ్యర్థుల రిపోర్టింగ్ ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు.

***ఎలక్ట్రానిక్ పరికరాలకు నో ఎంట్రీ***

పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇయర్‌ఫోన్‌లు/ఇయర్‌పీస్‌లు, బ్లూటూత్ పరికరాలు, స్పై కెమెరాలు, ఇతర ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ పరికరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు హ్యాండ్‌హెల్డ్ మెటల్ డిటెక్టర్లను వినియోగించాలని ఆదేశించారు. మహిళా అభ్యర్థుల తనిఖీలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డులు, ఆధార్, బయోమెట్రిక్ ధృవీకరణ తదితర నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

***నోడల్, మానిటరింగ్ అధికారుల నియామకం***

పరీక్ష నిర్వహణకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ను నోడల్ అధికారిగా, ఆర్‌డీఓను మానిటరింగ్ అధికారిగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెండు పరీక్షా కేంద్రాలకు తహసీల్దార్ స్థాయి అధికారులను మానిటరింగ్ అధికారులుగా నియమించి, పరీక్ష ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్‌ఈ, ఎస్‌పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. తాగునీరు, టాయిలెట్లు తదితర మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లకు సూచించారు. కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌ఓను ఆదేశించారు.

***రవాణా, ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి***

అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, అవసరమైన వాహనాలు, రవాణా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్, జనసమూహ నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, ప్రశాంతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా NEET-PG పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ. నిర్మల, డీఎస్పీ (ఎస్‌బీ) రమణా రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఏ. రామానుజుల రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవక్త జన్మదినమే మిలాద్-ఉన్-నబీ - మానవత్వం, శాంతికి ప్రతీకగా ఘనంగా వేడుకలు





ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,విజన్ ఆంధ్ర,ఆగస్టు 24: ప్రపంచ మానవాళికి శాంతి, కరుణ, క్షమ, సోదరభావం, సమానత్వం అనే మహోన్నతమైన విలువలను బోధించిన మహనీయుడు దైవ ప్రవక్త మహమ్మద్ ప్రవక్త. ఆ మహనీయుడి జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే అత్యంత పవిత్రమైన పండుగే మిలాద్-ఉన్-నబీ. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం రబీ-ఉల్-అవ్వల్ నెల 12వ తేదీన ఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. దాదాపు 1400 సంవత్సరాల క్రితం ఈ రోజున మక్కా నగరంలో మహమ్మద్ ప్రవక్త జన్మించారని చరిత్ర చెబుతోంది. ఆయన చూపిన మార్గం కేవలం ఒక మతానికి పరిమితం కాదు, యావత్ మానవాళికి ఆదర్శం. అందుకే ప్రతి ఏటా ఈ రోజున మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు, ప్రవక్త జీవిత చరిత్ర, ఆయన బోధనలపై మత పెద్దలు ప్రవచనాలు ఇస్తారు, పేదలకు అన్నదానాలు, వస్త్రదానాలు చేస్తారు, శాంతియుతంగా జులూస్ ఊరేగింపులు చేపడతారు. ఈ ఏడాది ఆ పవిత్ర దినం ఈ నెల 26వ తేదీన రావడంతో వేడుకలకు సర్వం సిద్ధమవుతోంది. ఈ పవిత్ర వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలనే ఉద్దేశంతో కల్వకుర్తి పోలీసులు రెండు రోజుల క్రితమే ముందస్తు చర్యలు చేపట్టారు. కల్వకుర్తి పట్టణ,వెల్దండ పోలీస్ స్టేషన్ లో సీఐ రఘువీర్ రెడ్డి ఎస్సై కురుమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముస్లిం మత పెద్దలతో పాటు హిందూ మత పెద్దలు మున్సిపల్ వైస్ చైర్మన్ షాన్ వాజ్ ను కూడా ఆహ్వానించి మాట్లాడటం విశేషం. ఇది మత సామరస్యానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సమన్వయ సమావేశంలో పోలీసులు మాట్లాడుతూ మిలాద్-ఉన్-నబీ అనేది శాంతి సౌభ్రాతృత్వాలకు ప్రతీక అని, అందరూ కలిసి సోదరభావంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. జులూస్ ఊరేగింపును నిర్ణీత సమయంలోనే ప్రారంభించి అనుకున్న గడువులోగా ముగించాలని, సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం డీజేలు, పెద్ద శబ్దాలు చేసే సౌండ్ సిస్టమ్ లను పూర్తిగా నిషేధించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని కాపాడాలని తెలిపారు. అలాగే మైనర్లు వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్ తీసేసి ర్యాష్ డ్రైవింగ్ చేయడాన్ని ఉపేక్షించబోమని, పండుగకు ముందు బైక్ ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. వర్షాకాలం కావడంతో విద్యుత్ దీపాలంకరణ దగ్గర జాగ్రత్తలు పాటించాలని, జెండాలు కరెంటు తీగలకు తగలకుండా చూసుకోవాలని, అన్నదాన కేంద్రాల వద్ద ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వలంటీర్లు పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై, రౌడీషీటర్లపై నిఘా ఉంటుందని హెచ్చరించారు. హిందూ, ముస్లిం పెద్దలందరూ కలిసి పండుగను ప్రశాంతంగా జరుపుకుని పోలీసులకు సహకరించాలని వారు కోరారు.వారితో పాటు ఎస్సై లు యుగంధర్ రెడ్డి, మాధవ రెడ్డి,వీరబాబు, రాజశేఖర్ రెడ్డి హిందూ ముస్లిం నాయకులు బాబీ,తహెర్ అలీ, సయ్యద్, జంబులు, కుర్మిద్ద శేఖర్ తదితరులు ఉన్నారు...

## రోడ్డు మీదికే మా ఊరి సంత!

***- మార్కెట్ లేక రోడ్లపైనే అమ్మకాలు, ట్రాఫిక్ తో ప్రజల అవస్థలు***



రెడీగా ఉన్న స్ట్రీట్ వెండర్స్....



ఆదివారం రోడ్డుపైనే కూరగాయలు అమ్ముతున్న రైతులు...



రోడ్లపైనే కూరగాయల అమ్మకాలు.....


ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర,ఆగస్టు 24: కల్వకుర్తి పట్టణంలో ఆదివారం వచ్చిందంటే చాలు.. రోడ్డుపై వాహనం కదలాలన్నా, మనిషి నడవాలన్నా నరకం చూడాల్సిందే! కారణం.. సరైన కూరగాయల మార్కెట్ లేకపోవడంతో వారాంతపు సంత ఏకంగా రోడ్డు మీదికే వచ్చేయడం.దకల్వకుర్తి మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల రైతులు తాము పండించిన కూరగాయలను అమ్ముకోవడానికి ప్రతి ఆదివారం కల్వకుర్తికి తరలివస్తారు. అయితే వారికి మార్కెట్ యార్డ్ లో స్థలం సరిపోకపోవడంతో శివాజీ చౌక్ నుంచి మార్కెట్ యార్డ్, బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ నుండి మెయిన్ రోడ్డు మొత్తాన్ని ఆక్రమించి అమ్మకాలు సాగిస్తున్నారు. దీంతో కూరగాయలు కొనడానికి వచ్చే ప్రజలు రోడ్డు మధ్యలోనే వాహనాలు ఆపి కొనుగోలు చేయాల్సిన దుస్థితి. ఒక్క ఆదివారం సంతతో కల్వకుర్తి పట్టణమంతా ట్రాఫిక్ జామ్ తో స్తంభించిపోతోంది. ఆదివారం వచ్చిందంటే రోడ్డుపై ఒక వాహనం వెళ్లాలంటే గంటల కొద్దీ ఇబ్బంది పడాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

50 లక్షలతో కట్టిన 64 దుకాణాలు వృధా – అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

కూరగాయలు అమ్ముకోవడానికి ఒకే చోట సరైన స్థలం లేకపోవడంతో రైతులు రోడ్లపైనే అమ్మకాలు సాగిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాల ముందు దాదాపు 50 లక్షల రూపాయలతో 64 స్ట్రీట్ వెండర్స్ దుకాణాలను నిర్మించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన ఈ దుకాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా నేటికీ లబ్ధిదారులకు అప్పగించకపోవడం విడ్డూరంగా మారింది. ఈ దుకాణాలు వృధాగా పడి ఉండడంతో రాత్రిపూట అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరు వ్యాపారులు వాటిని తమ సొంత గోడౌన్లుగా వాడుకుంటున్నారు. రోడ్లపై చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ఈ దుకాణాలను ఇస్తే ట్రాఫిక్ సమస్య కొంతమేరకు తగ్గుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా శివాజీ చౌక్, బస్టాండ్ లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసినా అందుబాటులోకి తేకపోవడం, పాదచారుల కోసం ఫుట్ పాత్ లు లేకపోవడంతో ఆర్టీసీ బస్సులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. కాబట్టి ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు స్పందించి సంత రోజున రైతులకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించి, నూతనంగా నిర్మించిన స్ట్రీట్ వెండర్స్ దుకాణాలను వెంటనే లబ్ధిదారులకు అందించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కల్వకుర్తి ప్రజలు కోరుతున్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి...

**- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్**



శేరిలింగంపల్లి .ఆగస్టు 24: (విజన్ ఆంధ్ర) : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపును డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షకు శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు , కార్యకర్తలతో తరలి వెళ్లి సంఘీభావం తెలిపిన ..బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు అయోమయంలో పడిందన్నారు. బకాయిలు చెల్లించకపోవడంతో పలు ప్రైవేట్ కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు, టీసీలు ఇవ్వడం లేదని, కొత్త అడ్మిషన్లకు కూడా ఇబ్బందులు కల్పిస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డు అమలు కాలేదని ఆయన విమర్శించారు. యూనివర్సిటీలు, గురుకులాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడం లేదన్నారు. గురుకులాల్లో ఆహారం, భద్రత విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సుమారు 150 ఫుడ్ పాయిజనింగ్ ఘటనల్లో 2,000 మందికి పైగా విద్యార్థులు ఆసుపత్రుల పాలయ్యారని, 40 మందికి పైగా మృతి చెందినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు భరోసా కల్పించడంలో విఫలమైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖ మంత్రిగా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, పదాధికారులు , వివిధ

## మల్లారెడ్డి మృతి రైతు ఉద్యమాలకు తీరని లోటు : సిపిఎం



ములుగు ఆగస్టు 24, విజన్ ఆంధ్ర ప్రతినిధి : కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి (88) మృతి రైతు ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు. హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారని తెలిపారు. ములుగు సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రావు, యాకుబ్ పాషా, జేజ్జర దామోదర్, రత్నం, ప్రవీణ్, కవిత, రవితేజ, బాలు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముడుపులు ఇచ్చుకో..! అంతస్తు పెంచుకో..!









కాప్రా/ఆగస్టు 24(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని కాప్రా సర్కిల్, నాచారం సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో ముడుపులు లేనిదే పని జరగదు ఆన్ లైన్ లో దరఖాస్తుల స్వీకరణ అనుమతుల జారీ అని చెబుతున్నప్పటికీ పైసలు లేనిదే ఫైలు కదలడం లేదు టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో అవినీతి నిరోధించి అనుమతులు త్వరగా ఇవ్వాలని టిఎస్ బిపాస్ వ్యవస్థను తీసుకువచ్చారు బిల్డింగ్ అప్రూవల్ కోసం ఆన్ లైన్ లో అప్లై చేస్తే అన్ని కరెక్ట్ గా ఉంటే అక్కడికక్కడే ఆన్లైన్ వేదికగా అప్రూవల్ ఇవ్వాలి కానీ ఇందుకు భిన్నంగా ఉప్పల్ నియోజక వర్గంలో రెండు సర్కిలలో అందుకు భిన్నమైన వ్యవహారం నడుస్తుంది. అన్ని కరెక్ట్ గా ఉన్నప్పటికీ నిర్మాణదారుడు మున్సిపల్ కార్యాలయానికి రావాల్సిందేనాని లేకపోతే టౌన్ ప్లానింగ్ అధికారులు ఫైల్ ను ఏదో ఒక కోర్రీ వేసి రిజెక్ట్ చేస్తుంటారని వినికిడి. ఆన్ లైన్ లో అప్లై చేసిన వెంటనే నిర్మాణదారుడు కొంత ముట్టజెప్పి బిల్డింగ్ అప్రూవల్ తీసుకొని వెళ్లారని గుసగుసలు వినిపిస్తున్నాయి బిల్డింగు ఏ విధంగా కడుతున్నారు ఎన్ని అంతస్తులు రెసిడెన్షియల్ పేరుతో కమర్షియల్ నిర్మాణం చేస్తున్నారనని ఏ మాత్రం పర్యవేక్షణ ఉండదు దాంతో టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రజా ప్రతినిధుల హస్తం ఉందని ప్రజలు బహటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు వీటిపై విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు వాటాలు అందడంతో ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు మండిపడుతున్నారు మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాల యజమానులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# స్వశక్తి ఇండస్ట్రీస్ ఎన్నికల్లో వెర్నియర్ కాలిపర్ ప్యానల్


**- పారిశ్రామికవేత్తల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం**

**- ఈ నెల 26న ఎన్నికలు..! ఆరుగురు అభ్యర్థులతో ప్యానల్**




కాప్రా/ఆగస్టు 24( విజన్ ఆంధ్ర ప్రతినిధి): స్వశక్తి ఇండస్ట్రీస్ అండ్ ఎంట్రప్రెన్యూర్స్ అసోసియేషన్ (ఎస్సీ, ఎస్టీ) ఎన్నికలు ఈ నెల 26న నిర్వహించనున్న నేపథ్యంలో వెర్నియర్ కాలిపర్ ప్యానల్ అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సంఘం రిజిస్ట్రేషన్ నంబర్ 289/2008 కాగా, పారిశ్రా మికవేత్తల సమస్యల పరిష్కారం, సభ్యుల సంక్షేమం, పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని అభ్యర్థులు తెలిపారు. వెర్నియర్ కాలిపర్ గుర్తుపై పోటీ చేస్తున్న ప్యానల్‌లో అధ్యక్షుడిగా చందోలు బాబూరావు, ప్రధాన కార్యదర్శిగా చింతల రమేష్, జాయింట్ సెక్రటరీగా నాగలూరు నాగరాజు, ఉపాధ్యక్షుడిగా కొండపల్లి శ్యామసుందర్‌రావు, కోశాధికారిగా పుట్టి నాగరాజు, ఆడిటర్‌గా జి. సుబ్రహ్మణ్యేశ్వరరావు బరిలో ఉన్నారు. పారిశ్రామికవేత్తలకు అవసరమైన రుణాలు, ప్రభుత్వ పథకాలు, పరిశ్రమల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్యానల్ సభ్యులు తెలిపారు. సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సంఘ సభ్యుల కోసం గుర్తింపు కార్డులు అందజేయడం, సభ్యుల వివరాలతో ప్రత్యేక సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం, పరిశ్రమల వద్ద ఎదురయ్యే సమస్యలను ఫోన్, వాట్సాప్ ద్వారా స్వీకరించి స్పందించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. అలాగే సభ్యుల కుటుంబాల సంక్షేమానికి అవసరమైన సహాయ కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. పారిశ్రామికవేత్తల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని అభ్యర్థులు తెలిపారు. ఈ నెల 26న జరిగే ఎన్నికల్లో వెర్నియర్ కాలిపర్ గుర్తుపై ఓటు వేసి తమ ప్యానల్‌ను గెలిపించాలని సభ్యులను కోరారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్



అలంపూర్ ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర బ్యూరో) : హైదరాబాద్ విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా అలంపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రికి డాక్టర్. ఎస్.ఏ.సంపత్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికారు.

# బొగ్గు గనుల్లో రామగుండం ఆడబిడ్డ!!

**- నల్ల బంగారానికి రాఖీ బంధం**

**- రాఖీతో కార్మికులకు రక్షణ భరోసా**

**- చీకటి గనుల్లో చెల్లెలి ప్రేమవెలుగు**

**- సింగరేణి కార్మికుల మనసు గెలుస్తున్న సంధ్యారాణి**





పెద్దపల్లి బ్యూరో చీఫ్, ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర): భూగర్భంలో నిరంతరం చీకటిని చీల్చుతూ, దేశానికి వెలుగునిచ్చే నల్ల బంగారాన్ని వెలికితీసే శ్రామికుల కష్టానికి నేడు ఆత్మీయత తోడైంది. నిత్యం ప్రమాదాల అంచున, ఊపిరి సలపని వాతావరణంలో శ్రమించే సింగరేణి కార్మికుల చేతులకు రక్షాబంధనం ముడిపడింది. రామగుండం ఆడబిడ్డ, బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి గనుల బాటపట్టి, భూగర్భంలో పనిచేసే కార్మికుల వద్దకు వెళ్లి రాఖీలు కట్టి వారి ముఖాల్లో చిరునవ్వులు నింపారు.

**శ్రమజీవుల చేతులకు రక్షారేఖ**

కుటుంబాలకు దూరంగా, పండుగ వేళ కూడా విధుల్లో నిమగ్నమైన కార్మికుల వద్దకే స్వయంగా వెళ్లిన సంధ్యారాణి, బొగ్గు మసి అంటిన వారి చేతులకు ప్రేమగా రాఖీ కట్టారు. నోరు తీపి చేసి, వారి యోగక్షేమాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఎండనక, వాననక నేలమాళిగల్లో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే కార్మికుల భద్రత, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తూ ఈ రక్షాబంధనాన్ని కట్టినట్లు ఆమె తెలిపారు.

**కార్మికుల భావోద్వేగం**

పండుగ వేళ తమను తోబుట్టువులా పలకరించి రాఖీ కట్టడంతో కార్మికులు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తమ కష్టాన్ని గుర్తించి అండగా నిలిచిన ఆడబిడ్డకు హృదయపూర్వక ఆశీస్సులు అందించారు.

**సింగరేణికి ఆత్మీయ భరోసా**

సింగరేణి కార్మికులు కేవలం శ్రామికులు మాత్రమే కాదని, దేశానికి వెలుగునిచ్చే నిజమైన హీరోలని సంధ్యారాణి కొనియాడారు. వారి హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడతానని భరోసా ఇచ్చారు.

**ప్రజల హృదయాల్లో స్థానం**

రాజకీయాలకు అతీతంగా సాగిన ఈ ఆత్మీయ కలయిక రామగుండం ప్రజలను, సింగరేణి కార్మిక కుటుంబాలను విశేషంగా ఆకట్టుకుంది.
కార్మికుల స్వేదానికి ప్రేమ, ఆత్మీయతలను జోడిస్తూ సాగిన ఈ వేడుక బొగ్గు గనుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. శ్రమజీవుల కష్టంలో తోడుంటాననే సందేశాన్ని ఇస్తూ సంధ్యారాణి వారి గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుంటున్నారు.

# ఆరోగ్యరంగం కుప్పకూలే అంచున ఉందా?

*అవసరం లేని ఆపరేషన్లు, వైద్య పరీక్షలు, రిఫరల్ మోసాలు.. రోగులపై పెరుగుతున్న ఆర్థిక భారం*



సిద్దిపేట జిల్లా ప్రతినిధి । ఆగస్టు 24 (విజన్ ఆంధ్ర): దేశ ఆరోగ్యరంగంలో పెరుగుతున్న అనైతిక విధానాలు, వైద్య మోసాలపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. పలు మీడియా కథనాలు, పరిశోధన నివేదికల్లో ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాలు, ఔషధ సంస్థలు, కొందరు వైద్యులపై తీవ్రమైన ఆరోపణలు వెలుగులోకి వచ్చినట్లు పేర్కొంటున్నారు. అయితే ఈ గణాంకాలు, ఆరోపణలకు సంబంధించిన మూలాలను అధికారికంగా ధృవీకరించడం అవసరం.

**అవసరం లేని శస్త్రచికిత్సలపై ఆరోపణలు**

కొన్ని నివేదికల ప్రకారం దేశంలో జరిగే శస్త్రచికిత్సల్లో గణనీయమైన శాతం అవసరం లేనివిగా లేదా రోగులకు పూర్తి సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నవిగా ఆరోపణలు ఉన్నాయి. గుండె శస్త్రచికిత్సలు, హిస్టరెక్టమీ, క్యాన్సర్ చికిత్సలు, మోకాలి మార్పిడి, సిజేరియన్ వంటి వైద్య విధానాల్లోనూ అనవసర చికిత్సలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. రోగులకు అవసరమైన పరీక్షలు, చికిత్సలు, ఆసుపత్రి చేరికలు, శస్త్రచికిత్సలను సూచించే వైద్యులకు ప్రోత్సాహకాలు అందుతున్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇటువంటి విధానాలు వైద్యరంగంపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది.

**చికిత్స పేరుతో మోసాలు?**

కొన్ని ఆసుపత్రుల్లో మరణించిన రోగులను సజీవులుగా చూపించి చికిత్స కొనసాగించినట్లు, కుటుంబ సభ్యుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు పలు కథనాలు వెలువడ్డాయి. 14 ఏళ్ల బాలుడిని మరణించిన తర్వాత కూడా కొంతకాలం వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స కొనసాగించినట్లు ప్రచురితమైన ఒక ఘటనలో ఆసుపత్రిపై చర్యలు తీసుకుని కుటుంబానికి పరిహారం చెల్లించినట్లు నివేదికలు పేర్కొన్నాయి. అయితే ఇలాంటి ఘటనలు నిజమైతే, అవి వైద్య నైతికతకు విరుద్ధమే కాకుండా మానవత్వానికే మచ్చగా నిలుస్తాయి.

**హెల్త్ ఇన్సూరెన్స్ మోసాలపై ఆందోళన**

ఆరోగ్య బీమా రంగంలోనూ నకిలీ క్లెయిమ్‌లు, తప్పుడు వైద్య రికార్డులు, అనవసర ఆసుపత్రి చేరికల వంటి మోసాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. కోవిడ్ సమయంలోనూ నకిలీ కేసులు, తప్పుడు బిల్లుల ద్వారా బీమా సంస్థలను మోసం చేసిన ఘటనలు వెలుగులోకి వచ్చినట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి.

**అక్రమ అవయవ రవాణా**

అక్రమ మానవ అవయవ రవాణా ఆరోగ్యరంగంలోని అత్యంత తీవ్రమైన నేరాల్లో ఒకటి. ఉద్యోగం పేరుతో వ్యక్తులను ఆసుపత్రులకు తీసుకెళ్లి అవయవ దానానికి ఒత్తిడి చేసిన ఘటనలపై గతంలో దర్యాప్తులు జరిగినట్లు వార్తలు వచ్చాయి. ఇలాంటి వ్యవహారాల్లో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది లేదా ఇతర వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**రిఫరల్ వ్యవస్థలోనూ పారదర్శకత అవసరం**

కొంతమంది వైద్యులు రోగులకు తీవ్రమైన అనారోగ్యం ఉందని చెప్పి పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులకు పంపుతున్నారని, ఇందుకు ప్రతిఫలంగా రిఫరల్ ఫీజులు అందుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. రోగి అవసరాలను పక్కనపెట్టి ఆర్థిక ప్రయోజనాల కోసం రిఫరల్స్ చేయడం వైద్య నైతికతకు విరుద్ధం.

**డయాగ్నస్టిక్ పరీక్షలపై ప్రశ్నలు**

అవసరం లేని వైద్య పరీక్షలు చేయించడం ద్వారా రోగుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో వైద్యులకు కమిషన్లు చెల్లిస్తున్నట్లు దర్యాప్తుల్లో బయటపడినట్లు వార్తలు వచ్చాయి. ప్రతి పరీక్షకు వైద్యపరమైన అవసరం ఉందా లేదా అన్నది రోగికి స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉంది.

**ఔషధ కంపెనీలు వైద్యుల సంబంధాలపై నిఘా అవసరం**

కొన్ని ఔషధ కంపెనీలు తమ మందులను ప్రోత్సహించేందుకు వైద్యులకు నగదు, విదేశీ పర్యటనలు, ఖరీదైన వసతులు వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నాయన్న ఆరోపణలు గతంలో వెలుగులోకి వచ్చాయి. ఇలాంటి ప్రయోజనాలు రోగులకు అవసరమైన మందుల ఎంపికపై ప్రభావం చూపకుండా కఠిన నియంత్రణ అవసరం. అదేవిధంగా ఆసుపత్రులు మందులు, వైద్య పరికరాలను కొనుగోలు చేసిన ధరకు అనేక రెట్లు అధికంగా రోగుల నుంచి వసూలు చేస్తున్నాయన్న ఆరోపణలపైనా పారదర్శకత అవసరం.

**నిబంధనలు కచ్చితంగా అమలు కావాలి**

వైద్యులు జనరిక్ మందులను ప్రోత్సహించడం, చికిత్సకు ముందు ఖర్చుల వివరాలను రోగులకు తెలియజేయడం, పరీక్షలుచికిత్సలకు రోగి సమ్మతి తీసుకోవడం, వైద్య రికార్డులను భద్రపరచడం వంటి నిబంధనలు అమలులో ఉండాలి. వాటిని ఉల్లంఘించే వారిపై సంబంధిత నియంత్రణ సంస్థలు కఠిన చర్యలు తీసుకోవాలి.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

ఆరోగ్య సమస్య ఎదురైనప్పుడు రోగులు, కుటుంబ సభ్యులు భయాందోళనలకు గురికాకుండా చికిత్స వివరాలను పూర్తిగా తెలుసుకోవాలి. అవసరమైతే రెండో వైద్య అభిప్రాయం తీసుకోవడం, పరీక్షలుచికిత్సల ఖర్చుల వివరాలను ముందుగానే తెలుసుకోవడం, మెడికల్ రికార్డులుబిల్లులను భద్రపరచడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్యం పేరుతో జరిగే మోసాలను అరికట్టేందుకు ప్రభుత్వం, వైద్య నియంత్రణ సంస్థలు, ఆసుపత్రుల యాజమాన్యాలు, బీమా సంస్థలు సమన్వయంతో పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు. రోగి ప్రయోజనమే వైద్యరంగానికి ప్రథమ ప్రాధాన్యతగా ఉండాలని, అక్రమాలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ పెరుగుతోంది.

# కొడంగల్ నుంచి కర్ణాటకకు పేదల సన్న బియ్యం మాయం

**- నెలకు రూ.10 కోట్ల అక్రమ దందా**










ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,విజన్ ఆంధ్ర ఆగస్టు 23: తెలంగాణ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చాలని ఇస్తున్న సన్న బియ్యం, ఇప్పుడు కొందరు అక్రమార్కులకు కోట్ల రూపాయల వ్యాపారంగా మారింది. కొడంగల్ నియోజకవర్గం అడ్డాగా, వికారాబాద్ జిల్లా కేంద్రంగా ఒక భారీ అంతర్రాష్ట్ర స్మగ్లింగ్ మాఫియా యథేచ్ఛగా రెచ్చిపోతోంది. కేవలం వికారాబాద్ జిల్లాలోనే ప్రతి నెలా దాదాపు పది కోట్ల రూపాయల విలువైన సన్న బియ్యం అక్రమంగా కర్ణాటకకు తరలిపోతుండటం కలకలం రేపుతోంది. ప్రభుత్వం మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి లబ్ధిదారులకు పంపిణీ చేయడాన్ని దళారులు అవకాశంగా మార్చుకున్నారు. ఒకేసారి ఒక్కో కుటుంబానికి యాభై నుంచి వంద కేజీల వరకు బియ్యం రావడంతో, అవసరం లేని వారి దగ్గర నుంచి దళారులు కిలో పది నుంచి పన్నెండు రూపాయలకే కొనేస్తున్నారు. ఉదయం నుంచి గ్రామాల్లో తిరిగి బియ్యాన్ని సేకరించి, రాత్రికి రాత్రే లారీల్లో కొడంగల్ మీదుగా కర్ణాటకలోని గుర్మిట్కల్, గుల్బర్గా మార్కెట్లకు తరలిస్తున్నారు. తెలంగాణలో పది రూపాయలకు కొన్న బియ్యాన్ని అక్కడ నలభై రూపాయలకు అమ్ముతూ ఒక్కో కిలోకు ముప్పై రూపాయల లాభం దండుకుంటున్నారు. అంటే మూడు వందల శాతం లాభం. ఈ లెక్కన జిల్లాలో దాదాపు యాభై శాతం రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్ పాలవుతోందని తెలుస్తోంది. ఈ మొత్తం దందా వెనుక కొడంగల్ కు చెందిన కొందరు పెద్ద వ్యాపారులు ఉన్నారని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల వరకు వీరి నెట్ వర్క్ విస్తరించి ఉందని సమాచారం. అంతేకాదు, కొడంగల్ నుంచి గుల్బర్గా వెళ్లే దారిలో కీలకంగా ఉన్న కస్తూర్ పల్లి చెక్ పోస్ట్ తో పాటు కర్ణాటక సరిహద్దులోని మేడక్ చెక్ పోస్టును ఎత్తివేయడంతో స్మగ్లర్లకు దారి మరింత సుగమం అయింది. రాజకీయ అండదండలతో అధికారులను మేనేజ్ చేస్తూ ఈ అక్రమ దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పేదల నోటి దగ్గర కూడును కొల్లగొడుతూ కోట్లు దోచుకుంటున్న ఈ బియ్యం మాఫియాపై ప్రభుత్వం వెంటనే ఉక్కుపాదం మోపాలని, సరిహద్దు చెక్ పోస్టులను వెంటనే పునరుద్ధరించి విజిలెన్స్ దాడులు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.